

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-9-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 221, పేజీలు : 10+4 వెల : 6.50



19న ఎలిజబెత్ రాణి అంత్యక్రియలు 5లో

అక్రమ రుణయాప్‌లపై కఠిన చర్యలు: నిర్మల 7లో




శుక్రవారం కన్నుల పండువగా సాగిన శోభాయాత్ర అనంతరం హుస్సేన్‌సాగర్ జలాల్లో శయనిస్తున్న మహాగణపతి

## గంగమ్మ ఒడికి గణనాథుడు

### 7 గంటలు పైగా వైభవంగా సాగిన ఖైరతాబాద్ మహాగణపతి శోభాయాత్ర

### హుస్సేన్‌సాగర్‌లో వేలాది విగ్రహాల నిమజ్జనం

### ట్యాంక్‌బండ్, ఇతర ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నెంబర్ 4వద్ద నిమస్జనం జరిగింది. ఈఅపూర్వ ఘటాన్ని తిలకించేందుకు లక్షలాది అశేషప్రజానికం ట్యాంక్‌బండ్‌పైకి చేరకున్నారు. 9రోజుల పాటు పూజలందుకున్న శ్రీ పంచముఖ మహాలక్ష్మి గణపతి ప్రత్యేకంగా సిద్ధం చేసిన భారీ ట్రాలీపై ఊరేగింపుగా ట్యాంక్‌బండ్‌పైకి తరలించారు. సాయంత్రం 6.50 గంటలకు ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవకమిటీ ≫2



## 'జాతీయ' ముహూర్తం ఖరారు!

- 11న లేదా దసరారోజు జాతీయ పార్టీని ప్రకటించనున్న సిఎం కెసిఆర్
- తొలుత పార్టీ ఆవిర్భావం, తర్వాత చేరికలు
- సిఎంగా ఉంటూనే దేశ రాజకీయాలను నడపాలని నిర్ణయం
- రేపు కుమారస్వామితో భేటీ
- ముఖ్యులతో విడివిడిగా చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు9:** టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు దాదాపుగా ముహూర్తం ఖరారైందని విశ్వసనీయంగా తెలుస్తోంది. అంతా సిద్ధమైతే ఈనెల 11న జాతీయ రాజకీయాల్లోకి కెసిఆర్ ప్రవేశాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని, లేదా అక్టోబ ≫2

## కెసిఆర్ నిజాంపాలనకు స్వస్తి చెప్పాలి

### గణేశ్ ర్యాలీలో అసోం సిఎం హేమంత్ బిశ్వశర్మ

### ఓ టిఆర్ఎస్‌నేత మైక్ లాక్కోనడంతో ఉద్రిక్తత



హేమంత్ సభలో గలభా దృశ్యం

**గోషామహాల్,సెప్టెంబరు 9 ప్రభాత వార్త:** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆద్వర్యంలో భాగ్య నగరంలో జరిగే వినాయక ఉత్సవాలను చూసేందుకుగాను భాగ్యనగరానికి వచ్చినట్లు అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ పేర్కొన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎంజె మార్కెట్‌చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వేదిక నుంచి ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలో నయా నిజాం పరిపాలనను ప్రజలు అంతంచేస్తారన్నారు.

హిందుధర్మం జీవనవిధానం తెలియ చేస్తుంద న్నారు. కొత్తగా ప్రతిపక్షాలను కెసిఆర్ వారిని ఏకంచేయాల్సిన అవసరం లేదన్నారు. దేశ ప్రధాన మంత్రిగా నరేంద్రమోడి కాకపోతే రామ్ మందిరం నిర్మాణం జరిగేది కాదన్నారు. సనాతన ధర్మం వల్లే దేశం అభివృద్ధి చెందుతుం దన్నారు,తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మూడవసారి కూడా 2024 అధికారంలో బిజెపి వస్తుంద న్నారు. దేశంలో హిందువులు ఉండటం వల్లే సెక్యులరిజం ఉందన్నారు. దేశాన్ని విశ్వ గురువుగా చేసేందుకుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో అన్ని కుటుంబాలకు మంచి జరగాలని భాగ్యలక్ష్మి అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.అంతకు ముందు వేదికపై నుంచి భాగ్య నగర్ గణేష్ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతుండగా గోషామహల్ నియోజకవర్గానికి టిఆర్ఎస్ నాయకులు నందకిషోర్ వ్యాస్ అకస్మాత్తుగా పార్టీ కండువాను మెడలో వేసుకుని వచ్చి మైకులాక్కునేందుకు ప్రయత్నించాడు. భాగ్యనగర్ ఉత్సవ సమితి నాయకులుఆవ్యక్తిని అక్కడనుంచి పక్కకు తీసుకు ≫2

## ఇది కాంగ్రెస్ యాత్ర

### అధ్యక్షుడెవరో త్వరలోనే తెలుస్తుంది: రాహుల్

**కన్యాకుమారి, సెప్టెంబరు 9:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడంపై ఇప్పటికీ రాహుల్ గాంధీ తన వైఖరిని స్పష్టంచేయ లేదు. అయితే మీడియా అడిగిన ప్రశ్నలకు మాత్రం ఇప్పటికే పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయడంపై తాను స్పష్టతనిచ్చానని, ఏం చేయాలో ఎలాచేయాలో ముందే నిర్ణయించుకుని స్పష్టంగా ఉన్నట్లు తెలిపారు. అధ్యక్షపదవి చేపట్టే అంశంలో ఎలాంటి సందిగ్ధత తనకు లేదని అన్నారు.అంతేకాకుండా పార్టీ అధ్యక్ష పదవికి సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయని, అధ్యక్షుడు ఎవరు అనేది కొద్దిరోజు ల్లోనే తెలిసిపోతుందని రాహుల్ తెలిపారు. భారత్ జోడో యాత్ర రెండోరోజు ప్రారంభం సందర్భంగా కన్యాకుమారిలో ఆయన శుక్ర వారం మీడియాతోమాట్లాడారు. ఎవరు యాత్రను పర్యవేక్షిస్తారు, నాయకత్వం వహిస్తారన్న అంశంలో ఎలాంటి వివాదం లేదని, నాయకునిగా తాను బాధ్యతలు స్వీకరించేందుకు వెనకడుగు వేస్తున్నట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

యాత్రకు తాను ఆధ్వర్యం వహించడంలేదని, కేవలం తాను యాత్రలో పాల్గొంటున్నట్లు తెలిపారు. భారత్‌జోడో యాత్ర అనేది కాంగ్రెస్ పార్టీ రాజకీయ అంశమని, ఎందుకంటే ఇది కాంగ్రెస్ పార్టీ యాత్ర అని తాను ఈ యాత్రలో పాల్గొనేందుకు అంగీకరించినట్లు రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని సిద్ధాంతాల పునాదులపై ఏర్పడిన పార్టీ అని ఈ సిద్ధాంతాలు ఇప్పుడు దేశం మొత్తం వ్యాపించాయని, అందుకే తాను పార్టీనిర్వహించే పాల్గొనేందుకు అంగీక రించినట్లు తెలిపారు.

## మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు9:** పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పాల్వాయి స్రవంతిని మునుగోడు అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ జాతీయ నేత, జనరల్ సెక్రటరీ ముఖుల్ వాస్నిక్ శుక్రవారం ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అంతకు ముందు టిపిసిసి నలుగురు అభ్య ≫2





# జై అనుసంధాన్

ప్రతిభను సృజనాత్మకతతో అవకాశాలతో అనుసంధానం చేయడం ద్వారా దేశం ప్రగతి పథంలో పయనిస్తోంది

- అటల్ ఇన్నోవేషన్ మిషన్: 10,000 కి పైగా అటల్ టింకరింగ్ ల్యాబ్‌లతో **75 లక్షలకు** పైగా విద్యార్థుల అనుసంధానం
- **పిఎమ్ రీసెర్చ్ ఫెలోషిప్** దేశంలోని అత్యుత్తమ ప్రతిభతో అధిక-నాణ్యత కలిగిన పరిశోధనను, సృజనాత్మకతను అనుసంధానిస్తుంది. పి.హెచ్.డి. పూర్తి చేసేందుకు **రూ.50 లక్షలకు** పైగా ఫెలోషిప్, పరిశోధన గ్రాంటుల విడుదల
- ప్రపంచంలో అతి పెద్ద అంకుర సంస్థల నిలయంగా భారతదేశం. దేశంలో 107 యూనికార్న్‌లు. **77,000 కి పైగా అంకుర సంస్థల** ఏర్పాటు
- సాంకేతిక ఆధారిత సేవల రంగంలో వినూత్న ఆవిష్కరణలకు ప్రాధాన్యత, గత ఆరు సంవత్సరాలలో **ప్రపంచ ఆవిష్కరణల** సూచీ జాబితాలో **81వ స్థానం నుంచి 46వ స్థానానికి** చేరుకున్న భారత్
- గత ఏడు సంవత్సరాల కాలంలో పేటెంట్ నమోదులు రికార్డు స్థాయిలో **50%** వృద్ధి చెందాయి. 2014-15లో 42,700 గా ఉన్న **పేటెంట్ దరఖాస్తుల** సంఖ్య 2021-22లో 66,400 కి చేరింది
- ప్రజల జీవన విధానంలో సానుకూల మార్పులు తీసుకుని రావాలన్న లక్ష్యంతో ప్రగతిశీల డ్రోన్ విధానానికి రూపకల్పన, ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష రంగం మరింత బలోపేతం

"శాస్త్ర సాంకేతిక, ఆవిష్కరణల వంటి అనేక రంగాల్లో దేశం మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నది.
– నరేంద్ర మోదీ

cbc 22201/13/0115/2223

**శాస్త్ర ఆవిష్కరణ రంగాల అభివృద్ధి సాధన లక్ష్యంగా తొలిసారిగా జరగనున్న కేంద్ర-రాష్ట్ర శాస్త్రీయ సదస్సును గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సెప్టెంబరు 10వ తేదీ ఉదయం 10.30 గంటలకు (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) ప్రారంభిస్తారు.**



శుక్రవారం హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనానికి తరలివస్తున్న ఖైరతాబాద్ మహాగణపతి

# 3,200 పల్లె దవఖానాలు

## వైద్యులు, సిబ్బంది భర్తీకి నోటిఫికేషన్: మంత్రి హరీష్‌రావు

**తాండూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత కల్పిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. శుక్రవారం తాండూరు నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పట్నం సునితారెడ్డి, చెవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డితో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక నేషనల్ గార్డెన్‌లో నిర్వహించిన ఆశా సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రజా ఆరోగ్య పరిరక్షకులుగా, వారదులుగా ముందుండి పనిచేస్తున్నారని అన్నారు, వారు చేస్తున్న సేవలను సిఎం కేసిఆర్ గుర్తించి ప్రగతి భవన్‌కు పిలిపించి సన్మానించారని గుర్తు చేశారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వారికి మంచి జీతాలు అందిస్తుందని తెలిపారు. గత ఉమ్మడి ఆంధ్రపదేశ్ పాలనలో ఏఎన్ఎంలకు రూ.2వేలు వేతనం అందించే వారని, ప్రస్తుతం తెలంగాణాలో రూ.9750లు ప్రతి నెల వేతనం అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కె దక్కిందని అన్నారు. వైద్య రంగాన్ని మరింత మెరుగు పర్చేందకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3200 వరకు దవఖానాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే దసరా వరకు రాష్ట్ర వ్యాప్తంగా పల్లె దవఖానాలు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా రాష్ట్రంలో సుమారు 500 వరకు ఏఎన్ఎంల అనుబంధ కేంద్రాలను బస్తీ దవఖానాలుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మున్సిపాల్టీలో ఒక బస్తీ దవఖానా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఏఎన్ఎంల వ్యవస్థను బలోపేతం చేసేందకు దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణరాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనిస్తుందని గుర్తు చేశారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది, సదుపాయాలు సరిగా లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడేవారని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అన్ని హంగులతో అసుపత్రుల భవనాలు నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు.

గతంలో ప్రభుత్వ ఆసుపత్రులలో 30శాతం మాత్రమే ప్రసవాలు జరిగేవని, ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 66శాతం ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో 80శాతం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరగడం అభినందనీయమని కొనియాడారు. త్వరలో వైద్యులు, సిబ్బంది భర్తీకి చర్యలు తీసుకోవడం జరుగుతందని వివరించారు.

# గంగమ్మ ఒడికి గణనాథుడు

≫ సమక్షంలో నిమజ్జనం చేశారు. మండపం నుంచి ఉదయం 12.30 గంటలకు మొదలైన శోభయాత్ర దాదాపు 7గంటలపాటు కొనసాగింది. ఎన్టీఆర్ మార్గ్‌లో ఖైతరాబాద్ వినాయకుడి నిమజ్జనాన్ని చూసేందుకు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వేల సంఖ్యలో జనం తరలివచ్చారు. ఉదయం 10.30గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ట్రాలీపైకి ఎక్కించే పనులు ప్రారంభించారు. అయితే అనుకున్న సమయానికంటే కొంచె ఆలస్యంగా యాత్ర మొదలైంది. గురువారం రాత్రంతా వర్షం పడటంతో వెల్డింగ్ పనులను ఆలస్యమయ్యాయి. ఈసారి మట్టి వినాయకుడు కావడంలో చాలా జాగ్రత్తగా పనులు చేశారు. దీంతో శోభయాత్రకు ఆలస్యమైంది. అలాగే శోభయాత్రకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై వాహనాలను అనుమతించలేదు.

**ఉదయం ప్రత్యేక పూజలు ..**

గణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చేందుకు గురువారం అర్ధరాత్రి నుంచే ఏర్పాట్లు చేశారు. 70అడుగుల పొడవు , 11అడుగుల వెడల్పుతో ఉ్నన 26టైర్ల ప్రత్యేక వాహనంపైకి మహాగణనాథుడి విగ్రహాన్ని ఎక్కించారు. కదలకుండా ఉండేందుకు వెల్డింగ్ పనులు చేపట్టారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ మండపం వద్ద పూజలు చేసిన అనంతరం శోభయాత్ర ప్రారంభమైంది.

**ఉత్సవకమిటీ వర్సెస్ టాస్క్‌ఫోర్స్...**

శోభయాత్రకు ముందు ఉత్సవసమితి సభులకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు మధ్యవాగ్వాదం చోటు చేసుకుంది. ఉత్సవ కమిటీ సభ్యులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. దీంతో శోభాయాత్ర జరగదంటూ ఖైరతాబాద్ ఉత్సవసమితి సభ్యులు భీష్మించారు. పోలీసులు తీరు బాగాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో పలువురు అధికారులు జోక్యం చేసుకుని ఉత్సవ సమితికి నచ్చజెప్పి శోభాయాత్ర ప్రారంభించారు.

**వర్షంలోనూ కొనసాగిన శోభా యాత్ర**

హైదరాబాద్ నగరం శుక్రవారం నాడు గణేష్ నిమజ్జన శోభతో కళకళలాడింది. 11 రోజుల పాటు సాగిన వినాయక చవితి ఉత్సవాల ముగింపు వేడుకలు ముగిసిన నేపథ్యంలో జరిగిన నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా సాగింది. ట్యాంక్‌బండ్‌లో పిఒపి విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆంక్షల నేపథ్యంలో ఈ విషయమై సర్కారు మొదట వెనుకంజ వేసినా చివరి నిమిషంలో దిద్దుబాటు చర్యలకు దిగడం విదితమే. వచ్చే ఏడాది గణేష్ నిమజ్జనం ఎలా సాగుతుందనే దానిపై సందేహాలు వున్నా ఈసారి మాత్రం అంతా సవ్య ంగా సాగడంతో ఆయా ప్రాంతాల ప్రజలు సంబరాలతో ఈ వేడుకలు జరుపుకున్నారు. ముఖ్యంగా చెప్పాల్సింది ట్యాంక్‌బండ్ గురించి. అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గం, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డుతో పాటు పివి మార్గ్‌లోనూ నిమజ్జనం కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. ఇదివరకటితో పోలిస్తే అప్పర్ ట్యాంక్‌బండ్‌పై వరుసగా రెండవ ఏడాది కూడా భారీ సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనానికి అనుమతించ లేదు. పది అడుగులకన్నా ఎత్తు వుండే విగ్రహాలనే అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గంలో నిమజ్జనానికి అ నుమతించారు. అంతకు తక్కువ ఎత్తు వున్న విగ్రహాలను ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు, పి.వి మార్గ్‌ల వైపు మళ్లించారు. సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి ఈ నిబంధనలను రూపొందించిన పోలీసులు ఇందుకోసం లిబర్టి, ఇక్బాల్ మినార్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ ప్రారంభ ప్రాంతాలలో ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. విగ్రహాల ఎత్తులను దృష్టిలో వుంచుకుని వాటిని ఎక్కడికి పంపాలనేది పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో తొలిసారిగా ట్యాంక్‌బండ్ చుట్టూ వున్న నాలుగు మార్గాలలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.

మరోవైపు గణేష్ నిమజ్జనాన్ని నేరుగా తిలకించేందుకు జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలు, ఇతర ప్రాంతాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యంగా ఎన్టీఆర్ మార్గ్, అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గాలలో సాయంత్రం నాలుగు గంటల తరువాత ప్రజలు కుటుంబాలతో సహా భారీ సంఖ్యలో తరలివచ్చారు. గణేష్ నిమజ్జనోత్సవాలను తిలకించేందుకు వచ్చినవారిలోఅనేక మంది విదేశీయులు కూడా వున్నారు. వీరంతా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే తీరును వీక్షించడంతో పాటు వీటిని సెల్‌ఫోన్లలో బంధించారు. కాగా గణేష్ నిమజ్జనం సాగే సమయంలో పలుమార్లు వర్షం కురిసింది. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల తరువాత ఒక్కసారిగా ఆకాశంలో మబ్బులు పట్టి వర్షం కురిసింది. గడచిన మూడు రోజులుగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వర్షాలు పడుతుండడం తెలిసిందే. శుక్రవారం కూడా ఇలాగే వానలే పడ్డాయి. ఇందులో భాగంగా జంట నగరాలు, శివార్లలోనూ అనేక చోట్ల నిమజ్జనం సాగిన మార్గాలు, నిమజ్జనోత్సవాలు జరిగిన చెరువుల వద్ద కూడా వర్షం కురిసింది. ట్యాంక్‌బండ్ చుట్టూర పలుమార్లు వర్షం కురిసినా నిమజ్జనం తిలకించేందుకు వచ్చిన వారు వానలో తడుస్తూనే ఈ వేడుకలను తిలకించా రు. మొత్తం మీద జంట నగరాలలో శుక్రవారం నాటి గణేష్ శోభా యాత్రం అంగరంగ వైభవంగా సాగింది.



అధికారభాషా నివేదికను శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు సమర్పిస్తున్న కేంద్రం హోంమంత్రి అమిత్‌షా

# పాల్వాయి స్రవంతి

≫ర్థుల జాబితాను ఢిల్లీకి పంపింది. అందులో పాల్వాయి స్రవంతి, కృష్ణారెడ్డి, కైలాష్ నేత, పల్లె రవి పేర్లు ఉన్నట్లు తెలిసింది. వీరిలో కాంగ్రెస్ అధిష్ఠానం పాల్వాయి స్రవంతి వైపే మొగ్గ చూపింది. మునుగోడు నియోజకవర్గంలో మంచి పేరు ప్రతిష్ఠలుఉండటం కూడా ఆమెకు కలిసొచ్చింది. గతంలోనూ స్రవంతి అక్కడ నుంచి పోటీ చేసి చెప్పుకోదగ్గ స్థాయిలో ఓట్లు సాధించారు. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ఎఐసిసి ప్రకటించడంతో పాల్వాయి స్రవంతి స్పందిస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని పూర్తిగా నిలబెట్టుకుంటానన్నారు. సిట్టింగ్ స్థానంలో గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తన తండ్రి పాల్వాయి గోవర్దన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులే తనను మునుగోడులో గెలిపిస్తాయన్నారు.

# తెలంగాణ బిజెపి ఇన్‌చార్జ్, కోఇన్‌చార్జ్‌ల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు9:** తెలంగాణ బిజెపికి ఇన్‌చార్జ్,కో ఇన్‌చార్జ్‌లు నియమితులయ్యారు. తరుణ్‌చుగ్ ఇన్‌చార్జ్‌గా, అరవింద్ మీనన్ కోఇన్‌చార్జ్‌గా నియమిస్తూ భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం ప్రకటన జారీ చేసింది. మొత్తం 15 రాష్ట్రాలక ఇన్‌చార్జ్,కో ఇన్‌చార్జ్‌లను నియమించింది. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి విప్లవ్ దేవ్‌ను హర్యానా ఇన్‌చార్జ్‌గా, గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీని పంజాబ్ ఇన్‌చార్జ్‌గా నియమించింది. పశ్చిమబెంగాల్‌క బీహార్ మాజీ మంత్రి మంగళ్ పాండేను నియమించారు. ఇక జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రను ఈశాన్య రాష్ట్రాల కోఆర్డినేటర్‌గా నియమించారు.

# రాష్ట్రంలో తాజాకేసులు 128

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 128కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,747పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందినవారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 11,398మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,71,785 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30,703మంది కోలుకోగా (99.40శాతం)శుక్రవారం 177 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 933కు చేరింది.శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 54కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 61.67 కోట్లు
మరణాలు-65.13 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 6080
మరణాలు - 18

**తెలంగాణలో**

తాజా కేసులు- 128
మృతులు -0

## వారం - వర్జ్యం

10-9-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ
పూర్ణిమ మ.3-29; శతభిషం ఉ.10-30
వర్జ్యం సా.4-39 ల 6-11
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# ముహూర్తం ఖరారు!

≫ర్‌లో దసరా పండుగ రోజు ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. తెలంగాణ సిఎంగా ఉంటూనే కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో ప్రవేశిస్తారని ముఖ్యమంత్రిగా ఉంటూనే దేశరాజకీయాల్ని నడిపిస్తారని టిఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. తెలంగాణను కాపాడు కుంటూ తెలంగాణ మాడల్‌ను దేశ ప్రజలకు చూపిస్తూ కెసిఆర్ జాతీయ ప్రజాస్వామిక రాజ కీయ సమరాన్ని సాగిస్తారని స్పష్టం చేస్తున్నాయి. మొత్తంగా తెలంగాణ వేదికగానే సిఎం కెసిఆర్ నేతృత్వంలో నూతన జాతీయ రాజకీయ పార్టీ అవతరించబోతున్నది. అనేక చారిత్రక పరిణామాలకు ప్రత్యక్ష సాక్షి అయిన చారిత్రక నగరం హైదరాబాద్ వేదికగానే కెసిఆర్ జాతీయ రాజకీయ పార్టీ అవిర్భావం జరుగుతుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రిగా ఉంటూ జాతీయ స్థాయిలో గొంతెత్తినప్పుడే దాని ప్రభావశీలత, వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, అప్పుడే జాతీయ పార్టీని వేగంగా,బలంగా అన్ని ప్రాంతాలకూ విస్తరించగలుగుతామని,అందుకే ఈ వ్యూహాన్ని ఎంచుకున్నామని టిఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. 8 ఏండ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ అభివృద్ధికి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే కెసిఆర్... బిజెపితో, కేంద్ర ప్రభుత్వంతో చాలా రోజుల పాటు సత్సంబంధాలను కొనసాగిస్తూ వచ్చారు. కశ్మీర్ వంటి జాతి ప్రయోజనాలకు సంబంధించిన అనేక విషయాల్లో మోడీ ప్రభుత్వానికి బేషరతుగా మద్దతు ఇచ్చారు. అయితే రాష్ట్రం పట్ల మోడీ ప్రభుత్వం క్రమంగా మారుతుందని సిఎం కెసిఆర్ భావించారు. ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం, తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వకపోడం, విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం,అర్థిక సంఘం సిఫార్సులను బుట్టదాఖలు చేయడం, చివరికి అప్పులు కూడా తెచ్చుకోకుండా ఎఫ్ఆర్‌బిం ఆంక్షలు విధించడం, సంస్కరణల పేరుతో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని నిబంధనలు పెట్టడం వంటి అంశాలపై కేంద్రంతో సిఎం కెసిఆర్ యుద్ధానికి దిగారు.

తాను ప్రాణాలకు తెగించి తెచ్చుకున్న తెలంగాణను తన మార్గంలో తాను అభివృద్ధి చేసుకుంటుంటే దాన్ని కూడా దెబ్బతీయడం ఏమిటీ అని ఆయన ఆలోచనలో పడ్డారు. ఇదే విషయాన్ని కేంద్రం దృష్టికి పలుమార్లు తెచ్చారనిటిఆర్ఎస్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే మంచిగా ఉంటూనే బిజెపి వెన్నుపోటు పొడు స్తుందని, దేశ వ్యాప్తంగా మిత్రపక్షాలతో వ్యవహరించిన తీరు తెలియజేస్తుందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఇదే క్రమంలో తెలంగాణలో మత కల్లోలాలు రేపడానికి బిజెపి నేతలు విద్వేష వ్యాఖ్యలు మొదలు పెట్టారని, ఇవన్నీ గమనించిన కెసిఆర్ ఇక రాజీ పడకూడదని నిర్ణయానికి వచ్చారని తెలిపారు. దీంతో బిజెపితో తాడోపేడో తేల్చుకునేందుకు సిఎం కెసిఆర్ రంగంలోకి దిగారని, ఈ మేరకు నేరుగా జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించిందుకే ముహూర్తం సిద్ధం చేసుకుంటున్నారు. అయితే తెలంగాణ ప్రజల బిడ్డ అయిన తాను, వారి ఆశీస్సులతో ఇంత ఎత్తుకు ఎదిగిన తాను, వారి దీవన లేకుండా ముందుకు సాగడం సరికాదని నిర్ణయించుకుని నాగార్జునసాగర్ సభ మొదలుకుని మొన్నటి నిజామాబాద్ సభ దాకా జాతీయ రాజకీయాల్లోకి పోవాలా? దేశం కోసం కొట్లాడాలా? అని ప్రతి చోటా ప్రజలను అనేకసార్లు అడిగి మరీ అభిప్రాయం తీసుకున్నారు. పార్టీ శ్రేణులు ప్రతి చోటా ముక్తకంఠంతో కెసిఆర్ ఆశీస్సులు అందించారు. జాతి కోసం కొట్లాడా ల్సిందేనని స్పష్టం నినదించారు. దీంతో జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించక తప్పదని కెసిఆర్ ఒక సంకల్పానికి వచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించాలనుకున్నప్పుడు కెసిఆర్ సిద్దిపేటలో ప్రజల అభిప్రాయాలు తీసుకుని పని మొదలు పెట్టారు. ఇప్పుడు జాతీ కోసం కొట్లాడే అంశంపై అనేక సభల్లో ప్రజల నుంచి ప్లీనరీలో పార్టీ నేతల నుంచి ఇప్పటికే మద్దతు లభించింది. ఈ నేపథ్యంలో కెసిఆర్ జాతీయ రాజకీయాలకు సంపూర్ణ ఆమోదం లభించినట్టేనని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఈ నేపథ్యంలో కెసిఆర్ సారథ్యంలో ప్రత్యామ్నాయ జాతీయ రాజకీయ శక్తి అతిత్వరలోనే ఆవిర్భవిస్తుందంటున్నారు. ఫ్రంట్‌లు, టెంటులు కాకుండా, భారతీయ ఆత్మను ప్రతిఫలించే విధంగా జాతీయ పార్టీ ఒకటి అవతరించనుంది. పార్టీ ఆవిర్భావం తర్వాతే భావ సారూప్య శక్తులతో పొత్తు చర్చలు, కలిసి వచ్చే వారిని కలుపుకోవడం ఉంటాయని టిఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీ ఏర్పాటుకు సమాంతరంగా భావసారూప్యత శక్తులతో చర్చలు సాగుతాయని, ఈ క్రమంలోనే కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి ఆదివారం (ఈనెల 11న) రోజున హైదరాబాద్‌కు వచ్చి కెసిఆర్‌ను కలుస్తారని విశ్వసనీయంగా తెలిసింది.

# స్వస్తి చెప్పాలి

≫ వెళ్లారు. దీంతో అక్కడ బిజెపి,టిఆర్ఎస్ నాయకుల మధ్యతోపులాట జరిగింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు టిఆర్ఎస్ నాయకులు నందకిషోర్‌వ్యాస్‌నుఅదుపులోకి తీసుకుని బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు.

**పోలీసులు ఏమి చేస్తున్నారు?**

అస్సాం రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి హేమంత్ "బిస్వాశర్మ వినాయక నిమజ్జనోత్సవానికి ముఖ్య అథితిగా విచ్చేసిన కార్యక్రమానికి టిఆర్ఎస్ నాయకులు నందకిషోర్ వ్యాస్ ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ ప్రసంగించే సమయంలోనే అకస్మాత్తుగా వేదికపైవచ్చి మైక్‌లాక్కుకోవడం అటు పోలీసు ఉన్నతాధికారులను, ఇటు ప్రజలను విస్మయానికి గురిచేసింది. వేదిక వద్దపోలీసుల నిఘా ఏ విధంగా ఉందో ఇట్లే అర్థమవుతుంది. ఈ సంఘటనపై కేంద్రహోంశాఖ ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

## వార్తాఫలం

**మేషం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మిథునం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. వాహన యోగం.

**కర్కాటకం:** కుటుంబంలో స్వల్ప వివాదాలకు ఆస్కారం. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. చిరు వ్యాపారులకు పోటీ అధికం.

**కన్య:** గతంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభిస్తారు. గృహ యోగం.

**తుల:** కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగులకు బాధ్యతలధికం.

**వృశ్చికం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**ధనుస్సు:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కుంభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**మీనం:** తీర్థ యాత్రలు చేస్తారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. ధన ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 469783
2nd Prize Rs.7000/- 94262
3rd Prize Rs.3500/-
05167 16375 32550 43286 59536
61245 66227 78563 79076 92251
4th Prize Rs.200/-
2666 3216 3501 4097 5207 5642 6419
7226 8294 8496
5th Prize Rs.100/-
0468 0523 0637 2213 3419 4051 6763
6968 8303 8618
6th Prize Rs.50/-
0004 1794 3617 4951 6949 7724 8982
0083 1920 3678 5022 6959 7814 9134
0311 1985 3689 5284 7075 7873 9241
0326 2075 3698 5391 7077 8010 9310
0448 2092 3725 5433 7184 8012 9342
0703 2114 3971 5882 7276 8017 9363
0724 2236 3973 6110 7312 8087 9368
1085 2448 4058 6410 7424 8123 9751
1137 2474 4086 6496 7451 8151 9878
1265 2485 4102 6529 7460 8448 9970
1282 2609 4139 6555 7471 8466
1287 3168 4210 6598 7528 8571
1370 3240 4363 6695 7529 8605
1762 3246 4601 6734 7566 8669
1771 3456 4606 6740 7655 8745

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 817860
2nd Prize Rs.7000/- 54065
3rd Prize Rs.3500/-
15660 16398 21314 38963 53614
61510 61527 62771 78024 93766
4th Prize Rs.200/-
0823 1193 2141 2628 6224 7301 7644
7670 7867 9816
5th Prize Rs.100/-
0485 1399 4396 4513 4868 7216 8040
8638 8805 9195
6th Prize Rs.50/-
0109 1886 2618 4316 5756 6846 8474
0218 1932 2664 4319 5805 6967 8475
0359 2160 2690 4511 5906 7015 9149
0615 2167 2708 4607 6163 7177 9267
0722 2205 3240 4680 6216 7219 9636
0879 2208 3265 4871 6235 7350 9779
1024 2243 3334 4902 6271 7452 9862
1345 2422 3428 4953 6376 7504 9904
1351 2436 3434 5052 6430 7529 9906
1467 2441 3528 5394 6481 7591 9937
1522 2458 3957 5466 6527 8002
1561 2540 4121 5486 6623 8099
1683 2562 4135 5548 6690 8140
1829 2568 4237 5565 6815 8193
1836 2575 4260 5581 6828 8289

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:09/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 248451
2nd Prize Rs.7000/- 46048
3rd Prize Rs.3500/-
01413 20913 52839 63913 69309
81392 86205 91031 94592 95963
4th Prize Rs.200/-
0766 0783 0987 1359 3572 4148 4873
5876 8604 9064
5th Prize Rs.100/-
0441 1458 1977 2333 3410 3764 4717
6186 6465 7795
6th Prize Rs.50/-
0027 1703 3408 4930 6466 8334 9387
0098 1762 3515 4934 6753 8416 9433
0148 1834 3599 4954 6762 8440 9467
0168 1923 3621 4971 6859 8491 9471
0200 2004 3627 5019 6905 8582 9612
0205 2134 3695 5180 6990 8613 9707
0307 2225 3783 5189 7333 8667 9835
0412 2397 4179 5481 7570 8809 9837
0516 2707 4194 5762 7693 8899 9917
0675 2834 4311 5882 7713 8972 9927
0782 2992 4438 6080 7755 9015
0789 3009 4484 6127 7899 9077
0861 3083 4615 6269 8202 9232
1645 3143 4628 6333 8268 9239
1684 3187 4676 6447 8315 9260

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 637787
2nd Prize Rs.7000/- 92462
3rd Prize Rs.3500/-
10456 19140 25818 41044 46655
62756 65663 80985 95191 95894
4th Prize Rs.200/-
0539 1525 2056 2103 2778 4562 4634
6994 8850 9846
5th Prize Rs.100/-
0102 0461 1643 2204 2569 4882 4930
6724 7471 7535
6th Prize Rs.50/-
0036 1182 2386 4174 5787 7565 8925
0078 1204 2403 4404 6198 7581 8928
0209 1302 2486 4489 6424 7589 8931
0225 1335 2610 4511 6558 7847 9170
0304 1611 2746 4531 6734 7852 9236
0361 1742 2839 4598 6756 7914 9256
0367 1821 3019 4674 6813 8000 9587
0686 1865 3398 4798 6867 8210 9616
0700 1950 3457 5252 6954 8306 9772
0707 1976 3666 5309 7108 8569 9869
0748 1985 3734 5359 7349 8695
0800 2159 3899 5443 7351 8726
0890 2276 3969 5612 7403 8759
1086 2321 3987 5667 7408 8778
1089 2322 4014 5770 7549 8810

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 135745
2nd Prize Rs.7000/- 69530
3rd Prize Rs.3500/-
00090 21780 22113 29663 47330
50054 50670 60879 67938 74033
4th Prize Rs.200/-
0004 0576 1181 2999 3136 4425 6627
7232 7366 8230
5th Prize Rs.100/-
0172 0850 2194 3030 5323 5718 5844
6409 6918 8286
6th Prize Rs.50/-
0089 1547 3108 5002 6351 7876 9256
0211 1676 3150 5046 6460 8075 9289
0291 1885 3529 5083 6692 8114 9371
0303 1951 3602 5320 6747 8269 9515
0308 2120 3771 5332 6978 8484 9526
0315 2314 3921 5354 7009 8502 9666
0642 2338 3986 5409 7056 8568 9838
0658 2444 4024 5791 7129 8729 9914
0685 2556 4429 5792 7172 8812 9941
0791 2773 4440 5863 7277 8841 9969
0888 2797 4630 6116 7319 8977
0938 2980 4680 6146 7373 9040
1159 3032 4811 6212 7394 9143
1243 3090 4855 6225 7556 9162
1412 3105 4973 6266 7631 9232

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 368297
2nd Prize Rs.7000/- 80819
3rd Prize Rs.3500/-
45108 46337 61035 72029 85379
87796 90796 92427 97162 99524
4th Prize Rs.200/-
0025 0035 0561 2521 3037 4279 4427
4795 5327 9272
5th Prize Rs.100/-
0943 1136 1391 1670 2025 4347 4570
4571 7743 7900
6th Prize Rs.50/-
0018 2309 3612 5229 6700 7801 9091
0222 2359 3769 5265 6764 7832 9111
0323 2425 3956 5298 6808 7848 9139
0544 2467 3989 5375 6847 7918 9181
0765 2504 4160 5414 6911 8152 9402
0867 2529 4280 5432 6985 8240 9407
1139 2541 4289 5652 7010 8343 9462
1283 2648 4385 5653 7061 8382 9538
1734 2699 4410 5696 7140 8510 9757
1793 2853 4792 5837 7229 8550 9987
1830 3020 4882 5845 7393 8622
2084 3079 4983 6208 7559 8757
2119 3220 5085 6289 7663 8777
2224 3378 5132 6644 7687 9002
2289 3542 5137 6647 7715 9074

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 819736
2nd Prize Rs.7000/- 93604
3rd Prize Rs.3500/-
17505 41201 49746 57221 58373
63813 67296 73762 90942 93941
4th Prize Rs.200/-
0201 1373 1484 2065 2442 3384 3574
4683 6933 9103
5th Prize Rs.100/-
0219 0895 1116 1222 1653 4149 4543
4951 8657 9597
6th Prize Rs.50/-
0395 1918 3074 4642 6825 8042 9016
0662 1947 3233 4654 6877 8116 9157
0674 1995 3280 4677 6918 8131 9195
0716 2057 3281 4694 7091 8163 9237
0816 2249 3316 4865 7242 8309 9245
0831 2355 3374 4927 7254 8371 9435
0875 2417 3649 5119 7380 8439 9800
1184 2582 3684 5226 7436 8499 9812
1260 2698 3712 5393 7503 8590 9911
1323 2741 3773 5543 7735 8685 9950
1339 2764 3792 5668 7758 8692
1748 3007 3834 5924 7788 8720
1759 3012 4230 6025 7866 8779
1778 3019 4454 6233 7870 8788
1896 3072 4560 6367 7944 8794

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 591966
2nd Prize Rs.7000/- 57362
3rd Prize Rs.3500/-
00181 01186 31743 40326 53257
56748 57651 70889 96994 99816
4th Prize Rs.200/-
0190 0334 1005 1698 4020 4761 5076
6172 6896 9909
5th Prize Rs.100/-
1245 3635 4058 4217 4779 4850 4903
6936 7570 7922
6th Prize Rs.50/-
0001 1332 3084 5038 6772 8123 9151
0432 1719 3283 5061 6922 8166 9292
0467 1818 3585 5177 6931 8167 9294
0594 1859 3693 5207 6974 8239 9348
0745 2005 3694 5309 6988 8310 9508
0850 2022 3996 5411 7004 8375 9596
0865 2348 4026 5762 7206 8504 9605
0902 2478 4044 5807 7208 8513 9715
0906 2514 4077 6023 7324 8535 9893
0939 2588 4228 6056 7340 8556 9956
1173 2802 4306 6198 7365 8589
1192 2816 4577 6199 7389 8605
1214 2880 4591 6298 7980 8653
1252 2942 4863 6306 8031 8710
1278 3065 4943 6647 8041 9093

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 925247
2nd Prize Rs.7000/- 34830
3rd Prize Rs.3500/-
02667 10486 13372 13390 28931
38417 43831 47349 81230 88441
4th Prize Rs.200/-
1165 2287 2530 2559 3191 4480 4495
4736 5988 8230
5th Prize Rs.100/-
2113 2743 2925 2976 4286 6035 6807
7511 9089 9253
6th Prize Rs.50/-
0031 1244 2768 4492 5904 7532 8730
0052 1275 2913 4508 6031 7637 8771
0057 1466 3130 4576 6129 7803 9168
0410 1545 3138 4685 6245 7943 9247
0419 1572 3177 4831 6248 8068 9442
0439 1662 3197 4836 6310 8121 9599
0611 1671 3300 4925 6352 8229 9683
0723 1754 3334 5114 6379 8258 9869
0840 1944 3395 5294 6402 8289 9870
0909 2038 3485 5298 6410 8361 9871
0961 2320 3819 5395 6528 8363
1021 2510 3994 5460 6581 8470
1099 2521 4135 5476 6960 8545
1164 2579 4155 5690 7133 8560
1242 2757 4250 5842 7498 8643

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 743738
2nd Prize Rs.7000/- 52943
3rd Prize Rs.3500/-
05552 09783 10384 17862 32497
39042 45358 75640 84151 99863
4th Prize Rs.200/-
0525 1171 1374 1735 1926 4427 4429
6329 6476 8003
5th Prize Rs.100/-
1080 1452 1548 4462 4546 4682 7215
8764 9215 9733
6th Prize Rs.50/-
0187 1536 2723 4354 5767 7098 8727
0233 1605 2733 4440 5791 7141 8776
0380 1893 3022 4464 5824 7166 8916
0415 1910 3067 4501 5884 7597 9175
0439 1927 3111 4540 5953 7616 9230
0704 1933 3218 4601 6012 7624 9333
0752 1951 3274 4769 6103 7768 9576
0754 2070 3408 4797 6232 7869 9779
0856 2140 3409 4858 6565 7886 9788
0971 2318 3651 4942 6667 8210 9971
1113 2331 3799 4953 6693 8272
1114 2512 4110 5090 6839 8325
1183 2617 4236 5499 6907 8403
1316 2634 4243 5590 6966 8484
1339 2691 4318 5709 7008 8722

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 351581
2nd Prize Rs.7000/- 73452
3rd Prize Rs.3500/-
16152 27231 38416 49595 51934
62353 62705 73830 84609 95290
4th Prize Rs.200/-
0900 1623 2085 2885 2961 4555 4997
8741 9416 9428
5th Prize Rs.100/-
0529 1713 2228 3141 3376 4430 6747
7618 9119 9232
6th Prize Rs.50/-
0151 2066 3505 4602 6432 7958 9495
0246 2100 3534 4948 6685 7963 9530
0346 2118 3572 5018 6872 8068 9582
0369 2538 3579 5105 6986 8121 9622
0413 2590 3867 5387 7030 8354 9630
0469 2711 3881 5592 7103 8456 9686
0504 2714 3986 5717 7284 8651 9707
0603 2849 4072 5842 7406 8663 9759
0748 2874 4371 5846 7484 8688 9806
0806 2950 4373 5852 7489 8747 9963
1211 2954 4413 5884 7603 9178
1242 2958 4441 6095 7605 9187
1579 3122 4500 6233 7786 9248
1683 3139 4539 6326 7850 9283
1885 3233 4561 6351 7864 9345

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 237306
2nd Prize Rs.7000/- 94355
3rd Prize Rs.3500/-
15756 26649 37218 48322 48797
59115 59726 61986 72862 83429
4th Prize Rs.200/-
0951 1845 2583 2770 3464 3898 4545
5322 6465 6652
5th Prize Rs.100/-
2410 2546 2925 3009 3293 3674 5839
6946 8652 9812
6th Prize Rs.50/-
0020 1271 2785 4056 5615 7922 9180
0036 1314 2829 4071 5683 7933 9311
0124 1408 2899 4076 5909 8148 9368
0349 1527 2936 4229 6053 8253 9369
0351 1621 2944 4479 6205 8387 9385
0551 2148 3006 4521 6355 8402 9597
0584 2152 3070 4553 6573 8505 9627
0705 2226 3095 4625 6588 8556 9748
0754 2229 3111 4684 7138 8634 9810
0772 2239 3692 4830 7458 8741 9884
0833 2371 3740 5084 7600 8826
0849 2497 3779 5242 7619 8965
1035 2499 4015 5272 7671 9027
1139 2623 4021 5339 7687 9093
1207 2780 4033 5613 7689 9111

# తెలంగాణ అస్తిత్వ గుర్తింపునకు పోరాడిన కవి కాళోజీ

- హోంమంత్రి మహమూద్‌అలీ
- రామోజు హరగోపాల్‌కు కాళోజీ పురస్కార ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** కర్ణాటకలో జన్మించి, మహారాష్ట్రలో విద్యనభ్యసించినా తన జీవితమంతా తెలంగాణ అస్తిత్వ గుర్తింపు కోసం అహర్నిశలు పోరాడిన గొప్పకవి, తెలంగాణ ప్రజల కోసం షయరీలు అల్లిన వాగ్గేయకారుడు కాళోజీ నారాయణరావు అని రాష్ట్ర హోంమంత్రి మహ్మ ద్ మహమూద్‌అలీ అన్నారు. కాళోజీ వంటి మహానుభావులు అరుదుగా పుడ తారని, అట్టివారి పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన జయంతి రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం, ఆయన పేరున పురస్కారం ఏర్పాటుచేసి ప్రతీ సంవత్సరం సాహిత్యమూర్తిని ఘనంగా సత్కరించి కాళోజీ పురస్కార ప్రదానంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ వైద్య విద్య విశ్వవిద్యాలయానికి, వరంగల్‌లోని కళాక్షేత్రానికి కాళోజీ నారాయణరావు పేరుపెట్టి గౌరవించారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శుక్రవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక. పర్యాటక, క్రీడాశాఖల మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సభాధ్యక్షతన జరిగిన ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 108వ జయంతి ఉత్సవాలు, తెలంగాణ భాషా దినోత్సవం, కాళోజీ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి మహమూద్‌అలీ గౌరవ అతిథులు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, శాసనమండలి సభ్యుడు, గోరటి వెంకన్న, రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు దీపికరెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, క్రీడాశాఖల ప్రభుత్వ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, ప్రముఖ కవి సుద్దాల అశోక్‌తేజ తదితరులతో కలిసి ప్రముఖ కవి, చరిత్ర పరిశోధకుడు ఆచార్య రామోజు హరగోపాల్‌ను ఘనంగా సత్కరించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కాళోజీ నారాయణరావు పురస్కారాన్ని ప్రదానంచేసి అభినందించి, తెలంగాణ గొంతు కాళోజీ అని ఆయన ఆశయబాటలో నడవాలన్నారు.

మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షోపన్యాసంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ద్వారా తెలంగాణ ప్రాంతానికి చెందిన వైతాళికులు, కవులు, సాహితీవేత్తలు, కళాకారులు, చరిత్రకారులు, సామాజికవేత్తలు, సంఘ సంస్కరణవేత్తలతోపాటు మేధావులను గుర్తించి ఘనంగా సత్కరించి గౌరవిస్తున్నామన్నారు. అందులో భాగంగా కాళోజీ జయంతిని పురస్కరించుకొని కాళోజీ పేరున ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ఏర్పాటుచేసి ప్రతీ సంవత్సరం ఒక సాహితీమూర్తిని ఎంపికచేసి పురస్కారంతో గౌరవించడం, నేడు ప్రముఖ సాహితీవేత్త రామోజు హరగోపాల్‌ను కాళోజీ పురస్కారంతో సత్కరించడం జరిగిందన్నారు. కాళోజీ నారాయణరావు తెలంగాణ భాషా ప్రేమికుడని, తన కవిత్వం కాల్పనిక భాషలోగాక నాది బడిపలుకుల భాషకాదు, పలుబడుల భాష అంటూ ప్రజల సాధారణ వ్యవహారిక భాషలో వారి వాస్తవిక జీవితాన్ని ప్రతిబింబింపజేశారని అన్నారు. కాళోజీ తెలుగు, ఉర్దూ భాషల్లో రచనలు చేశారని, పుట్టుకనీది, చావునీది... బతుకంతా దేశానిది అంటూ వందేళ్ల కిందటపుట్టి వెయ్యేళ్లకు పరిపడా మెదళ్లను కదలించిన గొప్పకవి అని, సామాన్య మానవుల తరఫున పోరాడిన ప్రజాకవి అని అభివర్ణించారు. పది వ్యాసాలు చేయలేని పని ఒక కథ చేస్తది... పది కథలు చేయలేని పని ఒక కవిత చేస్తది... పది కవితలు చేయలేని పని ఒక పాట చేస్తది ... అందుకే నేను నా గొడవ రూపంలో కవిత్వాన్ని తన భావజాల పరివ్యాప్తికి ఎన్నుకున్న అన్న కాళోజీ మాటలను శ్రీనివాస్‌గౌడ్ ఉటంకిస్తూ ప్రజల గొడవే కాళోజీ గొడవ... ప్రజల భాషలో వారి హృదయాలను కదిలించిన అచ్చమైన తెలుగు, తెలంగాణ కవి నారాయణరావు అని గౌడ్ కీర్తించారు.



రామోజు హరగోపాల్‌ను కాళోజీ పురస్కారంతో సత్కరిస్తున్న మంత్రులు మహమూద్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు కె.వి. రమణాచారి, మామిడి హరికృష్ణ, జి.వెంకన్న, దీపికారెడ్డి తదితరులు

కాళోజీ పురస్కార స్వీకర్త రామోజు హరగోపాల్ తన స్పందనలో కాళోజీ స్ఫూర్తిని నెమరువేసుకుంటూ ఆయన నేర్పిన మాటలు నిలదీత, ఎదిరింపు, బెదిరించు, ధిక్కరించు, ధర్మాగ్రహాన్ని వెల్లజేయి, ప్రజలతోనే ఉండమన్నారని, ఆయన బాటనే స్వీకరించానని, నా కవిత్వం పలుకుబడుల భాష వ్రాయడానికే ప్రయత్నించాను... దానికే నేడు ఈ గౌరవం లభించిందని భావిస్తున్నా.., నన్ను వచన కవిత్వంలోకి నడిపించిన నా గురువు తిరునగరి, చిన్నతనం నుండి రచనలు చేయాలని ఆలోచనలు కలిగించిన నాన్న విశ్వనాథం, అలాగే సాహిత్య ఉద్యమంలోనూ ఇప్పటికీ నిలుపుతున్న మిత్రులకు, అవార్డు అందించి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా సభకు సందీప్‌కుమార్ సుల్తానియా స్వాగతం పలికి ప్రతిష్టాత్మక కాళోజీ పురస్కార నేపథ్యాన్ని వివరించగా, చివరిగా మామిడి హరికృష్ణ వందన సమర్పణతో ఈ వేడుకలు విజయవంతంగా ముగిసాయి.



చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మి మందిరంలో అసోం సిఎం హిమంత బిశ్వశర్మ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## భాగ్యలక్ష్మి మందిరంలో అసోం సిఎం హిమంత బిశ్వశర్మ పూజలు

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ శుక్రవారం మధ్యాహ్నం చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మి మందిరాన్ని సందర్శించారు. మందిరం ట్రస్టీ శశికళ అసోం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. శ్రీభాగ్యలక్ష్మి మందిరంలో హిమంత బిస్వాశర్మ పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆయనకు భాగ్యలక్ష్మి అమ్మవారి చిత్రపటాన్ని మందిరం ట్రస్టీ శశికళ అందజేశారు. ఈ సందర్భంగా అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ మాట్లాడుతూ హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా శ్రీ గణేశ నిమజ్జనం ఊరేగింపు జరుగుతున్నదని తెలిపారు. తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతున్నదని, రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని ఆయన తెలియజేశారు. ఇక్కడ ప్రజలు సంతోషంగా లేరని, ముఖ్యమంత్రి కుటుంబీకులు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ప్రతినిధి డాక్టర్ భగవంతరావుతోపాటు పలువురు పాల్గొన్నారు. పాతబస్తీకి అసోం ముఖ్యమంత్రి విచ్చేసిన సందర్భంగా పోలీసులు గట్టిబందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఖరీఫ్‌లో 12 మిలియన్ టన్నులు తగ్గనున్న వరి దిగుబడి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా వరి నాట్లు విస్తీర్ణం తగ్గడం వల్ల 10 నుండి 12 మిలియన్ టన్నులు వరకూ దిగుబడ తగ్గే అవకాశాలు ఉన్నాయని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర కార్యదర్శి సుధాన్షు పాండే వీటికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ ఖరీఫ్ సీజనులో ఇప్పటి వరకూ దేశ వ్యాప్తంగా 38 లక్షల హెక్టార్లలో వరి విస్తీర్ణం తక్కువగా ఉందని వివరించారు. పలు రాష్ట్రాల్లో వర్షాలు తక్కువగా ఉండడంతో వరి నాట్లు పడ లేదని తెలిపారు. దేశం మొత్తం వరి ఉత్పత్తిలో ఖరీఫ్ సీజన్ 80 శాతం వాటాను అందిస్తోందన్నారు. బియ్యం ఉత్పత్తి నష్టం 10 నుండి 12 మిలియన్ టన్నులు ఉండవచ్చని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది విస్తీర్ణం, సగటు దిగుబడి తగ్గుదల ఆధారంగా ప్రాథమిక అంచనా అని వెల్లడించారు. అయితే దేశంలో బియ్యం మిగులు ఉత్పత్తి ఉంటుందని స్పష్టం చేశారు. వర్షాలు బాగా కురుస్తున్న రాష్ట్రాల్లో దిగుబడి మెరుగయ్యే అవకాశం ఉన్నందున ఉత్పత్తి తగ్గుతుందని చెప్పారు. 2021-22 పంట సంవత్సరంలో అంటే జూలై నెల నుండి జూన్ నెల వరకూ) వరి మొత్తం ఉత్పత్తి రికార్డు స్థాయిలో 130.29 మిలియన్ టన్నులుగా అంచనా వేయబడిందన్నారు. గత ఐదేళ్ల సగటు ఉత్పత్తి 116.44 మిలియన్ టన్నుల కంటే ఇది 13.85 మిలియన్ టన్నులు ఎక్కువని తెలియచేశారు.

# బాలాపూర్ గణేశ లడ్డూ రూ.24.60 లక్షలు

- సరికొత్త రికార్డు సృష్టించిన లడ్డూ ధర

**హైదరాబాద్ (సరూర్‌నగర్), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని ప్రఖ్యాత బాలాపూర్ గణనాథుని లడ్డూ వేలంలో రికార్డు సృష్టిం చింది. ఇంతితై వటుడింతై అన్న చందంగా వేలంలో లడ్డూకి ఈసారి కనీవినీ ఎరుగనిరీతిలో రికార్డు ధర పలికింది. గణేశ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలం నిర్వహణలో ప్రసిద్ధి గాంచిన ఈ గ్రామంలో తొమ్మిది రోజులపాటు లక్షలాది మంది భక్తులు, వందలాది మంది ప్రముఖులచే విశేష పూజలందుకున్న లంబోదరుని చేతిలోని లడ్డూకు శుక్రవారం జరిగిన వేలంలో అక్షరాలా రూ.24.60 లక్షలు వచ్చాయి. కోరిన కోర్కెలు తీర్చే కల్పతరువుగా గ్రామ ప్రజల కొంగుబంగారమై భాసిల్లి అపారభక్తి విశ్వాసాలకు మారుపేరుగా నిలిచిన బాలా పూర్ బొజ్జ గణపయ్య లడ్డూను అదే గ్రామానికి చెందిన రైతు కుటుంబీకుడు, రియల్ ఎస్టేట్, చిట్‌ఫండ్ వ్యాపారంచేసే వంగేటి లక్ష్మారెడ్డి దక్కించుకోవడం విశేషం. నవరాత్రులు పూర్తయిన తర్వాత అనంతచతుర్థశి రోజు శుక్రవారం వేకువజామున ఐదు గంటలకే తుది పూజలందుకొని గ్రామ పురవీధుల గుండా భక్తిపాటల భజనలతో వేలాదిమంది భక్తులతో శోభాయాత్రగా బొడ్రాయికి చేరు కున్న బాలాపూర్ గణేశుడి చేతిలోని లడ్డూను అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం వేలం వేశారు. మంత్రులు పి.సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, రంగారెడ్డి జడ్పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్ రావు, ప్రముఖ సంఖ్యా శాస్త్రజ్ఞుడు దైవజ్ఞశర్మ, బాలాపూర్ గ్రామ ప్రముఖులు కొలన్ శంకర్‌రెడ్డి, సింగిరెడ్డి పెంటారెడ్డి, యెల్మేటి అమరేందర్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డిలతోపాటు వేలాదిమంది సమక్షంలో



వేలంలో లడ్డూను దక్కించుకున్న వంగేటి లక్ష్మారెడ్డి

బాలాపూర్ గణేశ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో లడ్డూ వేలం ప్రక్రియ ప్రారంభమైంది. గణేశ ఉత్సవ సమితి ప్రారంభ పాట రూ.1.11 లక్షలతో వేలం మొదలైన కొద్దినిమిషాల్లోనే లక్షలు దాటింది. ప్రతిష్టాత్మక లడ్డూను దక్కించు కోవడానికి గ్రామానికి చెందినవారితోపాటు స్థానికేతరులు కూడా తీవ్రంగా పోటీ పడ్డారు. చివరకు అందరికంటే ఎక్కువగా వంగేటి లక్ష్మారెడ్డి రూ.24.60 లక్షలకు పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు ఆయ నను ఘనంగా సన్మానించి లడ్డూను అందజేశారు. వేలం అనంతరం ప్రత్యేక రథంపై గ్రామ పురవీధుల గుండా లడ్డూను వేలం డబ్బులతో నిర్మించిన బాలా పూర్‌లోని శ్రీలక్ష్మీగణపతి, వెంకటేశ్వరస్వామి సమేత ఆంజనేయస్వామి దేవా లయంలో వంగేటి లక్ష్మారెడ్డి, ఆయన భార్య వంగేటిలక్ష్మితోపాటు కుమారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వేలం నిర్వాహకుడే ఈసారి వేలం విజేత**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో విశేష ప్రాచు ర్యం గల బాలాపూర్ గణపయ్య లడ్డూ వేలంను ప్రతి సంవత్సరం నిర్వహించే గ్రామస్తుడే ఈసారి రికార్డు ధరకు వేలంలో లడ్డూను దక్కించుకోవడం గమ నార్హం. 29 సంవత్సరాల క్రితం అంటే 1994వ సంవత్సరం నుండి లడ్డూకి వంగేటి లక్ష్మారెడ్డి వేలంపాట ప్రక్రియ నిర్వహిస్తుండడం విశేషం. నిమజ్జన శోభాయాత్ర రోజు ఉదయం బాలాపూర్‌లో ప్రత్యక్షంగా వేలాదిమంది సమక్షంలో అదేవిధంగా పరోక్షంగా టివి, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా లక్షలాదిమంది ఆసక్తిగా వీక్షించే లడ్డూ వేలంపాటను ఈసారి పాడకుండా లక్ష్మారెడ్డి వేలంలో పాల్గొని ఆ తర్వాత లడ్డూను సొంతం చేసుకోవడం కొసమెరుపు.

**చాలా సంతోషంగా ఉంది: వంగేటి లక్ష్మారెడ్డి**

బాలాపూర్ గణేశుని లడ్డూను వేలంలో దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉం దని వేలం విజేత వంగేటి లక్ష్మారెడ్డి తెలిపారు. వేలం అనంతరం పూజలు చేసిన తర్వాత తన సమీమణి వంగేటి లక్ష్మితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేలంపాట నిర్వహించే తాను గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి లడ్డూను తీసుకోవాలని అనుకున్నట్లు తెలిపారు. అయితే ఈసారి ఎక్కువ డబ్బులకైనా లడ్డూను వేలంలో పొందడంతో ఆనందంగా ఉందని ఆయన వెల్లడించారు. పవిత్రమైన లడ్డూను గ్రామస్తులకు, బంధు మిత్రులకు పంచుతానని ఆయన స్పష్టం చేశారు.



## సాఫీగా గణేశ నిమజ్జనం: డిజిపి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గణేశ నిమజ్జన వేడుకలు సాఫీగా సాగుతున్నాయని డిజిపి మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తనను కలిసిన మీడియా సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ఈ వేడుకల కోసం భారీగా బందోబస్తు ఏర్పాటు చేశామని, జంట నగరాల లోనే 35 వేల మంది వరకు పోలీసులు భద్రత కోసం వున్నారని, లక్షల సంఖ్యలో సిసి కెమెరాలను ఆయా ప్రాంతాలలోని కమాండ్ కంట్రోల్ రూంలకు అనుసంధానం చేయడం జరిగిందని, వీటి ద్వారా ఎక్కడ ఏం జరుగుతుందనేది క్షణాల్లో తెలుసుకునే వెసులుబాటు కలిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సున్నిత, అతి సున్నితమైన ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక ప్రాంతాలలో కేంద్ర బలగాలతో పహారా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మహిళల భద్రతకు మరిన్ని చర్యలు తీసుకున్నామని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై ప్రత్యేకంగా నిఘా వుంచామని, శనివారం ఉదయం వరకు నిమజ్జనం కొనసాగే వీలుందని డిజిపి తెలిపారు.

## లంపీ వైరస్ పశువులు రాకుండా అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** దేశంలోని పలు రాష్ట్రాల్లో పశువులకు లంపీ వైరస్ రోజు రోజుకూ వ్యాప్తి చెందుతోంది. ప్రధానంగా తెంగాణ సరిహద్దు రాష్ట్రాల్లోని పశువులకు ఈ వైరస్ వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి సోకిన పశువులు తెలంగాణలోకి రాకుండా ఉండేందుకు గాను పశు సంవర్ధక శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కొత్తగూడెం జిల్లా దమ్మపేట్ మండలం మందలపల్లి శివార్లలో పశు సంవర్ధక శాఖ అధికారులు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణలోకి వాహనాల్లో పశువులు రాకుండా వీటిని అక్కడే నిలిపివేయనున్నారు. తద్వారా రాష్ట్రంలోని పశువులకు లంపీ వైరస్ వ్యాపించకుండా ఉంటుందన్న ఉద్దేశ్యంతో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టును ఏర్పాటు చేసినట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు వెల్లడించారు.

మన ఊరు, మన బడి కార్యక్రమానికి

## సిఎంఆర్ యాజమాన్యం రూ. 50 లక్షల విరాళం



**ఖమ్మం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** సి.ఎం.ఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక దృక్పదమే విధిగా భావించి తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలలో ముందుండే వ్యక్తి మావూరి రమణ.

ఇటీవలే ఖమ్మంలో సి.ఎం.ఆర్ షాపింగ్‌మాల్ 19వ స్టోరును ప్రారంభించిన సందర్భంలో ఖమ్మం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే మన ఊరు మనబడి కార్యక్రమానికి రవాణా శాఖామాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ, మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్‌బాలాజీ రూ. 50 లక్షల రూపాయల విరాళం ఇవ్వడం జరిగింది.

ఇదేవిధంగా తమ వ్యాపార సంస్థలు ఉన్న ప్రతీచోట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలు కల్పించారు.

# సింగరేణిలో నిరవధిక సమ్మె

## 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు విధులకు దూరం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెలోకి దిగారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సమ్మెలో సింగరేణి వ్యాప్తంగా 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత తదితర అంశాలకు సంబంధించి యాజమాన్యం పట్టించుకోకపోవడంతో సమ్మెలోకి దిగాల్సి వచ్చిందని జెఏసి నాయకులు వెల్లడించారు. ఫిబ్రవరి 9వ తేదీన లేబర్ కమిషన్ సమక్షంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ చర్చల్లో రెండు నెలల్లోన డిమాండ్లను పరిష్కారం చేసేందుకు అధికారులు అంగీకరించినా ఇంత వరకూ వాటిపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తమ హామీని ఏడు నెలలుగా అమలు చేయకుండా కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో సింగరేణి యాజమాన్యం ఆడుకుంటోందన్నారు. అనివార్య పరిస్థితుల్లో కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు వివరించారు. కాగా 2013 సంవత్సరం నుండి హైపవర్ కమిటీ వేతనాల ఎరియర్స్‌ను చెల్లించాలని, సంస్థ లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం అన్ని విభాగా కాంగ్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్టు కార్మికులకుజేబీసీసీఐ వేతనాలు, సౌకర్యాలు అమలు చేయాలనే తదితర వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## కార్యనిర్వాహక రాజధానిగా విశాఖ

మాజీ మంత్రి కొడాలి నాని

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కార్యనిర్వాహక రాజధానిగా విశాఖ ఏర్పాటు కావడం ఖాయమని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) స్పష్టం చేసారు. విశాఖకు పరిపాలన వ్యవహార విభాగాలు తరలివెళ్ళే విషయంలో అనుమానాలు లేవన్నారు. విశాఖలో కేవలం రూ.10వేల కోట్లు పెట్టుబడి పెడితే సంపద సృష్టించవచ్చునన్నారు. శుక్రవారం నాని మీడియాతో మాట్లాడుతూ అమరావతిని మహానగరాలతో పోల్చి చంద్రబాబు ప్రజలను మోసం చేసే దిశలో వ్యవహరిస్తున్నారన్నారు. విశాఖ అభివృద్ధి చెందుతున్న నగరమన్నారు. ఇప్పటికే దేశంలో అతి పెద్ద నగరాల్లో ఒకటిగా వున్న విశాఖ పరిపాలనా రాజధాని అయితే మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం పెట్టుబడి పెద్దగా పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవరాలు వున్న నగరంగా విశాఖ ఉందన్న విషయం గుర్తించాలన్నారు. 29 గ్రామాలు వున్న అమరావతి ఎక్కడా? విశాఖ ఎక్కడా అన్నారు. అమరావతి రాజధాని పేరుతో చంద్రబాబు దోచుకునే ప్రయత్నం చేసాడన్నారు. అమరావతి ప్రాంతాన్ని ఏమీ అభివృద్ధి చేసారో చెప్పాలన్నారు. సరైన రోడ్డు.భవన వసతి లేకుండా చేసారన్నారు. అమరావతికి చంద్రబాబు చేసిందేమీటో చెప్పాలన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో చేతులు కలిపి దండుకోనే ప్రయత్నం బాబు చేసార న్నారు. ముఖ్యమంత్రి జగన్ శాసన రాజ ధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నా రన్నారు. ం'హదారులను అభివృద్ధి చేయ డమే కాకుండా, గత ప్రభుత్వంలో అర్ధాం తరంగా ఆపేసిన భవనాలను నిరిృస్తున్నా రన్నారు. ఏపీ ప్రభు త్వం మూడు రాజధానుల నిర్ణయానికి కట్టు బడి ఉందన్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడు అక్కసుతో, కుళ్ళుమోతు తనంతో చేసే వి ష్ప్రచారాలను జనం తిప్పికొడుతున్నారన్నారు.



# మత్స్యపరిశ్రమ అభివృద్ధికి రూ.32వేల కోట్లు

- కేంద్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమల సహాయమంత్రి మురుగన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో మత్స్యసంపద వృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలుచేపట్టిందని భారత్‌లోని నదీతీర ప్రాంతాలు భారీగా మత్స్యసంపదతో పరిపుష్టిచెందాయని కేంద్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ సమాచారశాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ పేర్కొన్నారు. మన సంస్కృతిలో చేపలు, మత్స్య కారులు మొదటి నుంచి ప్రముఖ స్థానంలో ఉన్నాయి. స్వాతంత్ర్యం తర్వాత భారతీయ మత్స్యసంపద సంబంధిత రాష్ట్రాల ప్రధాన వనరులపై ఆధారపడి వివిధ దశలలో అభివృద్ధి చెందింది. కాని ఈ రంగానికి కేంద్ర ప్రభుత్వం 2014 వరకు రూ.3682 కోట్ల కంటే తక్కువ నిధులు ఇస్తున్నట్లు నివేదికలు చెపుతున్నాయి. ఈ గణాంకాలను బట్టి చూస్తే భారతీయ మత్స్యసంపద ఎంత నిర్లక్ష్యానికి గురవుతుందో తెలుస్తున్నది. మత్స్యకారులు ఇప్పటికీ భీమా, సేఫ్టీ కిట్, రుణసదుపాయం, పంటకోత తర్వాత మార్కెటింగ్ ఇబ్బందులు, తక్కువ మద్దతుతో, నలిగిన పడవలపైనే సముద్రాల్లోకి వెళుతున్నారు. 67 సంవత్సరాల నుండి కోట్లాది మంది భారతీయులకు ఆహారం, పోషకాహారం జీవనోపాధికి ముఖ్యమైన వనరుగా ఉన్న ఈ రంగం సముద్రాల్లో చుక్కాని లేని ఒడలా కొట్టుకుపోతున్నది. ఈ రంగంలో సమస్యలు చాలా ఉన్నాయి. 2014లో అప్పటి ప్రభుత్వ అవినీతి, విధాన పక్షపాతంతో విసిగిపోయిన ప్రజలు కేంద్రంలో నిర్ణయాత్మక ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మత్స్యరంగపు అవసరాలు, నాడీ తెలిసిన నాయకుడు. ఆయన చేసిన మొదటి పని మత్స్యరంగాన్ని లోకం దృష్టికి తీసుకురావడం. గత ఎనిమిదేళ్లలో నీలి విప్లవ స్కీమ్, ఫిషరీ అండ్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్, ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకంలో రూ.32000 కోట్లకు పైగా పెట్టుబడులను అనేక ఇతర కార్యక్రమాలతో పాటు విడుదల చేశారని మంత్రి వెల్లడించారు. ఈ సంస్కరణలు మత్స్యరంగంలోని అడ్డంకులను తొలగించి, భారత దేశ చేపల ఉత్పత్తిలో 2014, 15లో 102 లక్షల టన్నుల దిగుబడి, 2021,22 నాటికి 161 లక్షల టన్నుల వృద్ధిని సాధించింది. మోడీ ప్రభుత్వం మొదటి అయిదు సంవత్సరాలలో మత్స్యరంగం సగటు వార్షిక వృద్ధి రేటు 10 శాతంగా



పెరిగింది. ఎన్నికలవాగ్దానం అమలు దిశగా ప్రధాని మత్స్యరంగం మరింత అభివృద్ధి సాధించేలా మత్స్య, పశుసంవర్ధక పాడిపరిశ్రమలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. 2020లో ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా మత్స్యసంపద యోజన ద్వారా భారతీయ ఫిషరీస్‌లో అత్యధికంగా రూ.20050 కోట్ల పెట్టుబడిని ప్రకటించారు. భారతీయ మత్స్యసంపదను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు పిఎంఎంఎస్‌వై ప్రధాన చోదక శక్తిగా మారింది. ఈ పథకం 2024:25 నాటికి మత్స్య ఉత్పత్తులు, ఉత్పాదకత ఎగుమతులు ఎక్కువస్థాయిలో పెంచాలని నిర్ణయించింది. కోత అనంతర నష్టాలను గణనీయంగా తగ్గించడానికి దేశంలో చేపల వినియోగం పెంచడానికి ఇది తోడ్పడుతుంది. సంస్కరణల వల్ల ఫిషరీస్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ఆధునీకరణ, ప్రత్యేకించి కొత్త ఫిషింగ్ హార్బర్‌లు, ల్యాండింగ్ సెంటర్‌లు, సాంప్రదాయ మత్స్యకారుల చేతిపనుల ఆధునీకరణ, మోటరైజేషన్, లోతైన సముద్రానికి వెళ్లే నౌకలు, పంటచేతికి వచ్చిన తరువాత కావాల్సిన కనీస సౌకర్యాల ఏర్పాటు, శీతలగిడ్డంగులు, చేపలశుద్ధి ప్రకియలు వేగవంతంచేయగలిగామని, ప్రధానిమోడీ హయాంలోనే మత్స్యశాఖకు గణనీయంగా నిధులు అందాయని, మత్స్యకారులకు మరిన్ని ప్రయోజనాలుచేకూరినట్లు కేంద్ర మంత్రి వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్: పోచంపల్లి మునిసిపాలిటీ, జిల్లా యాదాద్రి భువనగిరి
ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వాన ప్రకటన
EOI నం.E1/23/2022-23, తేది: 08.09.2022, భారత ప్రభుత్వపు గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ/తెలంగాణ ప్రభుత్వముల జాబితా పై గల కన్సల్టెన్సీ ఫరమ్‌ల నుండి DPR ల తయారీ కోసం ఆసక్తి వ్యక్తీకరణ (EOI)లు ఆహ్వానింపబడుచున్నవి. ఎ) NABARD యొక్క ఆర్థిక సహాయంతో పోచంపల్లి మునిసిపాలిటీ యందు అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ ఏర్పాటు. ఆసక్తి గల కన్సల్టెన్సీ సంస్థలు మునిసిపల్ కమిషనర్, పోచంపల్లి వారి కార్యాలయము నుండి RFP ని పొందాల్సి ఉంటుంది. RFP పత్రము కోసం మునిసిపల్ కమిషనర్, పోచంపల్లి మునిసిపాలిటీ వారి పేరిట రూ.10,000 విలువ గల డిమాండ్ డ్రాఫ్టును తీసి దరఖాస్తుతో జతచేసి సమర్పించుటకు చివరి తేది: 12.09.2022న సా.5.00 గం.లుగా ఉంటుంది. RFP డాక్యుమెంట్ సమర్పణకు చివరి తేది: 13.09.2022న సా.5.00 గం.లు. సం/- కమిషనరు, పోచంపల్లి మునిసిపాలిటీ
DIPR.No.6629-PP/CL/Advt/1/2022-23, తేది: 09.09.2022

వార్త

బలమే జీవనం
బలహీనతే మరణం.
-జెరిమిటేలర్

# ఒత్తిడికి గురిచేస్తున్న విద్యావిధానం!


'మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవాడు మహర్షి' అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోయారేమోననిపిస్తున్నది. పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో అంధకారం అలుముకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒక వ్యాపార రంగంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. కరోనాకాలంలో ఇతర రంగాలతోపాటు విద్యారంగంపై కూడా ఆ రక్కసి తీవ్ర ప్రభావమే చూపింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యారు. ఇక పద్ధతి, క్రమంలేకుండా పాలకులు తీసుకుంటున్న నిర్ణయాలు కూడా విద్యాప్రమాణాలను అంతకంతకు దిగజార్చుతున్నాయి. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అందుకు అవసరమైన జీవనోపాధికి ఉపయోగపడే విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైందని చెప్పడం లేదు. దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగంలో విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా యేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూనే ఉన్నారు.కానీ విద్యాబోధన ప్రమాణాలు ఆశించిన మేరకు జరగడం లేదు. ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? దారి తప్పుతున్న విద్యారంగాన్ని ఎలా సక్రమ మార్గంలో పెట్టాలనే ఆలోచన పాలకులు అప్పుడప్పుడు ప్రకటనల ద్వారా వ్యక్తం చేస్తున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. అన్నింటికంటే పాఠశాలల్లో, కళాశాలలలో ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెప్తున్నారు? బోధనా సిబ్బందితో ఇతర పనులు ఏమేమీ చేయిస్తున్నారు. అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షక యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే చదువు రాదనే అభిప్రాయం బలంగా ఉంది. రెక్కాడితేకానీ డొక్కాడని రోజువారీ కూలీలు సైతం ఏ మాత్రం అవకాశం ఉన్నా ప్రైవేట్ విద్యవైపు మొగ్గుచూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారు సైతం మరోమార్గం లేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారే తప్ప ఏమాత్రం అవకాశం ఉన్నా మమ్మీ, డాడీ చదువులు చదివించేందుకు వెనుకాడడం లేదు. దీనిని అవకాశంగా తీసుకొని కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ బస్సులు, గదులు,తదితర ఆకర్షణలు చూపి మధ్యతరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువుకు కూడా వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రాథమిక విద్య పరిస్థితే ఇలాఉంటే ఇంటర్మీడియేట్ విద్య కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది.ఇంటర్ విద్యపాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు వారధిగా ఉంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఈ దశలోనే పాలకులు కూడా ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన పటిష్టమైన విధానం ఉండాలి. కానీ గత రెండు,మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే పార్టీలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతున్నది. పరీక్షలు సమర్థవంతంగా లీక్‌కు అవకాశం లేకుండా నిర్వహించలేకపోతున్నారు. అంతేకాదు కనీసం తప్పులు లేకుండా ప్రశ్నాపత్రాలు ఇవ్వలేకపోతున్నారంటే ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో చెప్పకనే చెబుతున్నది. ఎంసెట్ పరీక్షాపత్రాల్లో పొరపాట్లు దొరల్లుతున్నాయంటే ఏమనుకోవాలి. ఎంసెట్ విధానంలో కూడా ఎన్నో మార్పులు చేశారు. ఎంసెట్ పరీక్షలనే ఎత్తివేయాలని ఒకదశలో ప్రతిపాదన ముందుకు తెచ్చారు.ఆనాటి ప్రభుత్వం ఒక కమిటీని కూడా నియమించింది.ఆ కమిటీ కొన్ని నిర్దిష్టమైన సూచనలుచేసింది. ఇంటర్ సిలబస్‌బోధన, పరీక్షావిధానాలను పటిష్టపరిచి పేపర్ లీకేజీలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలన్నీ అమలుపరిచి పరీక్షలపట్ల విద్యార్థులు, వారితల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కలిగించాలని స్పష్టంగా పేర్కొంది. ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలను కూడా రూపుదిద్దాలని, అందుకు అవసరమైన వనరులు కల్పించాలనే ఎన్నో సూచనలు చేసింది. కానీ అవేమీ పట్టించుకున్న దాఖలాలు లేవు. మరోకపక్క పిల్లల చదువులపై తల్లిదండ్రుల ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగామారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలస వచ్చి దొరికిన చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చేకొద్దిపాటి జీతంలో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. ఇక ఈ పోటీలో పిల్లలపై పెరుగుతున్న ఒత్తిడి అంతాఇంతా కాదు. ఈ మానసిక ఒత్తిడి, అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక యేటా పదుల సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొత్త చట్టాలు, కొత్త విధానాలు తీసుకురాకపోయినా పర్వాలేదు. ఉన్న చట్టాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి.

మనిషి జీవితంలో ధైర్యం పాత్ర అమోఘమైనది. ధైర్యమున్న చోటికి రావడానికి భయానికే భయం.



మహాత్మాగాంధీ

విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.



డబ్ల్యు ఎమర్సన్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

*ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంతమేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చూపెట్టారు. గుజరాత్ పాలసహకార సంఘాలఉత్పత్తి ఆనాడు రెండువందల నలభైఏడు లీటర్లు. ఇప్పుడది దాదాపు నాలుగువందల కోట్లలీటర్లకు చేరింది. ప్రపంచంలో భారీగా పాలఉత్పత్తి చేసి భారతదేశానికి ఖ్యాతి గడించింది. అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించిన క్షీర విప్లవం వల్ల దేశంలో కోట్లాదిమంది రైతుకుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డారు.ఒకనాడు ఆయన ఉండటానికి చిన్న ఇల్లుకూడా ఇవ్వడానికి ఇష్టపడని గ్రామస్తులకు ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోయినా ఆ బాటలో పయనించే దిశగా పాలకులు చర్యలు చేపడితే అవసరం మేరకు పాలఉత్పత్తి పెరిగి కల్తీబెడద తగ్గిపోతుంది.*

దామెర్ల సాయిబాబ

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ,పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయస్సుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడు తున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు.బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. ప్రపంచ పాలవ్యాపారాన్ని శాసించే న్యూజిలాండ్ దేశపు ముఖ్య కంపెనీ విక్రయించే పాలపొడిలో గతంలో ఒకసారి డిసెండ్‌మైండ్ (డీసీడీ) అనే రసాయనికం కన్పించడంతో నివ్వెర పోయారు. ఆ దేశప్రభుత్వం ఆగమేఘాల మీద నష్టనివారణ చర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించ గలిగారు. ప్రపంచంలో అనేక దేశాలలో పాలల్లో కల్తీ ప్రమాదకర స్థాయికి చేరుకుందనే చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా వచ్చాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది.ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయ స్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తు న్నారని చెప్పమంటూ నిగ్గుతీసి అడిగింది. ఈ దురాఘాతాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికార గణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం కూడా దేశవ్యాప్తంగా ముప్పైశాతం పైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారగణాలే అంగీకరిస్తున్నాయి. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్టు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీఎత్తున కల్తీ జరిగినట్లు ఎఫ్ఎఫ్ఎస్ఎ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న,సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక ఎనభైశాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచే గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనం లో నడుస్తున్న డెయిరీలు నష్టాల బాటలో మూసివేతకు దగ్గరకు చేరుకున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ పాల నిల్వలకు ఆనాడు దేశంలో సదుపాయం లేకపోవడంతో పాలపొడిని తయారు చేస్తేనే వర్షాకాలంలో మిగులు, ఎండాకాలంలో కొరతను అధిగమించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించవచ్చుననే అభిప్రాయాలు ఆనాడే వెల్లడయ్యాయి. నెదర్లాండ్ నుంచి కంపెనీ ప్రతినిధులు మన దేశానికి వచ్చి అప్పటి దేశ పరిస్థితులను పరిశీలించి బహిరంగ మరుగుదొడ్ల వల్ల వాతావరణం అంతా బ్యాక్టీరియాతో కలుషితమైందని, ఆవుపాలు తప్ప గేదె పాలతో కండెన్సీపాలను తయారు చేయలేమని నిస్సహాయకత వ్యక్తం చేశారు. ఆనాడు సర్దార్‌వల్లభాయ్ పటేల్ జోక్యంతో కురియన్ రంగప్రవేశం చేసి గేదె పాలతో పాశ్చాత్యదేశాలకు దీటుగా కండెన్సీపాలను తయారుచేశారు. నిజం చెప్పాలంటే భారతదేశంలో క్షీర విప్లవానికి నాంది పలికిన వ్యక్తి కురియన్.ఇక్కడ కురియన్ గురించి కొంత ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కేరళ రాష్ట్రానికి చెందిన కురియన్ అమెరికాలో చదువుపూర్తి చేసుకొని గుజరాత్‌లో ఆనంద్ అనే గ్రామంలో ఒక చిన్నపరిశ్రమలో ఉద్యోగిగా చేరారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సహచరుడు అయిన కేశవ్‌భాయ్‌పటేల్ కురియన్‌లో దాగివున్న అసాధారణ ప్రతిభను గుర్తించి అప్పటికే తమ గ్రామంలో నష్టాల ఊబిలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘ నిర్వహణకు సహకరించమని అభ్యర్థించారు. ఆయన ప్రవేశంతో ఆ పాలసంఘాల రైతుల ఆర్థికపరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఒక పాల ఉత్పత్తి ఉద్యమంగా గుజరాత్ రాష్ట్రమంతా విస్తరించి ఢిల్లీకి చేరింది. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ కూడా కొంతవరకు ప్రోత్సాహం అందించారు. ఆ తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహాదూర్‌శాస్త్రి ఈ విషయం తెలుసుకొని క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకునేందుకు ఆ గ్రామంలోని రైతు ఇంటికి వెళ్లాడు. కానీ ఆ రైతుకు తనఇంటికి వచ్చింది ఎవరో తెలియదు. ఆ రాత్రి శాస్త్రి రైతు ఇంట్లోనే ఉండి ఆ కుటుంబానికి మొత్తానికి తానే రొట్టెలు చేసి ఇచ్చాడు. అలా వారిని మాటల్లోకి దింపి పాల ఉత్పత్తిలోని సాధకబాధకాలు ఎలావారు విజయపథంలో నడిచింది తెలుసుకున్నారు.మరుసటిరోజు ఉదయం అధికారులువచ్చి శాస్త్రిని కలిసేవరకు తమ ఇంటికి వచ్చింది,తమతో గడిపింది దేశ ప్రధాని అనే విషయం ఆ రైతుకుకానీ, గ్రామ ప్రజలకు తెలియదు. అక్కడ పరిస్థితులు గమనించిన శాస్త్రి జాతీయస్థాయిలో నేషనల్ డెవలప్‌మెంట్ బోర్డును స్థాపిస్తానని, దానికి నేతృత్వం వహించేందుకు ఢిల్లీకి రమ్మని,ఎంత బతిమాలినా కురియన్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. తాను అక్కడికి రాలేనని, వచ్చినా ఉపయోగం ఉండదని, అక్కడ అధికారులు తప్ప రైతులు ఉండరని కురియన్ శాస్త్రికి సూటిగా చెప్పారు. దాంట్లోని వాస్తవాన్ని గ్రహించి లాల్ బహాదూర్‌శాస్త్రి నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఢిల్లీలో కాకుండా కురియన్ ఉంటున్న ఆ గ్రామంలోనే నెలకొల్పి సారథ్యం ఆయనకు అప్పగించారు. ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంత మేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చూపెట్టారు. గుజరాత్ పాలసహకార సంఘాల ఉత్పత్తి ఆనాడు రెండువందల నలభైఏడు లీటర్లు. ఇప్పుడది దాదాపు నాలుగువందల కోట్ల లీటర్లకు చేరింది. ప్రపంచంలో భారీగా పాల ఉత్పత్తి చేసి భారతదేశానికి ఖ్యాతి గడించింది. అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించినక్షీర విప్లవం వల్ల దేశంలో కోట్లాది మంది రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డారు. ఒకనాడు ఆయన ఉండటానికి చిన్న ఇల్లు కూడా ఇవ్వడానికి ఇష్టపడని గ్రామస్తులకు ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోయినా ఆ బాటలో పయనించే దిశగా పాలకులు చర్యలు చేపడితే అవసరం మేరకు పాల ఉత్పత్తి పెరిగి కల్తీ బెడద తగ్గిపోతుంది. ●

## ఒక్క మాట

# కొత్త శిఖరాలు తాకిన భారత్-బంగ్లా ఒప్పందాలు

ఐ.ప్రసాదరావు


సెప్టెంబర్ ఆరవ తేదీన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా భారత్ పర్యటనలో భాగంగా మనదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో జరిగిన సమావేశంలో ఇరుదేశాలకు ఉపయోగకరమైన అనేక విషయాల్లో కీలక ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా కుషియారా నీటి సరఫరా విషయంలో కీలక ఒప్పందం కుదిరింది. ఉమ్మడి దేశాల సరిహద్దుల వెంబడి 54నదులు ప్రవహిస్తున్నాయి. ఇటువంటి విషయాల్లో మరింత చర్చలుజరిగితే ఇరువైపులా ప్రజానీకానికి ప్రయోజనం ఉంటుంది.ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక సహకారం,వాణిజ్యం వంటి విషయాలు, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు చర్చలు జరిపారు.వీరి ఇరువురి చర్చలు ఫలవంతమై ముఖ్యంగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకొనుట ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉమ్మడి సరిహద్దులోని కుషియారా నది నీటి విషయంపై మన జలశక్తి మంత్రిత్వశాఖ, బంగ్లాదేశ్ జలమంత్రిత్వశాఖ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో సదరన అసోం ప్రజలకు, బంగ్లాదేశ్‌లోని షిల్‌హత్ ప్రజలకు ప్రయోజనం ఉంటుంది. బంగ్లాదేశ్ రైల్వే సిబ్బందికి శిక్షణ ఇచ్చుల, రైల్వే టెక్నాలజీలో సహకారం,భారత్‌లో ఉన్న బంగ్లాదేశ్ న్యాయ సిబ్బందికి శిక్షణ ఇచ్చుట. మన సి.యస్.ఐ.ఆర్ బంగ్లాదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రీయల్ రీసెర్చ్ మధ్య శాస్త్ర సాంకేతిక సహకారం అందించుకొనుట. అంతరిక్ష సాంకేతిక రంగంలో సహకారం, ప్రసార సహకారం, మన ప్రసార భారతి, బంగ్లాదేశ్ టెలివిజయన్ మధ్య అవగాహన ఒప్పందం, 1320మెగావాట్స్ మైత్రిథర్మల్ విద్యుత్ కేంద్రం ఆవిష్కరణ, రూప్సా వంతెన ప్రారంభం, 312 మిలియన్ల అమెరికన్ డాలర్లతో బిరోల్-రాధికాపూర్ మధ్య నిర్మించదలచిన ఖుల్నా దర్శన్ రైల్వేలైన్ లింక్ ప్రాజెక్టు మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొనుట ద్వారా భారత్-బంగ్లా ఒప్పందాలు నూతన శిఖరాలు తాకాయి. ఇంకా ఐ.టి రంగం, అణుఇంధన రంగం, విద్యుత్ ట్రాన్స్‌ఫర్మేషన్ లైన్లు వేయడం వంటి విషయాల్లో కూడా చర్చలు జరిపారు. వరదల నియంత్రణకు సంబంధించి భారత్ అనేక సూచనలు చేస్తుంది. ముఖ్యంగా ఉమ్మడి శత్రువు ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించారు. ఇక వ్యాపారపరం గామరెంతో అభివృద్ధి గతసంవత్సరం నుండి కొత్తపుంతలు తొక్కుతోంది. గత సంవత్సరం 2021లో 18 బిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇండియా ఇప్పటికే సుమారు 9.5బిలియన్ల అమెరికన్ డాలర్ల రుణం ఇచ్చింది. తీస్తా రివర్ సమస్య కూడా త్వరలోనే పరిష్కారం దొరుకుతుంది అని షేక్‌హసీనా ఆశాభావం వ్యక్తంచేశారు.1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన సైనికులు,క్షతగాత్రులైన కుటుంబ సభ్యులకు తన తండ్రి పేరున 'ముజుబ్ స్కాలర్షిప్‌లు' మంజూరు చేస్తాం అని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల మయన్మార్ నుంచి వస్తున్న రోహ్యాంగీలకు నివాసాలు ఏర్పాటు విషయంలో భారత్ సహాయం చేయాలని షేక్ హసీనా కోరారు. అదే సమయంలో మన ప్రధాని ఢాకాలో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని తెలిపారు. సరిహద్దు దేశాలు మధ్య సత్సంబంధాలే కీలకం అని గ్రహించాలి. ●

# తెలుగు సాహితీ దిగ్గజం విశ్వనాథ



రమాప్రసాద్ ఆదిభట్ల

సంప్రదాయానికి, సనాతన ధర్మానికి, సంస్కృతీ సమున్నతను ఆపాదిస్తూ సాహితీ విలువల ఆలంబనంతో సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన సాహితీ విరాణ్మూర్తి కీర్తిశేషులు కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ.'సుడులు తిరుగు వరద హోరు/ విశ్వనాథ కలం జోరు/ ఎడతెగక ఎగసిపారు/ అతనిలోని కవిత యేరు' అని అనడం ఏమాత్రం అతిశయోక్తికాదు. తెలుగు సాహిత్యం నిలిచి ఉన్నంత కాలం, తెలుగు భాష వెలుగులు జిలుగుతున్నంతకాలం, తెలుగు సాహితీ లతామతల్లి విరబూస్తున్నంతకాలం, తెలుగు సాహితీ సుగంధాలు విరాజిల్లుతున్నంత కాలం, నిలిచి ఉండే సాహితీ మేరునగ శిఖరం కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ. 20వ శతాబ్దంలో ఆంధ్ర సాహిత్యానికి ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యానికి పెద్దదిక్కు విశ్వనాథ సత్యనారాయణ. విశ్వనాథ సత్యనారాయణ గారిని 'దేశమంతా పట్టనంతటి మహాకవి' అంటారో సాహితీ విమర్శకుడు, 'విశ్వనాథ వారి రచనలన్నీ చదివి అర్థం చేసుకునేందుకు, ఓ జీవిత కాలం చాలదంటాడు మరొకాయన. ప్రముఖ సాహితీ విమర్శకులు జి.వి సుబ్రహ్మణ్యం 'ఆధునికాంధ్ర జగత్తులో విశ్వనాథ ఒక విరాణ్మూర్తి. వచన కవిత్వం వినా ఆయన చేపట్టని సాహితీ ప్రక్రియ లేదు'అంటారు. పద్యకావ్యాలు, గేయకావ్యాలు, నవల, నాటకం, చరిత్ర, చిన్న కథలు, విమర్శ, శతకాలు, వ్యంగ రచనలు, తాత్విక రహస్యాల రచనలు, సామాజికతత్వ రచనలు వగైరా అన్ని ప్రక్రియల్లో తమ ముద్ర చూపి సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన సాహితీ వశిష్టులు విశ్వనాథ సత్యనారాయణ. శతాధిక పుస్తకాలు రాసి తన ప్రత్యేకత చూపిన సాహితీ శ్రేష్టుడు విశ్వనాథ సత్యనారాయణ. పద్యం రాసినా, గేయం రచించినా, నాటకం రాసినా, చరిత్ర ఆధారిత రచనలు చేసినా, శతకాలు రచించినా, మహాకావ్యం విరచించినా తనదైన ఒక వ్యక్తిత్వం విశ్వనాథలో ప్రతిబింబిస్తుంది. శబ్దంలో, సమాసంలో, వాక్కులో, వాక్యంలో, భావనలో, భాషణంలో, భూషణంలో, వ్యక్తీకరణలో, విషయ ఘాడతలో, అభివ్యక్తీకరణలో, భావంలో, భావనలో, భాషలో, శైలిలో, శిల్పనా చాతుర్యంలో, నుడికారంలో,పదప్రయోగంలో, దర్శనంలో, విమర్శనంలో, ఓ విలక్షణత, ఓ ప్రత్యేకత విశ్వనాథలో కనిపిస్తుంది. ఈయనకు పాశ్చాత్య సాహిత్యం అంటే పడదని అనుకుంటారు కొందరు. షేక్స్పియర్, మిల్టన్, షెల్లీ రచనలంటే వల్లమాలిన అభిమానం విశ్వనాథకు. ఆసాంతం పరిశీలించేరు. పఠనాసక్తి పరిశీలనాసక్తి ఆంగ్ల గ్రంథాల మీద. రాసేవి సంస్కృత, ఆంధ్ర గ్రంథాలు. 'విష్ణుశర్మ, ఇంగ్లీష్ చదువులు' వ్యంగ విశ్లేషణా రచన, ఆంగ్ల వ్యాకరణం మీద విశ్వనాథకు ఉన్న పట్టును చెప్పకనే చెబుతుంది. విశ్వనాథ సత్యనారాయణగారి మార్గంఅబేధ్యమైనది. ఎవరికీ సాధ్యం కానంతటి దుర్భేద్యమైనది. విశ్వనాథ గారి గురువు చెళ్లపల్లి వెంటకశాస్త్రి గారు విశ్వనాథ వారి మార్గం గురించి 'విశ్వనాథ మార్గం నా మార్గం కాదు.నా తాత ముత్తాతలందే మార్గమూ కాదు.ఇంకేదో మార్గమనాలి. సామాన్యం దనరాదు. అని అంటారు.



విశ్వనాథ సత్యనారాయణ

'దూషణ భూషణ తిరస్కారాలు, తిట్లూ,దీవెనలు, స్తోత్రాలు,పొగడ్తలు, దారిద్ర్యం,ఐశ్వర్యం,కష్టాలు, వినోదం,విషాదం ఇలాంటి వాటికి అతీతుడు విశ్వనాథఅనంటారు చతుర్వేదుల లక్ష్మీనరసింహం. 1895 సెప్టెంబర్ పదిన కృష్ణా జిల్లా నందమూరులో పార్వతి, శోభనాద్రి దంపతులకు జన్మించారు. సాహిత్య ప్రపంచంలో కవిసామ్రాట్ అనే బిరుదు పొందిన ఏకైక వ్యక్తి విశ్వనాథ. ఈయన 1970లో పద్మభూషణ్ పురస్కారం పొందేరు. ఆంధ్ర విశ్వవిద్యాలయం 1964లో కళాప్రపూర్ణ పురస్కారం ప్రదానం చేసింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం డి.లిట్ పట్టా ఇచ్చి సత్కరించింది.1962లో 'విశ్వనాథ మధ్యాక్కరులు'కు కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. 1942 సంక్రాంతినాడు గుడివాడలో గజారోహణ సన్మానం పొందేరు. తపాలాశాఖ విశ్వనాథ వారి పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. విశ్వనాథ సత్యనారాయణగారు రాసిన 'శ్రీ మద్రామాయణ కల్పవృక్షం' కావ్యానికి1971లో జ్ఞానపీఠ్ అవార్డు పొందేరు.తెలుగులో మొదటి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ వారే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థానకవిగా నియమించి విశ్వనాథవారిని గౌరవించింది. ఈయన రాసిన ఇతర రచనల్లో వేయిపడగలు,ఏకవీర, కిన్నెరసాని పాటలు విశ్వనాథకు బాగా పేరు తెచ్చాయి.మాజీ ప్రధాని పి.వి నరసింహారావు సహస్రఫణ్, పేరిట వేయి పడగలు నవలను హిందీలోకి అనువదించేరు.'మా గురువుగారిలా (విశ్వనాథవారిలా) ఏ పనినైనా ఓ ఉపాసనలా' చేయాలంటారు స్వర్గీయ ఎన్టీఆర్. విశ్వనాథ బహుచమత్కార సంభాషణా చతురులు. చమక్కులు విసరడంలో అందెవేసిన చేయి.ఓ సందర్భంలో విశ్వనాథ వారికి జ్ఞానపీఠ్ అవార్డు వచ్చినందుకు నేను పొంగిపోవడం లేదు. నోబెల్ బహుమతి విశ్వనాథకు రానందుకు ఏడుస్తున్నాను అని శ్రీశ్రీ అన్నారు. దానికి సమాధానంగా నోబెల్ బహుమతి శ్రీశ్రీ కోసం రిజర్వ్ చేయబడింది అని విశ్వనాథ అనడం, విశ్వనాథ సందర్భ శుద్ధిని తెలియచేస్తుంది. అలాగే ఓ సభలో స్వర్గీయ ఎన్టీఆర్ నేనింతటి వాడిని అవడానికి మా గురువులు విశ్వనాథ వారే కారణం అని అంటే తర్వాత మాట్లాడిన విశ్వనాథ 'మా రామారావు ఎంతో వాడిని అయ్యేనని అంటున్నాడు.ఎంతటి వాడయ్యేడో నాకు తెలీదు. ఎంతో అయ్యేనని అంటున్నాడు కాబట్టి ఒప్పుకుందాం. అని చమత్కరించేరు. అదే సభలో ఘంటసాల గారి గురించి 'ఘంటసాలది అమర గానం అంటారు. నాకు భూ లోకగానమే తెలీదు.మరి అమరగానం గురించి నాకెలా తెలుస్తుంది? అని చమక్కు విసిరేరు.విశ్వనాథ ముక్కుసూటి మనిషి.మనసు నవ్యాతి నవ్య నవనీతం.జాతీయ భావం తీవ్రంగా ఉండేందుకు ఆరోగ్యకరమైన ప్రాంతీయభావం ఎంతోకొంత అవసరం. సాహిత్యం గానీ, శిల్పంకానీ జాతీయమై ఉండాలి. విజాతీయం కారాదు. అనేవారు విశ్వనాథ.తనలాంటి రసావతార ధిషణాహంకార సంభార దోహల బ్రహ్మీమయమూర్తి శిష్యుడు అయినాడనే కీర్తి,నన్నయకు,తిక్కనకు లేదని, ఆ కీర్తి తనగురువు చెళ్లపల్లి వారికే దక్కిందని, అన్యోపదేశంగా తనప్రతిభా విశేషాన్ని తానే చెప్పుకునే సంపూర్ణఆత్మవిశ్వాస మూర్తివిశ్వనాథ. అయితే ఆయనకున్న అహంకారానికి ఇది పరాకాష్ఠ అనేవారూ లేకపోలేదు. విశ్వనాథను సాంప్రదాయవాది, చాంధసుడనీ,గతకాలమే మేలు వచ్చుకాలము కంటెన్' అనేవాడనీ, సిద్ధాంతరీత్యా,విశ్వనాథ దృక్పథాన్ని తీవ్రంగా విమర్శించిన మహాకవి శ్రీశ్రీ కూడా తెలుగు సాహిత్యంలో విశ్వనాథ మహోన్నత స్థానాన్ని కీర్తించేరు.అనంతరంగా తన సాహితీ ప్రతిభను అద్వితీయ రీతిన ప్రదర్శించిన విశ్వనాథసత్యనారాయణ 1976 అక్టోబర్ 18 గుంటూరులో సాహితీ సాహితీమాత ఒడిలో సేదతీరేరు. ●

## ప్రజావాక్కు



### ల్యాండ్ లీజింగ్

ల్యాండ్ లీజింగ్ విధానాన్ని సవరించకపోతే రైల్వే భూముల్లో కార్గో టెర్మినల్స్ ఏర్పాటుపై కార్పొరేట్ సంస్థలు పెద్దగా ఆసక్తి చూపలేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం పి.యం గతిశక్తి యోజనకు నిధులు సమకూర్చుకునేందుకు రైల్వే వస్తువులను లీజ్‌కు ఇవ్వాలనే నిర్ణయం వెనుక కార్పొరేట్ శక్తుల కుట్ర దాగి ఉంది. ఈ పాలసీ ప్రకారం భూమిలీజు అద్దెను మార్కెట్ విలువలో ఆరుశాతంగానిర్ణయించారు.లీజుఐదుసంవత్సరాలకు మాత్రమే ఇవ్వబడింది.ప్రభుత్వంవారి డిమాండ్‌కు అంగీకరించింది. లీజు అద్దెను మార్కెట్‌విలువలో1.5శాతం తగ్గించింది. ఇది మునుపటి రేటులో నాలుగో వంతు. 2022 సెప్టెంబరు ఏడున ప్రకటించిన సవరించిన పాలసీ ప్రకారం లీజు వ్యవధి ఏడు రెట్లు పెరిగి35ఏళ్లకు పెరిగింది. వచ్చే ఐదేళ్లలో 300 కార్గోటెర్మినళ్లను అభివృద్ధిచేయనున్నట్లుప్రభుత్వం ప్రకటించింది.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### పోయేది నాయకులే పార్టీ కాదు

రాష్ట్రవిభజన జరిగాక చాలా మంది నాయకులు కాంగ్రెస్‌పార్టీని వీడిపోయారు.వీరిలోచాలామంది మాజీముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితులు. ఆయనకి వీరాభిమానులు. ఆయన ప్రచారం చేయడం వల్ల గెలిచిన వారు ఆయన ఇచ్చిన పదవులను అనుభవించిన వారు, ఇప్పుడు టి.ఆర్.ఎస్, బిజెపిల్లో చేరి ఆపార్టీ నాయకులకు గొడుగులు పడుతున్నారు. వారికి భజన బృందంలా తయారయ్యారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఉత్తరాది రాష్ట్రాలలోను కాంగ్రెస్ సీనియర్లు పార్టీని వీడిపోతున్నారు.అయితేపార్టీని వీడిపోతున్న ఈ నాయకులకి ఏమాత్రం జనాకర్షణ లేదు. సొంతంగా గెలిచే సత్తా అంతకన్నాలేదు.ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీల దయాదక్షిణ్యాలు వారిపై మెండుగా ఉండేవి. అందువల్లనే ఎమ్మెల్యేను, ఎంపి మంత్రులు కాగలిగారు. కాంగ్రెస్‌పార్టీ ఈ నాయకులకి పార్టీలోను ప్రభుత్వంలోను ఎంతో ప్రాధాన్యతను కల్పించింది. వీరికి ఎన్నో విధాలుగా ఉపయోగపడింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### గడప గడపకు వెళ్లి ప్రయోజనం ఏముంది?

గడపగడపకు వెళ్లనిమంత్రులు,ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.వాస్తవానికి వెళ్లివారిని ప్రజలు సమస్యల ఏకరువుతో ఉక్కిబిక్కిరి చేస్తున్నారు. అలా వెళ్లిన నేతలు సమాధానం చెప్పకలేక నీళ్ల నములుతున్నారు. అవే పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. మరల ముఖ్యమంత్రిగారు పత్రికలపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఏతావాతా వెళ్లినా ప్రభుత్వానికి చెడ్డపేరే వస్తుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ట్యూటర్లు లేక అవస్థలు

రాష్ట్రవ్యాప్తంగా వేలాది విద్యార్థులు వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ తరగతుల వసతి గృహాల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. విద్యార్థులు పాఠశాలల నుంచి వచ్చిన తర్వాత సాయంత్రం ప్రత్యేకంగా చదువుకుంటారు. ఈ సమయంలో విద్యార్థులకు వచ్చే సందేహాలను ట్యూటర్లు నివృత్తిచేస్తారు.సాధారణంగా విద్యార్థులు గణితం, భౌతికశాస్త్రం, ఆంగ్లంలో వెనుకబడి ఉంటారు.ఈసబ్జెక్టులపై పట్టు సాధించడానికి, నూరు శాతం ఉత్తీర్ణతకు ట్యూటర్లు ఉపయోగపడతారు. పాఠశాలలు ప్రారంభమై రెండునెలలు దాటినా ట్యూటర్ల నియామకం జరగలేదు. ఇందుకోసం వీరికి గౌరవ వేతనంగా నెలకు రూ.1500 చెల్లిస్తారు. ఈ మొత్తానికి ఎవరూ ముందుకు రావడంలేదు.ట్యూటర్ల గౌరవవేతనంపెంచినియామకాలు చేపట్టాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బీడు భూములుగా మారే ప్రమాదం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజధాని అమరావతి భూములు బీడు భూములుగా మారే అవకాశం ఉంది. రాజధాని రైతులు పొలాలను ప్రభుత్వానికి అప్పగించిఉద్యమాలను చేపడుతుంటే ప్రభుత్వం అభివృద్ధిని చేపట్టక పొలాలను గాలికి వదిలేయడంతో వేలాది ఎకరాల భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే నిర్మించినభవనాలు ఉపయోగంలో లేక అన్యాక్రాంతంగా ఉండే పొలాలు కంప చెట్లతో నిండిపోతున్నాయి. రైతులకు ప్రభుత్వం కౌలుచెల్లిస్తున్నారు. మరి పొలాల్లో ఎవరూ పండించకబీడు భూములను తలపిస్తున్న ఎవరూపట్టించుకోవడంలేదు. అసెంబ్లీ,హైకోర్టు తప్పనిర్మాణాలు జరగడం లేదు.

-డి.చాంద్‌భాషా, కర్నూలు

### సి.బి.ఐ. విచారణ కోరండి

కుటుంబసభ్యులపై అవినీతి ఆరోపణలు వస్తేముఖ్యమంత్రి గారు మంత్రివర్గ సమావేశం పెట్టి మంత్రులను ఎదురుదాడి చేయమనడం విచిత్రంగా ఉంది. వాస్తవానికి అలాంటి ఆరోపణలు వస్తే సి.బి.ఐ విచారణ కోరి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి. అదిరాజమార్గం.ఎదురుదాడి చేయడం వలన దోషులు నిర్దోషులు కాలేరు. అసలు మంత్రుల విశ్వసనీయత అంతంత మాత్రం. వారికి తమతమ శాఖలపై పట్టే లేదు. ఇకవారు చేసే ఎదురుదాడి సత్ఫలితాలు ఇవ్వకపోగాప్రజల్లో మరిన్ని అనుమానాలకు తావిస్తుంది. దివంగత రాజశేఖర్‌రెడ్డిగారయితే ఖచ్చితంగా సి.బి.ఐవిచారణ కోరేవారు. సి.బి.ఐ విచారణ తప్పనిసరి చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒక్కరోజులో కరోనా కేసులు 6080, మృతులు 18

## దేశంలో మొత్తం బాధితులు 4,44,82,149

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6080 కేసులు నమోదయ్యాయి. 18మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,82,149కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,06,972 మంది కోలుకోగా 47,056మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,121కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,08,442కి చేరగా,79,53,080 మంది వరకు కోలుకున్నారు.1,48,280మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,67,036కి చేరింది.అందులో 66,85,335 మంది కోలుకున్నారు.70,898మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,56,919కి చేరింది.అందులో 40,12,333మంది కోలుకున్నారు.40,256మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,72,366కి చేరింది. అందులో 35,29,404 మంది కోలుకున్నారు. 38,038మంది మరణించారు.

## పశ్చిమబెంగాల్‌లో ఇద్దరు యువకుల హత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు: 14 రోజుల పోలీసు కస్టడీ

**కోల్‌కతా, సెప్టెంబరు 9:** ఇద్దరు యువకులను అపహరించి హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు సత్యేంద్రచౌదరిని బాగు ఆయిటి వద్ద పశ్చిమబెంగాల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడు హౌరా రైల్వేస్టేషన్ సమీపంలో ఉండగా పోలీసులు అరెస్టు చేసి సిటీ కోర్టులో హాజరుపరచగా 14 రోజులపాటు పోలీసు కస్టడీకి రిమాండ్ విధించింది. ఇంతకాలం నిందితుడు రాత్రి వేళల్లో రద్దీగా ఉండే హౌరా స్టేషన్‌లోనే ఉంటూ పోలీసులకు మస్కా కొట్టాడు. ఇద్దరు యువకులన్ని కిడ్నాప్ చేసి హత్య చేస్తే ప్రధాన నిందితుడిని పట్టుకోవడంతో ఇంతకాలం పోలీసులు చేస్తున్నారంటూ వారి తీరుపై జనంలో ఆగ్రహం రేకెత్తింది. అంతేకాకుండా ఈ కేసులో పోలీసుల వైఖరిని తప్పుపడుతూ పోలీసుస్టేషన్ ఇన్‌చార్జి అధికారితోపాటు దర్యాప్తు అధికారిని సస్పెండ్ చేయడమే కాకుండా ఈ హత్య కేసు బాధ్యతలను సిఐడి విభాగానికి అప్పగించారు. గత నెల 22న అతనుడే, అభిషేక్ నస్కర్ అనే ఇద్దరు అదృశ్యం కాగా అదే నెల 24న బాగుఆయిటి పోలీసుస్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయింది. ఇద్దరు యువకులు అదృశ్యమైన కేసు నమోదైన తర్వాత కొద్ది రోజులకు రెండు మృతదేహాలను పోలీసులు చేసుకున్నారు. అయితే ఈ నెల 5న ఆ మృతదేహాలను తప్పిపోయిన ఆ ఇద్దరు యువకులవేనని నిర్ధారించిన పోలీసులు మృతుల కుటుంబాలకు తెలియజేశారు. ఆ ఇద్దరు యువకుల మృతదేహాలను ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసీర్హత్‌లోని ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. కాగా, విషయం బయటకు పొక్కగానే పోలీసుల అలసత్వం తీరుపై, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ప్రతిపక్షాలు విరుచుకుపడ్డాయి. ఇదిలా ఉండగా యువకుల హత్య కేసులో పోలీసుల తీరుపైన ముఖ్యమంత్రి మమతాబెనర్జీ అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ కేసులో ప్రధాన నిందితుడిని వారం రోజుల్లో అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఇదిలా ఉండగా ఈ హత్యకేసులో మరో ముగ్గురు నిందితులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడిని కఠినంగా శిక్షించాలని మృతుల కుటుంబాల వారు డిమాండ్ చేశారు.

## ఉధృతి తగ్గని కరోనా..రోజురోజుకూ లక్షల్లోనే కేసులు ప్రపంచదేశాల్లో 61.27 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు, 65.13 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, సెప్టెంబరు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. గడచిన 24 గంటల్లో 3.22 లక్షలమంది కరోనాబారినపడ్డారు. ప్రతి పదిలక్షల జనాభాలో 78,613 మందికి వైరస్‌సోకుతుంటే 835.5గురు చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో శుక్రవారం నాటికి మొత్తం 61.27 కోట్లమందికికరోనాసోకి వారిలో 65.13 లక్షలమంది చనిపోయారు. మరో 41,923 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 59.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.55 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.30 కోట్లమందికి కరోనాసోకి 19.08 లక్షలమంది చనిపోయారు. మరో 9067 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.71కోట్లకుపైగా నమోదుకాగా మరో 4కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.28 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 10.90 కోట్లకుపైగా నమోదుకాగామరో 44.73 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.60 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.72 లక్షలమంది చనిపోయారు.మరో 12.116 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 17.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 58.76లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.38 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 13.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంటే రికవరీలు 6.18కోట్లకుపైగా ఉన్నాయి. మరో 6.07 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా కరోనా బాధితులుఉంటేవారిలో 2,57,460 మంది చనిపోయారు. రికవరీలు 1.19కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.15,970 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో పోరాడుతున్నారు. ఇక 19దీవుల్లో దేశాల పరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో ఇప్పటివరకు ఈ19,961 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,65,172 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికలు అందాయి.

## జర్నలిస్టు సిద్దిఖ్ కప్పన్‌కు బెయిల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఉత్తరప్రదేశ్‌లోని హథ్రస్‌లో 2020లో సామూహిక అత్యాచారానికి గురై మృతి చెందిన దళిత యువతి ఉదంతాన్ని కవర్ చేసేందుకు వెళ్తూ అరెస్టయిన కేరళ పాత్రికేయుడు సిద్దిఖ్ కప్పన్‌కు ఎట్టకేలకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. అతడికి బెయిల్ మంజూరు చేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. కప్పన్‌ను మూడు రోజుల్లోపు ట్రయల్ కోర్టులో హాజరుపరిచి, బెయిల్‌పై విడుదల చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. అయితే బెయిల్‌పై విడుదలైన తర్వాత కప్పన్ ఆరువారాల పాటు ఢిల్లీలోనే ఉండాలని తెలిపింది. తన పాస్‌పోర్ట్‌ను పోలీసులకు అప్పగించాలని, ప్రతి సోమ వారం పోలీసు స్టేషన్‌లో రిపోర్టు చేయాలని జర్నలిస్టును ఆదేశించింది. 2020 సెప్టెంబరు 14న హథ్రస్‌లో ఓ దళిత యువతిపై ఆ గ్రామానికి చెందిన నలుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమె ఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. అయితే ఈ ఘటన తర్వాత అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. బాధితురాలి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చిన పోలీసులు అర్థరాత్రి హడావుడిగా దహనసంస్కారాలు చేయడంతో వివాదాస్పదంగా మారింది. తమ ప్రమేయం లేకుండానే ఆమెకు అంత్యక్రియలు చేశారని, కడసారి చూపు కూడా దక్కలేదని బాధితురాలి తల్లిదండ్రులు వాపోయారు. దీంతో ఈ ఘటనపై పరిశోధనాత్మక కథనాన్ని కవర్ చేసేందుకు కేరళకు చెందిన సిద్దిఖ్ కప్పన్ హథ్రస్ బయల్దేరగా, మార్గమధ్యంలో యుపి పోలీసులు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిషేధ చట్టం కింద అరెస్టు చేశారు. దీంతో ఆయన బెయిల్ కోసం అలహాబాద్ హై కోర్టు లఖ్‌నవూ ధర్మాసనానికి అప్పీలు చేసుకున్నారు.

# మాజీ సిఎంలు, ఇద్దరు కేంద్రమంత్రులకు పార్టీ బాధ్యతలు

## దేశంలో 15 రాష్ట్రాలకు బిజెపి ఇన్‌ఛార్జిల నియామకం



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** దేశంలో రానున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకుగాను పార్టీపరమైనకసరత్తులు ఇప్పటినుంచే బిజెపి ప్రారంభించింది. గతంలోముఖ్యమంత్రులుగా తప్పించిన వారిని కొన్ని రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిలుగా నియమించింది. వీరిలో గుజరాత్ మాజీ సిఎం విజయ్‌భాయ్ రూపాని, త్రిపుర సిఎం బిప్లబ్‌కుమార్‌దేబ్‌లు ఉన్నారు. అలాగే మాజీ కేంద్ర మంత్రులు ప్రకాష్‌జవ్‌డేకర్, మహేశ్‌శర్మలకు కూడా కొన్ని రాష్ట్రాలను కేటాయించింది. హైకమాండ్‌కు సన్నిహితంగా ఉన్న సీనియర్ నేతలు, పార్టీపై మంచి అవగాహన ఉన్న అనుభవజ్ఞులకు రాష్ట్రాల ఇన్‌ఛార్జిల బాధ్యతలు అప్పగించిన భారతీయ జనతాపార్టీ దేశంలోని పలు రాష్ట్రాలు, మూడు కేంద్ర నియమించింది. తెలంగాణ బిజెపి ఇన్చార్జిగా తరుణ్‌చుగ్ తోపాటు సహ ఇన్‌చ్చార్జిగా అరవింద్‌మీనన్‌ను నియమించారు. మరో ఏడాదిన్నరలో లోక్‌సభ ఎన్నికలు రానుండటం ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకుని బిజెపి హైకమాండ్ పార్టీ ఇన్‌ఛార్జిల నియామకం చేపట్టింది. అంతేకాకుండా కొందరు నేతలకు ఒకటికంటే ఎక్కువ రాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతాల బాధ్యతలు అప్పగించింది. గుజరాత్ మాజీ సిఎం విజయ్‌రూపానీకి పంజాబ్, చండీగడ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలవారీగా చూస్తే బీహార్‌కు వినోద్ తావ్‌డే, హరీశ్ ద్వివేది, ఛత్తీస్‌ఘడ్ ఓం మాథుర్, నితిన్ నబీన్, దయ్యూడామన్ మరియు దాద్రానాగర్ హవేలి వినోద్‌సోంకర్, హర్యానా బిప్లబ్‌కుమార్‌దేబ్, కేరళకు ప్రకాష్ జవ్‌డేకర్, డాక్టర్ రాధామోహన్ అగర్వాల్, లక్షద్వీప్‌కు డాక్టర్ రాధామోహన్ అగర్వాల్‌లను నియమించిన బిజెపి మరికొన్ని రాష్ట్రాలకు కూడా ఇన్‌ఛార్జిలను నియమించింది. మధ్యప్రదేశ్‌కు పి.మురళీధర్‌రావు,పంకజా ముండే, డాక్టర్ రామ్ శంకర్ కథేరియా,జర్ఖాండ్‌కు లక్ష్మీకాంత్ బాజ్‌పాయి, పంజాబ్‌కు విజయ్‌భాయ్ రూపానీ, డాక్టర్ నరేందర్‌సింగ్ రైనా, చండీఘర్‌కు విజయ్‌భాయ్ రూపానీ, రాజస్థాన్‌కు అరుణ్‌సింగ్, విజయరహత్కార్, త్రిపురకు డాక్టర్ మహేశ్‌శర్మ, పశ్చిమబెంగాల్‌కు మంగళ్‌పాండే, అమిత్ మాలవ్యా, సుశ్రీ ఆశాలక్రా, ఈశాన్య రాష్ట్రాలకు డాక్టర్ సంబిత్‌పాత్రా సమన్వయకర్తగా ఉంటారు. రుతు రాజ్‌సిన్హా సంయుక్త సమన్వయకర్తగా వ్యవహరిస్తారని పార్టీ కేంద్ర కమిటీ అధ్యక్షుడు జెపినడ్డా ఆదేశాలు జారీచేసారు.



# బ్రిటన్ రాజుగా ఛార్లెస్

**లండన్, సెప్టెంబరు 9:** క్వీన్ ఎలిజబెత్ 2 మరణంతో 70 ఏళ్ల సుదీర్ఘపాలన ముగిసింది. దీంతో బ్రిటన్ శోకసంద్రంలో మునిగిపోయింది. ఆమె వారసుడిగా కుమారుడు ప్రిన్స్ చార్లెస్ 111 బాధ్య తలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యం లో రాజుగా జాతినుద్దేశించి తొలి ప్రసంగం చేయనున్నారు. ముందుగానే ప్రసంగాన్ని రికార్డ్ చేసి విడుదల చేస్తారు. అయితే దీనికి సంబంధించి వివరాలను ప్యాలెస్ విడుదల చేయలేదు. రాజుగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రధాని లిజ్ ట్రస్‌తో మొదటి సమావేశం నిర్వహిస్తారని భావిస్తున్నారు. ఎలిజబెత్ మరణానికి రెండు రోజుల ముందే ట్రస్ ప్రధానిగా నియమితులైన విషయం తెలిసిందే. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ట్రస్‌ను రాణి ప్రధానిగా నియమించారు. అనంతరం క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియల కోసం విస్తృతమైన ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో చర్చించనున్నారు. రాజ కుటుంబం సంతాప కాలవ్యవధిని నిర్ణయిస్తారు. ఇది ఒక నెలపాటు ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే యూకె ప్రభుత్వం 10 రోజుల అధికారిక సంతాపదినాలను ప్రకటించింది. క్వీన్ ఎలిజబెత్ 2 తర్వాత ఆమె మొదటి కుమారుడు ప్రిన్స్ చార్లెస్ ప్రొటోకాల్ ప్రకారం కింగ్ అయ్యారు. ప్రిన్స్ చార్లెస్ బ్రిటన్ కింగ్ అయినప్పుడు, ఆయన భార్య కెమిల్లా క్వీన్ కన్సార్ట్ అవుతుందని ఈ ఏడాది ప్రారంభంలో క్వీన్ ఎలిజబెత్ 2 ప్రకటించారు. కింగ్ భార్యను క్వీన్ కన్సార్ట్‌గా పేర్కొంటారు. ప్రిన్స్ చార్లెస్ కింగ్ అవడంతో కోహినూర్ వజ్రం ఉన్న కిరీటాన్ని క్వీన్ కన్సార్ట్‌గా కెమిల్లా అందుకుంటుంది.

# 19న ఎలిజబెత్‌రాణి అంత్యక్రియలు



**లండన్, సెప్టెంబరు 9:** బ్రిటన్ మహారాణి క్వీన్ ఎలిజబెత్2 అంత్యక్రియలను ఈనెల 19న లండన్‌లో నిర్వహించనున్నట్లు బ్రిటన్ అధికారవర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా రాణిగా కొనసాగిన ఆమెకు అత్యంత ఘనంగా తుదివీడ్కోలు పలికేందుకు బ్రిటన్‌ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్‌అబ్బేలో ఎలిజబెత్ అంత్యక్రియలునిర్వహించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారవర్గాలు పలు వివరాలుసైతం వెల్లడించాయి. రాణి భౌతికకాయం ఉంచిన పేటికను రాచకుటుంబ సభ్యులు వెంటరాగా వెస్ట్‌మినిస్టర్ అబ్బేకు తరలించారు. అక్కడ అంతా రెండునిమిషాలు మౌనం పాటించి తర్వాత పేటికను విండ్సం

### వెస్ట్‌మినిస్టర్ అబేలో తుది క్రతువు

### కింగ్‌ఛార్లెస్-3గా ప్రిన్స్ ఛార్లెస్ బాధ్యతలు

కోటకు తీసుకెళతారు. అందులోని సెయింట్ జార్జి చాపెల్(చర్చ్)కు తరలించి క్రైస్తవ సాంప్రదాయాలప్రకారం అంత్యక్రియల క్రతువును పూర్తిచేస్తారు. చివరిగా కింగ్‌జార్జ్4 మెమోరియల్‌చాపెల్‌లో ఎలిజబెత్‌భర్త ప్రిన్స్ ఫిలిప్ సమాధి పక్కనే ఆమె శవపేటికను సమాధి చేస్తారు. బకింగ్‌హామ్‌ప్యాలెస్ ఇప్పటికే పదిరోజులపాటు జాతీయ పతాకాన్ని అవనతంచేసి సంతాపదినాలను ప్రకటించింది. ఆమె నలుగురు సంతానం ప్రిన్స్ ఛార్లెస్, ప్రిన్స్ఆఫ్ వేల్స్‌లతోపాటు ఇతర కుటుంబసభ్యులు హాజరవుతారు. కింగ్‌ఛార్లెస్3గా ఇపుడు చక్రవర్తి బాధ్యతలను స్వీకరిస్తారు. ఇదిలా ఉంటే ఛార్లెస్ చక్రవర్తిగా బాధ్యతలుస్వీకరించేందుకు సిద్ధం అవుతున్నారు. బకింగ్‌హామ్‌ప్యాలెస్ ఇప్పటికిప్పుడు ప్రకటించకపోయినా కింగ్‌ఛార్లెస్3గా ఆయన బాధ్యతలు చేపడతారు. బ్రిటన్ పార్లమెంటు స్పీకర్ లిండ్సే హోయిల్ ఎలిజబెత్‌రాణికి నివాళులర్పించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అధికారికంగా ప్రకటించేంతవరకూ ముందు ఛార్లెస్ సేయింట్‌జేమ్స్ ప్యాలెస్‌లో ప్రత్యేక మండలి సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశంలోనే ఛార్లెస్‌ను కింగ్ ఛార్లెస్3గా ప్రకటిస్తారు. ఛార్లెస్ ఆయన సతీమణి కేమిల్లా ఇరువురూ కూడా ఎలిజబెత్‌రాణి అస్వస్థతకు లోనయినప్పటినుంచి బల్మోరల్ ఎస్టేట్‌లో ఆమెవద్దనే ఉంటున్నారు. ఎలిజబెత్ రాణి కుమార్తె ప్రిన్సెస్ ఆన్నే కూడా బల్మోరల్ క్యాజిల్‌కు వచ్చారు. ఇతర కుటుంబసభ్యులు కూడా ఆమెవద్దకు వచ్చినావారికి ఆమె చివరి చూపు దక్కలేదు. ఎలిజబెత్‌రాణి మరణానికి సంతాపసూచకంగా 96 తుపాకుల గౌరవవందనం చేస్తుంది. ఆమెజీవితంలో ప్రతి ఒక్క సంవత్సరానికి ఒకటిచొప్పున 96 సార్లు తుపాకులు పేలుస్తారు. లండన్ టవర్‌వద్ద ఉన్న హైడ్‌పార్క్‌కలో ఈ గన్‌సెల్యూట్ జరుగుతుంది. స్కాట్‌ల్యాండ్‌లోని ఎడిన్‌బరో ప్యాలెస్, ఉత్తర ఐర్లాండ్‌లోని హిల్స్‌బరో క్యాజిల్, వేల్స్‌లోని కార్డిఫ్ కేజిల్, జిబ్రాల్టర్‌లోని ఛానెల్ ఐలాండ్స్ లోకూడా ఈ 96 తుపాకుల గౌరవ వందనం జరుగుతుందని బకింగ్‌హామ్ ప్యాలెస్ ప్రకటించింది.

# సుదీర్ఘ విరామం తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్‌తో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ భేటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఢిల్లీ ప్రభుత్వంలో ఎక్సైజ్‌కొత్తపాలసీ విధానంపై సిబిఐ కేసులు నమోదుచేసిన తర్వాత మొట్టమొదటిసారిగా లెఫ్టినెంట్‌గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనాను ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ కలుసుకున్నారు. శుక్రవారం యధావిధిగా ఇరువురూ భేటీ అయ్యారు. గడచిన మూడు శుక్ర వారాలుగా వీరిరువురూ కూడా కలుసుకోలేదు. కేజ్రీవాల్ డిప్యూటి మనీష్ సిసోడియాపై సిబిఐ దాడులు నిర్వహించిన తర్వాత మొట్టమొదటిసారి వీరిరువురు కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది. గత ఆగస్టు 12వ తేదీ మాత్రమే వీరిరువరూ భేటీ అయ్యారు. ఆగస్టు 19వ తేదీ కలుసుకోలేదు. అదేరోజు సిబిఐ సిసోడియా ఇంటిపై దాడులునిర్వహించింది. మద్యం విదానంలో అవినీతి జరిగిందని, లోపాలు చోటుచేసుకున్నాయంటూ సిబిఐకి గవర్నర్ సిఫారసుచేయడంతో వెనువెంటనే సోదాలు దాడులుప్రారంభం అయ్యాయి. సక్సేనా గత జులైలోనే ఈ దర్యాప్తునకు సిఫారసుచేసారు. ఆప్‌మాత్రం ఇదంతా ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి ప్రభుత్వంచేస్తున్న కుట్రలేనని, లెఫ్టినెంట్‌గవర్నర్‌ద్వారా తమపై దాడులకు పూనుకుంటున్నదని పేర్కొంది. ఆతర్వాత శుక్రవారం ఆగస్టు 26వ తేదీ ఆప్‌నేత కేజ్రీవాల్ గుజరాత్‌లోఉన్నారు. ఎన్నికలప్రచారంకోసం వెళ్లారు. ఆ తర్వాతశుక్రవారం సెప్టెంబరు రెండోతేదీ ఎలాంటి సమావేశాలుజరగలేదు. ఇక ఈ శుక్రవారం జరిగిన సమావేశం కేవలంపాలనా వ్యవహారాలకు సంబంధించిది మాత్రమేనని, అజెండాను మీడియాకు పంపించనవసరంలేదని భావించారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్‌ను పరిశుభ్రనగరంగా ఉంచాలని కోరానని, ఎంసిడి ప్రస్తుతం బిజెపి పరిధిలో ఉందని ఆయన గుర్తుచేసారు. అయితే లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం మాత్రం ఈ సమావేశంపై ఎలాంటిప్రకటన విడుదలచేయలేదు. గతంలో జరిగిందంతా దురదృష్టకరమని, పరిస్థితులు మెరుగుపడతాయనే భావిస్తున్నట్లు తెలిపారు. గతంలో గవర్నర్‌తోభేటీ కాకపోవడానికి కారణాలు వివరిస్తూ తాను ఢిల్లీలో లేకపోవడంవల్లనే అలా జరిగిందని, శుక్రవారం ఇద్దరిమధ్య సుహృద్భావ వాతావరణంలో సమావేశం జరిగిందన్నారు.

# కాంగ్రెస్ క్షిపణిప్రయోగిస్తే నేను తుపాకీతోనే జవాబిచ్చా

## కేంద్ర మాజీ మంత్రి గులామ్‌నబీ ఆజాద్



**భదేర్వాహ్(జమ్ముకాశ్మీర్), సెప్టెంబరు 9:** కాంగ్రెస్ పార్టీ తనపై క్షిపణిని ప్రయోగిస్తే తాను కేవలం 303 తుపాకీతో సమాధానం చెప్పానని, పార్టీ ప్రయోగించిన క్షిపణులన్నీ నిర్వీర్యం అయ్యాయని కేంద్ర మాజీ మంత్రి సీనియర్ మాజీ నేత గులాంనబీ ఆజాద్ పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లోని భదేర్వాహ్‌లో ఒక బహిరంగ సభలోప్రసంగించిన ఆజాద్ 50ఏళ్లపాటు కొనసాగిన తనపై పార్టీ క్షిపణులు ప్రయోగించిందని, అయితే తాను మాత్రం కేవలం 303 తుపాకీతోనే సమాధానం చెప్పానన్నారు. అదే తాను ఒక ఖండాంతర క్షిపణిని ప్రయోగిస్తే పార్టీ మొత్తం కనుమరుగవుతుందని స్పష్టంచేసారు. అయితే దివంగత ప్రధానమంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలపై ఎలాంటివ్యాఖ్యలు చేయడానికి ఆయన మనసు అంగీకరించలేదు. 52 ఏళ్లపాటు పార్టీలో సభ్యుడిగా కొనసాగానని, రాజీవ్‌గాంధీని తన సోదరుడిగానను, ఇందిరాగాంధీని తన మాతృ సమానురాలిగా భావించానన్నారు. వారిపై పదప్రయోగం చేయడానికి తనకు మాటలు రావని కూడా ఆజాద్ స్పష్టం చేసారు. అంతకుముందువారంలోనే జమ్ములో నిర్వహించిన మొట్టమొదటిర్యాలీలో తాను ఒక ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించి ప్రజలే తన పార్టీపేరును నిర్ణయిస్తారని కూడా వెల్లడించారు. పార్టీపేరు,పతాకాన్ని ప్రజలే నిర్ణయిస్తారన్నారు. అయితే తాను ఒక హిందూస్థానీ పేరును పార్టీకి సూచిస్తానని, దీనివల్లప్రతి ఒక్కరు అర్థంచేసుకోగలుగుతారన్నారు. జమ్ముకాశ్మీర్‌ముఖ్యమంత్రిగా ఆజాద్ 2005నుంచి 2008 వరకూ కొనసాగారు. గత ఆగస్టు 26వ తేదీ పార్టీకి రాజీనామా చేస్తూ రాసిన లేఖలో ప్రత్యేకించి రాహుల్‌గాంధీపై ధ్వజమెత్తారు. పార్టీ అధ్యక్షురాలిగా సోనియా గాంధీ నామమాత్రమేనని చక్కబెట్టేది అంతా రాహుల్ గాంధీ ఆయన కోటరీయేనని ధ్వజమెత్తారు. ఒక దశలో ఆయన సెక్యూరిటీ గార్డులు, వ్యక్తిగత సహాయకులు కూడా నిర్ణయాలు ప్రకటించేవారని అది కాంగ్రెస్‌పార్టీ నేటి దుస్థితి అని దుయ్యబట్టారు.

# అణ్వాయుధ ప్రయోగంపై తేల్చేసిన కిమ్‌జాంగ్: జో బైడెన్‌కు వార్నింగ్!



**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 9:** ఆధునిక నియంతగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఉత్తర కొరియా అధినేత కిమ్‌జొంగ్ ఉన్, న్యూక్లియర్ వెపన్స్ మీద స్పందించారు. తరచూ బాలిస్టిక్స్ మిస్సైళ్లను ప్రయోగిస్తూ, పొరుగునే ఉన్న దక్షిణ కొరియా, జపాన్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న ఆయన ఈసారి అగ్రరాజ్యం అమెరికాకు హెచ్చరికలు జారీచేశారు. యుద్ధ భయాలు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా వంటి శక్తివంతమైన దేశాన్ని ఎదుర్కొనడానికి అణ్వాయుధాలను సమకూర్చుకుంటున్నామని స్పష్టం చేశారు. అణ్వాయుధ సంపత్తిని సమకూర్చుకోవడంలో కిమ్ జొంగ్ ఉన్న తన దుందుడుకు వైఖరిని కొనసాగిస్తోన్నారు. దేశ ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోయినప్పటికీ, మొండిపట్టును వీడట్లేదు. న్యూక్లియర్ వెపన్స్‌ను ఎప్పటికప్పుడు బలోపేతం చేసుకుంటోన్నారు. అత్యంత ప్రమాదకరమైన అణ్వాయుధాలతో సరికొత్త ప్రయోగాలను చేస్తోన్నారు. అణ్వస్త్రాల ప్రయోగంపై అమెరికాతో ఒప్పందాన్ని కుదుర్చుకున్న ప్పటికీ, దాన్ని లెక్కచేయట్లేదు. ఉత్తర కొరియా చేపట్టిన అణ్వస్త్రాల పరీక్షలపై ఆ దేశంతో చర్చించడానికి అమెరికా ఇప్పటికే సన్నద్ధమైన విషయం విదితమే. దక్షిణ కొరియాలో అమెరికా రాయబారిగా పనిచేసి, పదవీ విరమణ చేసిన సుంగ్ కిమ్‌ను దూతగా అపాయింట్ చేసింది అమెరికా. ఉత్తర కొరియా ప్రభుత్వ పెద్దలతో చర్చించడానికి ఆయనను రాయబారిగా నియమించింది. ఆ తర్వాత కూడా ఉత్తర కొరియా ఈ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాలను ఫుల్‌స్టాప్ పెట్టలేదు. పైగా దక్షిణ కొరియా సముద్ర జలాలను లక్ష్యంగా చేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అణ్వస్త్రాల ప్రయోగాలు, ఆయుధ సంపత్తిని సమకూర్చుకోవడంపై ఇది వరకు అమెరికా- ఉత్తరకొరియా మధ్యచర్చలు సాగాయి. దీనిపై 2018లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కిమ్‌జొంగ్ ఉన్ స్వయంగా ఈ చర్చల్లో పాల్గొన్నారు. కొన్ని కీలక విషయాల్లో ఏకాభి ప్రాయం కుదురకపోవడంతో చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఆ తర్వాత అమెరికా కొన్ని ఆంక్షలను విధించి ఉత్తరకొరియాపై. వాటిని పరిగణనలోకి తీసుకోవట్లేదు కిమ్‌జొంగ్. తన ఆయుధ సంపత్తిని పెంచుకుంటూనే ఉన్నారు. న్యూక్లియర్ వెపన్స్‌కు ప్రాధాన్యత ఇస్తోన్నారు. ఈ పరిణామాల మధ్య కిమ్ జొంగ్ ఉన్ తాజాగా మౌనాన్ని వీడారు. తమ దేశాన్ని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా అవసరమైన అణ్వస్త్రాలను ప్రయోగించడానికి ఏ మాత్రం వెనుకాడబోమని తేల్చి చెప్పారు. దీనికి అవసరమైన బిల్లును ఆ దేశ పార్లమెంట్ ఆమోదించింది. యుద్ధం రావడ మంటూ జరిగితే, ఆటోమేటిక్‌గా న్యూక్లియర్స్ వెపన్స్‌ను ప్రయోగించేలా ఈ తీర్మానాన్ని రూపొం దింది ఉత్తర కొరియా ప్రభుత్వం. పార్లమెంట్ ఆమోదం తీసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది.



# బెంగళూరులో వరదల బీభత్సం

**బెంగళూరు, సెప్టెంబరు 9:** బెంగళూరులో వరుసగా నాలుగో రోజు కూడా కుండపోత వర్షాలు కురుస్తుండడంతో వాగులు, నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వరదలు సాధారణ జనజీవనాన్ని ప్రభావితంచేస్తూ ప్రాణాలకు, ఆస్తులకు నష్టం కలిగిస్తున్నాయి. మరోవైపు ఆకాశం మేఘావృతమై ఉంది. దీంతో మళ్లీ భారీ వర్షం కురుస్తుందేమో అనే ఆందోళనతో బెంగళూరు వాసులున్నారు. కొన్ని గంటల నుంచి వర్షం కొంత విరామం ఇచ్చింది. దీంతో నగర ప్రజలు సాధారణ స్థితికి అలవాటు పడడానికి సిద్ధపడుతున్నారు. వరద ప్రాంతాలలో నీటి మట్టం నెమ్మదిగా తగ్గుతుంది. దీంతో వరద ముంపునకు గురైన ప్రాంతాలు, అపార్ట్‌మెంట్ల నివాసితులు తమ ఇళ్లు, నేలమాళిగల్లోని చేరుకున్న నీటికి బయటకు పంపించడానికి, బురదను తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. నగరంలోని చాలా ప్రాంతాల్లో రోడ్లపై నీటి ఎద్దడి చాలా స్పష్టంగా ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాలు ఇప్పటికీ రోడ్లపైనే నీరు ఉండడంతో వాహనాల రాకపోకలకు కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బాధితులు చెప్పారు.వరదతాకిడికి గురైన ప్రాంతాలు అపార్ట్‌మెంట్‌ల నివాసితులు, బంధువులు లేదా స్నేహితుల స్థలాలు లేదా హోటళ్లు వంటి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిన వారు నష్టాన్ని అంచనా వేయడానికి తమ ఇంటిని శుభ్రపరచుకోవడానికి తిరిగి తమ ఇళ్లకు చేరుకుంటున్నారు. వరదల వంటి పరిస్థితుల మధ్య,ఎప్సిలాన్‌లోని ఉన్నతస్థాయి పరిసరాల్లోని తన విల్లా గది లో ఒకవ్యక్తి ఈత కొడుతున్న వీడియో సోషల్ మీడియాలోచక్కర్లు కొడుతోంది.

# చివరి నిమిషంలో హోటల్ కూల్చివేతపై సుప్రీం ఆదేశాలు



**పనాజీ, సెప్టెంబరు 9:** బిజెపి నాయకురాలు, నటి సోనాలీ ఫోగాట్ మరణం తర్వాత గోవాలోని కర్లీ హోటల్ అందరి దృష్టిలో పడింది. తాజాగా ఇప్పుడు దాని కూల్చివేతను సుప్రీంకోర్టు నిలిపివేసింది. కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నిర్ణయం వెలుపడే వరకూ ఆ రెస్టారెంట్‌ను మూసి ఉంచాలని ఆదేశించింది. గోవాలోని అంజునా బీచ్‌లో ఈ కర్లీ రెస్టారెంట్ ఉంది. దీని నిర్మాణంలో యాజమాన్యం కోస్టల్ జోన్ రెగ్యులేషన్ నిబంధలను ఉల్లంఘించింది. దాంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) నుంచి అనుమతి లభించలేదు. అలాగే దీని కూల్చివేతకు గోవా కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఇదివరకు ఇచ్చిన తీర్పును ఎన్‌జిటి గురువారం సమర్థించింది. ఈ నేపథ్యంలో దాని కూల్చివేతకు ప్రభుత్వం శుక్రవారం నుంచి భారీ ఎత్తున సిబ్బందిని మోహరించింది. బుల్డోజర్లు కూడా దర్శనమిచ్చాయి. అయితే కూల్చివేత జరుగుతున్నప్పుడే దానిని నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణ సెప్టెంబర్ 16న జరగనుంది. సోనాలీ ఫోగాట్ మృతి పలు అనుమానాలకు తావిచ్చింది. కొత్త కోణాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె మరణానికి ముందు ఈ రెస్టారెంట్‌లోని పార్టీలో పాల్గొన్నారని, అక్కడే ఆమెకు డ్రగ్స్ ఇచ్చారని పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో అరెస్టయిన వారిలో రెస్టారెంట్ యజమాని ఎడ్విన్ నన్స్ కూడా ఉన్నారు. తర్వాత ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు.

# ఎలిజబెత్ 2 అస్తమయంతో మారనున్న జాతీయ గీతం!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఏడు దశాబ్దాల పాటు యుకెను పాలించిన రాణి ఎలిజబెత్ 2 తుదిశ్వాస విడిచారు. దీంతో ఆమె పెద్ద కుమారుడు ఛార్లెస్ బ్రిటన్ నూతన రాజుగా బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే రాణి ఎలిజబెత్ మరణంతో దేశంలో అనేక మార్పులు చోటుచేసుకోనున్నాయి. జాతీయ గీతం దగ్గర్నుంచి దేశ కరెన్సీ, పాస్‌పోర్టు, స్టాంప్‌లు, పోస్ట్‌బాక్స్‌లు మారనున్నాయి. 1952లో రాణిగా ఎలిజబెత్ 2 పట్టాభిషేకం తర్వాత బ్రిటన్, కామన్వెల్త్ దేశాల్లో ఆమె చిత్రంతో రూపొందించిన నాణేలు, కరెన్సీ నోట్లు విడుదల చేశారు. ప్రతి దశాబ్దానికోసారి ఆమె గౌర వార్థం కొత్త నాణేలను రూపొందిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు బ్రిటన్ రాజుగా కింగ్‌ఛార్లెస్ 3కు పట్టాభిషేకం చేయనుండటంతో దేశ కరెన్సీలో మార్పులు జరగనున్నాయి. చార్లస్ ఫొటోతో నాణేలు, కరెన్సీ నోట్లను ముద్రిం చనున్నారు. అంతేగాక దేశ కరెన్సీ నోట్లపై రాణి ఎలిజబెత్ చిత్రం కుడివైపున ఉండగా కొత్తగా ముద్రించే నోట్లపై చార్లెస్ చిత్రం ఎడమవైపున ఉండనుంది. 1956 నుండి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ విడుదల చేసే కరెన్సీ నోట్లపైనా రాణి ఎలిజబెత్ చిత్రాలను ముద్రిస్తున్నారు. బ్రిటన్‌వాసులు గత 70ఏళ్లుగా' గాడ్ సేవ్స్ ద క్వీన్' జాతీ య గీతాన్ని ఆలపిస్తున్నారు. ఇప్పుడు ఈ గీతం కూడా మారనుంది. ఛార్లెస్ రాజుగా బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో రాణి పదం స్థానంలో రాజును చేర్చనున్నారు. కొత్త జాతీయ గీతంలో' గాడ్ సేవ్ అవర్ గ్రేసియస్ కింగ్! లాంగ్ లైవ్ అవర్ నోబుల్ కింగ్! గాడ్ సేవ్ ద కింగ్! సెండ్ హిమ్ విక్టోరియస్, హ్యాపి అండ్ గ్లోరియస్, లాంగ్ టు రైన్ ఓవర్ అజ్, గాడ్ సేవ్ ద కింగ్' ఇలా ఉండనున్నట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్‌కు ఇదే జాతీయగీతంగా ఉండగా ఆస్ట్రేలియా, కెనడాల్లో రాజ గీతంగా ఉంది. ఇప్పుడు ఆ దేశాల్లో కూడా మారనుంది. బ్రిటిష్ పాస్‌పోర్టుల్లోనూ రాణి స్థానంలో రాజు పేరును మార్చనున్నారు. ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ పాస్‌పోర్టులు కూడా ఈ విధంగానే మారనున్నాయి. వీటితో పాటు యుకె పోస్టల్ స్టాంప్‌లు, పోలీసులు ధరించే టోపీల్లోను రాణి చిహ్నం మారనుంది.

# హైటెక్ భద్రత మధ్య సాఫీగా గణేశ నిమజ్జనం

- అడుగడుగునా పోలీసు పహారా, ఎక్కడికక్కడ సిసి కెమెరాల ఏర్పాటు
- ఏరియల్ సర్వే ద్వారా నిమజ్జన దృశ్యాలను పరిశీలించిన మంత్రులు మహమూద్ అలీ, తలసాని, డిజిపి, సిటీ కొత్వాల్



**హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** జంట నగరాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం జరిగిన సామూహిక వినాయక నిమజ్జనం హైటెక్ భద్రత, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మధ్య సాఫీగా సాగింది. హైదరాబాద్ చరిత్రలో అంతర్భాగంగా మారిన గణేష్ నిమజ్జనం వేడుకలకు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన భారీ భద్రత, లక్షలాది సిసి కెమెరాల పర్యవేక్షణ, జియో టాగింగ్ పూర్తి స్థాయిలో ఫలితాలను ఇవ్వడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఓవైపు భారీ పోలీసు పహారా మరోవైపు అడుగడుగునా సిసి కెమెరాల పర్యవేక్షణ వున్నా ఏ విగ్రహం ఎక్కడ వుందీ...? ఏ ప్రాంతాల పోలీ సులు ఎక్కడ వున్నారు...? అనే అంశాలను తెలు సుకునేందుకు వాడిన జియో టాగింగ్‌తో పాటు కీలక విగ్రహాల కోసం రూపొందించిన యాప్ వల్ల భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ పోలీసులకు మరింత సులభమైంది. జంట నగరాల విషయం ఇలావుంచితే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిమజ్జన దృశ్యాలను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా డిజిపి కంట్రోల్ రూంలోని అధునాతన వ్యవస్థ ద్వారా డిజిపి మహేందర్‌రెడ్డి సహా ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించి స్థానిక అధికారులకు సూచనలు చేశారు. కాగా నిమజ్జన దృశ్యాలను హోంమంత్రి మహమూద్ అలీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, డిజిపి మహేందర్ రెడ్డి, సిటీ పోలీసు కమిషనర్ ఆనంద్, శాంతి భద్రతల అదనపు డిజి జితేందర్ హెలికాప్టర్ ద్వారా వీక్షించారు.

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, క్రౌడ్ కంట్రోల్ (మూకుమ్మడిగా ప్రజలు తకలి వచ్చినపుడు పరిస్థితులను అదుపులో వుంచడం) వంటి అంశాలలో టెక్నా లజిని వాడుతూ పరిస్థితులను చక్కదిద్దడంలో దేశంలోనే నంబర్ వన్‌గా వున్న తెలంగాణ పోలీసు శాఖ గణేష్ నిమజ్జనోత్సవాలు సాఫీగా సాగే విషయంలో మరోమా రు దీనిని నమ్ముకుని మెరుగైన ఫలితాలను సాధించింది. జంట నగరాలలో ఏర్పాటు చేసిన ఐదు లక్షలకు పైగా సిసి టివిలు, సాంకేతిక పరిజ్ఞానం వల్ల పోలీసుల విధి నిర్వహణ ఎంత సులభమవుతుందో ఈ ఉత్సవాలు తేటతెల్లం చేశాయి. ఐదేళ్ల క్రితం వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు శాఖ తొలిసారిగా టెక్నాలజిని, జియోట్యా గింగ్‌ను వాడడం వల్ల మంచి ఫలితాలను సాధించింది. ఆ తరువాత ఇదే పద్ధతిని మరింత విస్తరించడంతో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడడంలో వి జయం సాధించసాగారు. ఈ ఏడాది కూడా అదే పంథాను పోలీసులు ఎంచుకుని మరోమారు మెరుగైన ఫలితాలు అందుకున్నారు. జియో టాగింగ్ వల్ల విగ్రహం ప్రతిష్టించింది మొదలు ఆ ప్రాంతంలో ఏ నిమిషం ఏం జరుగుతుందనే దానిని కొత్తగా అందుబాటులోకి వచ్చిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు డిజిపి కంట్రోల్ రూంల లో వున్న సిబ్బంది అనుక్షణం తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఆదివారం నాటి నిమజ్జనంలో జియో టాగింగ్ మరింత ఉపయోగపడడంతో పాటు పోలీసుల వి ధి నిర్వహణ మరింత సులభతరం చేసింది. గతంలో ఒక వినాయక విగ్రహం ఎక్కడ వుందనే విషయాన్ని తెలుసుకునేందుకు పోలీసులు నానా తంటాలు పడడం తెలిసి ందే. అయితే జియో ట్యాగింగ్ వల్ల కంట్రోల్ రూంలలోని టివి తెరలపై గణేష్ విగ్రహాల కదలికలను, పోలీసుల పనితీరును వీక్షించేందుకు వీలు కలిగింది. ఇదే సమయ ంలో పోలీసు అధికారుల కోసం ఏర్పాటు చేసిన యాప్ వల్ల తమ సెల్‌ఫోన్లలో కూడా నిమజ్జనానికి వచ్చిన వినాయక విగ్రహాల కదలికలు నిరంతరం పర్యవేక్షించే అవ కాశం కలిగింది. ఇతర ప్రాంతాల విషయం అలావుంచితే పాతబస్తీ పోలీసులకు జియో టాగింగ్ చాలా వరకు మేలు చేసిందని చెప్పాలి. వినాయక నిమజ్జనంలో పాత బస్తీ కీలకంగా వుండడం విదితమే. దక్షిణ మండల పరిధిలోని అన్ని ప్రాంతాల విగ్రహాలు మొదటగా నిమజ్జనం అయ్యేందుకు అధికారులు ప్రాధాన్యం ఇస్తారు. అయితే జియో టాగింగ్ వల్ల పాతబస్తీ పోలీసులు నిమజ్జనానికి వచ్చిన విగ్రహాలను వెంటవెంటనే ట్యాంక్‌బండ్ వైపుకు తరలించేందుకు అవకాశం కలిగింది. జియో టాగింగ్ వల్ల వినాయక నిమజ్జనంపై పట్టు సాధించిన పోలీసు అధికారులు ఇదే సమయంలో ఆయా ప్రాంతాల సిబ్బంది సరిగ్గా విధులు నిర్వహించారా...? లేదా...? అనే దానిపై నా దృష్టి సారించకలిగారు. ప్రతీ మండపం వద్ద కేటాయించినంత సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారా...? లేదా...? అనే అంశాన్ని కూడా దీని ద్వారా తెలుసుకోగలిగా రు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు కూడా ఇదే పద్ధతిని ఎంచుకుని వాటిని డిజి కంట్రోల్ రూం నుంచి అజమాయిషీ చేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు పది లక్షలకు పైగా సిసి కెమెరాల ద్వారా గణేష్ ఉత్సవాలను ఆయా ప్రాంతాలలోని కమాండ్ కంట్రల్‌ల నుంచి అక్కడి అధికారులు పర్యవే క్షించారు.

**అడుగడుగునా పోలీసుల మొహరింపు**

**కమాండ్ కంట్రోల్ రూం నుంచి నిరంతర పర్యవేక్షణ**

ఇదిలావుండగా జంట నగరాలలో గణేష్ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు నగర వ్యాప్తంగా అడుగడుగునా పోలీసులను మొహరించారు. 25 వేల మందికి పైగా పోలీ సు బలగాలను రంగంలో దింపగా ఇందులో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఐదు వేల మంది కూడా వున్నారు. పాతబస్తీలో నాలుగు వేల మంది పోలీసులను మొహరించారు. వీరంతా గణేష్ ఉత్సవాలు ముగిసిన తరువాత రెండు రోజుల పాటు అక్కడే మకాం వేయనున్నారు. గతంలో జరిగిన అవాంఛనీయ ఘటనల దృష్ట్యా పాతబస్తీ విషయంలో పోలీసు అధికారులు మరిన్ని జాగ్రత్తలు చేబట్టారు. పాతబస్తీ విషయం ఇలావుంటే పశ్చిమ, తూర్పు మండల పరిధుల్లో కూడా భద్రతా ఏర్పాట్ల ను మరింత పటిష్టం చేశారు. నగరంలోని సున్నిత, అతి సున్నిత ప్రాంతాలలో సాయుధ బలగాలను మొహరించారు. ఈ ప్రాంతాలలో ఉన్నతాధికారులు స్వయంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇక ఈసారి జరిగిన గణేష్ ఉత్సవాలకు ఐదు లక్షలకు పైగా సిసి కెమెరాలను నగర వ్యాప్తంగా అమర్చారు. ఇందులో మెజారిటి కెమెరాలు నేరుగా సిటీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు డిజిపి కంట్రోల్ రూంలకు అనుసంధానం చేయగా మరికొన్ని కెమెరాలను ఆయా ప్రాంతాల పోలీసు స్టేషన్లకు అనుసంధానించారు. సిసి కెమెరాల ద్వారా ఆయా ప్రాంతాలలోని పరిస్థితులను పోలీసులు నిరంతరం పర్యక్షించారు. బందోబస్తు ఏర్పాట్లను డిజిపి మహేందర్ రెడ్డి, నగర పోలీసు కమిషనర్ ఆనంద్ సహా ఇతర ఉన్నతాధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు. కాగా నిమజ్జన ఏర్పాట్లపై హోం మంత్రి మహమూద్ అలీ, పశుసం వర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, డిజిపి మహేందర్ రెడ్డి పాటు సిటీ పోలీసు కమిషనర్ ఆనంద్, శాంతి భద్రతల అదనపు డిజి జితేందర్‌లు సాయంత్రం వేళ హెలికాప్టర్ ద్వారా వీక్షించారు.



## అక్టోబర్ 15,16 తేదీల్లో సాహిత్య సభలు

### కాళోజీ పురస్కారగ్రహీత హరగోపాల్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** ప్రజాకవి కాళోజీ చేసిన సాహిత్య సేవలను స్మరించుకునేందుకు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో అక్టోబరు 15, 16వ తేదీల్లో సాహిత్యసభలు నిర్వహించనున్నామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. కాళోజీ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయనకు కవిత నివాళులు అర్పించారు. ఈ సంర్బంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ధిక్కార తత్వానికి ప్రతీక కాళోజీ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్ఠాత్మక కాళోజీ పురస్కారం-202కు ఎంపికైన యాదాద్రి భువనగిరి జిల్లా అలేరుకు చెందిన ప్రముఖ కవి రామోజు హరగోపాల్‌కు ఈ సందర్భంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. హరగోపాల్‌కు కవిత ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి, టిఎస్ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి పాల్గొన్నారు.

## లాటరీలో కారు గెలుచుకున్నారంటూ సైబర్ నేరగాళ్ల ఘరానా మోసం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** లాటరీలో కారుగెలుచుకున్నారని నమ్మబలికి ఇరువురిని సైబర్ నేరస్తులు మోసం చేసి డబ్బులు కాజేసిన సంఘటనలో పోలీసులు సదరు డబ్బులను ఫ్రీజ్ చేసిన సంఘటన సిద్దిపేట పోలీసు కమీషనరేట్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట పట్టణానికి చెందిన జ్యోతి, కాళ్లకుంట కాలనీకి చెందిన రహేలా పర్వీన్‌లకు స్పెషల్ ధమాకా ఆఫర్‌లో కార్లు గెలుచుకున్నారని సైబర్ నేరస్తులు నమ్మపలికారు. ఈ మేరకు జ్యోతి వద్ద రూ.14 వేలు,రహేలా పర్వీన్ వద్ద రూ.10.100 జీఎస్టీ డెలవరీ చార్జీలు పేరిట డబ్బులను సైబర్ నేరస్తులు ఫోన్ పే ద్వారా పంపాలని కోరగా ఇరువురు పంపారు. కొన్ని గంటల తర్వాత ఆ ఫోన్ నెంబర్ ఫోన్ చేయగా ఫోన్ స్వీచ్ అఫ్ రావడంతో అనుమానం వచ్చిన ఇరువురు జాతీయ హెల్ప్ లైన్ ఫిర్యాదు చేయగా సదరు డబ్బులను పోలీసులు ఫ్రీజ్ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సైబర్ నేరం జరగగానే వెంటనే లేదా 24 గంటలలోపు ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం 99 శాతం ఉంటుందన్నారు. ఇప్పటీ వరకు వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో జరిగిన సైబర్ నేరాల్లో బాధితులు పోగోట్టుకున్న డబ్బులు రూ. 35,82, 664 ఫ్రీజ్ చేయడం జరిగిందన్నారు. కోర్టు ద్వారా విడతల వారీగా వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయని సీపీ తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా సిఎం ఫ్లెక్సీలకు వినతిపత్రాలు

### విఆర్ఏల వినూత్న నిరసన

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టిన వీఆర్ఏలు వినూత్న రీతిలో ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం ఫ్లెక్సీలకు వినతి పత్రాలు అందజేసి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వీఆర్ఏ జెఏసి పిలుపులో భాగంగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు వీఆర్ఏలు అందరికీ పే స్కేల్ అమలు చేస్తామని రెండేళ్ల క్రితం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ వినతి పత్రాలు ఇచ్చారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జూలై 25 నుంచి విధులు బహిష్కరించి సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. ఇంటర్మీడియట్ విద్యార్హతతో పదోన్నతి అవకాశం ఉన్నప్పటికీ వీఆర్వో వ్యవస్థ రద్దు వల్ల పదోన్నతి లేకుండా పోయిందనీ, దీంతో వీఆర్ఏల భవిష్యత్తు అంధకార బంధురమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జిల్లాల పెంపు వల్ల పెరిగిన ఖాళీలు పెంచని కారణంగా రద్దయిన విఆర్వో విధులు తామే నిర్వహిస్తున్నామనీ, దీంతో పని భారం ఎక్కువై అనేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చడం లేదన్న ఆందోళనతో సమ్మె ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 26 మంది గుండె పోటు, ఉరి వేసుకుని ఆత్మహత్యలకు పాల్పడటం వంటి ఘటనలు జరిగాయనీ, అయినప్పటికీ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చి ఆదుకోవాలని వీఆర్ఏలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## విత్తన రంగంలో మరిన్ని పరిశోధనలు జరగాలి

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** ప్రస్తుత వాతావరణ మార్పులు, భవిష్యత్‌లో పోషకాహార అవసరాల దృష్ట్యా విత్తన రంగంలో మరిన్ని మరిశోధనలు జరగాల్సి ఉందని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాబాద్‌లో శుక్రవారం బయోటెక్నాలజీ ద్వారా పంటల అభివృద్ధిపై జరిగిన సదస్సులో జూమ్ మీటింగ్ ద్వారా ప్రసంగిస్తూ పండ్లు, పూలు, పాల ఉత్పత్తులు, చేపల పెపకం వంటి వ్యవసాయ అనుబంధ రంగాల్లో మరెంతో అభివృద్ధి సాధించాల్సి ఉందన్నారు. వ్యవసాయ అభివృద్ధికి నాణ్యమైన విత్తనం ముఖ్యమని చెప్పారు. మిగిలిన రాష్ట్రాల కన్నా తెలంగాణ ప్రాంతం వాతావరణ రీత్యా వ్తితన పరిశోధనలు, విత్తనోత్పత్తికి అనుకూలమైన ప్రాంతమని తెలిపారు. ఆ దిశగా తెలంగాణ ప్రభుత్వం విత్తన కంపెనీలకు ఎల్లవేళలా సహకారాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. దేశానికి అవసరమైన పత్తి విత్తనాల్లో తెలంగాణ నుండి 50 శాతం ఉత్పత్తి అవుతుండడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. విత్తన కంపెనీలు, పరిశోధకులు తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, అందుకు ప్రభుత్వం వైపు నుండి అన్ని రకాలుగాను సహాయ, సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు అందించడంతోపాటు, నాసిరకం మార్కెట్‌లోకి రాకుండా చూడాల్సిన బాధ్యత విత్తన రంగంపై ఉందని చెప్పారు.

## టాలీవుడ్ హబ్‌ను ఏర్పాటు చేయాలి

### రాజసభసభ్యుడు ప్రసాద్‌కు ప్రొడ్యూసర్స్ గిల్డ్ సన్మానం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలుగు చలనచిత్ర పరిశ్రమ (టాలీవుడ్) హబ్‌ను ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు, చినీ రచయిత, దర్శకులు రాజమౌళి తండ్రి కెవి విజయేంద్ర ప్రసాద్ సూచించారు. హైదరాబాద్ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి (ప్రొడ్యూసర్స్ గిల్డ్) కార్యాలయంలో విజయేంద్ర ప్రసాద్‌కు ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్స్ గిల్డ్ గౌరవ కార్యదర్శులు టి ప్రసన్న కుమార్, వడ్లపట్ల మోహన్ ఆయన్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన హబ్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకుగాను దక్షిణ భారత చలన చిత్ర ప్రముఖ నిర్మాతలు, దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులను అహ్వానించి ఒక మహత్తరమైన సభను నిర్వహించాలని చెప్పారు. దీన్ని హైదరాబాద్‌లో తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌తో పాటుగా, ఇతర సినిమా అసోసియేషన్ల సహకారంతో ఈ సభను ఏర్పాటు చేయాని సూచించారు. ఈ సభను ఏర్పాటు చేసినట్లయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఇందువల్ల ఇప్పటికే నలుదిశలా కీర్తి గడించిన తెలుగు చలన చిత్ర పరిశ్రమ పేరు, ప్రఖ్యాతలు ప్రపంచ వ్యాప్తంగా మరింత విస్తారిస్తాయని పేర్కొన్నారు.

## తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి

### త్వరలోనే టిఎస్ఆర్టీసిలో మరిన్ని సంక్షేమ పథకాలు: చైర్మన్ బాజిరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణకు అంకితం చేసిన మహనీయుడు కాళోజి అని టిఎస్ఆర్టీసి చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజాం దమననీతికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా హక్కుల కోసం పోరాడిన ప్రజలమనిషి కాళోజి అని కొని యాడారు. శుక్రవారం బస్‌భవన్‌లో ప్రజాకవి కాళోజి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల విమోచన కోసం గళమెత్తిన కాళోజి జన్మదినాన్ని సీఎం కేసీఆర్ తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి గౌరవించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరంగల్‌లో నెలకొన్న ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టడమే కాకుండా హన్మకొండ పట్టణంలో కాళోజి కళాక్షేత్రం నిర్మిస్తున్నారని తెలిపారు. ఒక గొప్ప వ్యక్తి ఆచరణలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. అతి త్వరలోనే టీఎస్ ఆర్టీసిలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామనీ, సీఎం కేసీఆర్ సహకారంతో ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకు వెళతామని చెప్పారు. టీఎస్ ఆర్టీసి ఇప్పుడిప్పుడే నష్టాల నుంచి బయటికి వస్తున్నదనీ, దీనికోసం ఆర్టీసిలోని ప్రతీ ఉద్యోగి సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న విసి, ఎండి విసి సజ్జనార్, ఇడిలు, ఇతర అధికారులను అభినందించారు.

## వారంలో నీట్ రాష్ట్ర స్థాయి ర్యాంకుల ప్రకటన!

### 33 కాలేజీల్లో 5,965 ఎంబిబిఎస్ సీట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2022 ఫలితాలు బుధవారం వెలువడిన నేపథ్యంలో వారంలో రాష్ట్ర ర్యాంకులను విడుదల చేయడానికి కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ కసరత్తు ప్రారంభించింది. ఆలిండియా ర్యాంకులను ప్రకటించిన నేపథ్యంలో వారం రోజుల్లోనే రాష్ట్రస్థాయి ర్యాంకులను ప్రకటించడానికి చర్యలు చేపట్టినట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, మైనారిటీ కాలేజీల్లో కలిపి ఇప్పటి వరకు 5,965 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. మరో మూడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కూడా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ)అనుమతిస్తే మరో 300 సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలోని 33 ప్రభుత్వ, ప్రైవేటు, మైనారిటీ కాలేజీల్లో మొత్తం 5,965 సీట్లు అందుబాటులో ఉన్నాయి. గత ఏడాది వరకు 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 1765 సీట్లు అందుబాటులో ఉండగా.. 23 ప్రైవేటు, మైనారిటీ మెడికల్ కాలేజీల్లో 3,600 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇటీవల 3 ప్రైవేటు మెడికల్ కాలేజీలకు సంబంధించిన అడ్మిషన్లను రద్దు చేసిన నేపథ్యంలో 3600 సీట్లలో 450 సీట్లు తగ్గే అవకాశం ఉంది. వాటిని తీసేస్తే 3150 సీట్లు అందుబాటులో ఉంటాయి. వీటిలో ఒక ప్రైవేటు కాలేజీకి అడ్మిషన్ల ప్రక్రియ కంటే ముందే అనుమతి వచ్చే అవకాశం ఉంటుందని హెల్త్ యూనివర్సిటీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అడ్మిషన్ల ప్రక్రియ నాటికి ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 3,300 సీట్లు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఈ ఏడాది 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించాలని నిర్ణయించింది. వాటిలో సంగారెడ్డి, జగిత్యాల, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి మెడికల్ కాలేజీలకు ఇప్పటికే అనుమతులు వచ్చాయి. దీంతో 8 కాలేజీల్లో 900 సీట్లు అందుబాటులో రానున్నాయి. వీటితో కలిపితే మొత్తం 16 ప్రభుత్వ కాలేజీల్లో 2,665 సీట్లు అందుబాటులో ఉంటాయి. రామగుండం, మంచిర్యాల మెడికల్ కాలేజీలకు కూడా అనుమతులు వస్తే మరో 300 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని హెల్త్ యూనివర్సిటీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 85 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులతో భర్తీ చేయనుండగా.. మరో 15 శాతం సీట్లను నేషనల్ పూల్‌లో భాగంగా దేశంలోని ఇతర రాష్ట్రాల విద్యార్థులతో కన్వీనర్ కోటాలోనే సీట్లను భర్తీ చేయనున్నారు. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు, మైనారిటీ కాలేజీల్లోని ఎంబీబీఎస్ సీట్లలో 50 శాతం సీట్లను కన్వీనర్ కోటాలోనూ.. మరో 50 శాతం సీట్లను మేనేజ్‌మెంట్, ఎన్ఆర్ఐ కోటాలను భర్తీ చేయనున్నారు.

**రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ 2వేల లోపే ఉంటుంది..**

ఈ ఏడాది నీట్ పరీక్షకు తెలంగాణ రాష్ట్రం నుంచి 61,207 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 59,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 35,148 మంది(59.27 శాతం) మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు తమకు వచ్చిన ఆలిండియా ర్యాంకులను చూసుకొని ఆందోళన చెందుతున్నారు. అయితే ఆలిండియా ర్యాంకులతో పోల్చితే రాష్ట్ర ర్యాంకులు చాలా తక్కువగా ఉంటాయని నీట్ నిపుణులు చెబుతున్నారు. జాతీయస్థాయిలో 40వేల లోపు ర్యాంకులు వచ్చినప్పటికీ వారికి.. రాష్ట్రస్థాయిలో 1500 నుంచి 2000 లోపే ర్యాంకులు వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అలాంటి వారందరికీ కన్వీనర్ కోటాలోనే సీట్లు వచ్చే అవకాశం ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. జాతీయి స్థాయిలో లక్ష ర్యాంకు వచ్చిన వారికి కూడా రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లు వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఎంటిఎస్ పద్ధతిలో ఉద్యోగాలివ్వాలి

### సిఎం కెసిఆర్‌కు కూనంనేని లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఎంటీఎస్(కనీస వేతన స్కేలు) పద్ధతిన ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తరువాత కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు శుక్రవారం మొదటి లేఖ రాశారు. లేఖలో 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. 1998లో ఉమ్మడి రాష్ట్రంలో నిర్వహించిన మెగా డీఎస్సీలో అర్హులైన వారు ఇప్పటి తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల్లో దాదాపు 1500 మంది వరకు ఉన్నారని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. అప్పటి డీఎస్సీలో వారికి అన్యాయం జరిగిందని.. గత 24 సంవత్సరాలుగా వారికి దక్కాల్సిన ఉద్యోగాల కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. 2016 జనవరి 3న 1998 డీఎస్సీలో క్వాలిఫైడ్ అయిన అభ్యర్థులకు మానవతా దృక్పథంతో టీచర్ ఉద్యోగాలు ఇచ్చి తప్పకుండా న్యాయం చేస్తానని ప్రగతి భవన్ క్యాంపు కార్యాలయంలో స్పష్టమైన హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. వారికి వయోపరిమితితో సంబంధం లేకుండా స్పెషల్ కేసు కింద పరిగణనలోకి తీసుకుంటామని.. సంబంధిత అధికారులు సహకరించనిపక్షంలో సూపర్ న్యూమరీ పోస్టులను క్రియేట్ చేసైనా ఉద్యోగాలిచ్చి ఆదుకుంటామని అభయమిచ్చారని అన్నారు. ఉద్యోగాలిచ్చే విషయంలో న్యాయపరమైన సాంకేతిక సమస్యలున్నా సరిదిద్ది న్యాయం చేస్తామని.. అభ్యర్థులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి సీఎంగా భరోసా ఇచ్చారని కూనంనేని గుర్తు చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1998 డీఎస్సీకి చెందిన అర్హులైన క్వాలిఫైడ్ అభ్యర్థులందరికీ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలిచ్చి వారిని ఆదుకునే దిశగా చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అభ్యర్థుల పట్ల కూడా సాను కూలంగా ఆలోచించి త్వరలో నియామక ప్రక్రియ చేపట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు కూనంనేని సాంబశివరావు లేఖ రాశారు.

# కెసిఆర్ ఇచ్చిన ప్రతిహామీ మోసమే

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై చిత్తశుద్ధి లేదు
- నేను పోరాటం చేస్తుంటే.. నన్ను మంగళవారం మరదలంటాడా?
- మంత్రి నిరంజన్‌రెడ్డికి సిగ్గుందా?
- వనపర్తి ప్రజాప్రస్థాన సభలో వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మందుతాగేవాడు ముఖ్యమంత్రి అయితే పెగ్గుపోసేవాడు మంత్రి కాలేదా అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్ ప్రజాప్రస్థాన సభలో మండిపడ్డారు. మంత్రి నిరంజన్ రెడ్డిపై ఘాటుగా విమర్శలు చేస్తూ మాటలతో దాడి చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిని నీళ్ల నిరంజన్ రెడ్డి కాదు కన్నీళ్లు తెప్పించే నిరంజన్ రెడ్డి అభివర్ణించారు. ఎమ్మెల్యే కాకముందు డబ్బులు లేని మంత్రి అప్పులు చేసి ఎన్నికల్లో నిలబడి వేల కోట్లకు ఎలా అధిపతి అయ్యారని నిలదీశారు. సీఎం కేసీఆర్ ఫాంహౌస్ ను నిర్మించుకుంటే మంత్రి నిరంజన్ రెడ్డి 150 ఎకరాల్లో పెద్ద ఫాంహౌస్ ని నిర్మించుకొని పెద్ద దొరగా మారాడని అన్నారు. గుడిని గుడి లో లింగాన్ని ప్రభుత్వ భూములను, గుడి మాన్యాలను, గుట్టలను చెరువుల పేరు చెప్పి వందల కోట్లు మింగేసిన భూ భకాసురుడు మంత్రి అని ఆమె విమర్శించారు. ఎరువుల కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడితే సినిమా టికెట్ల కోసం నిలబడే వారితో పోల్చడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగులు నోటిఫికేషన్ ల కోసం నిలదీస్తే హమాలి పని చేసుకోవాలని చెప్పిన మహానాయకుడు అని గుర్తు చేశారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యమాలు చేస్తుంటే నన్ను మంగళవారం మరదలు అని సంబోధించిన సిగ్గులేని మంత్రి అని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం చేస్తున్న పోరటంలో మరదలు కనిపించిందా అని స్త్రీ లలో తల్లిని, చెల్లిని చూడలేని సంస్కారహీనుడు అని పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు కాలేదని ప్రతి హామీ మోసమేనని అన్నారు. కేసీఆర్ జన్మకి ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేరని, ప్రతి పథకం భూటకమేనని అన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని రూ.4లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి బ్రతుకే లేని తెలంగాణ గా మార్చేశారని పేర్కొన్నారు. చిన్న పిల్లల మీద అఘాయిత్యాలు జరుగుతే అరికట్టలేని ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. తెరాస పార్టీ బ్యాంకు అకౌంట్లో రూ.860 కోట్లు ఉందని చెప్తుంటే బంగారు తెలంగాణ ఎవరికి అయ్యిందని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రం మద్యంలో నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. ఆడవారిపై అత్యాచారాలు చేయడంలో తెలంగాణ భారతదేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై చిత్తశుద్ధిలేకుండా పూర్తి చేయనందుకు మంత్రిని కన్నీళ్ల నిరంజన్ రెడ్డి అభివర్ణించారు. కరివెన రిజర్వాయర్ దగ్గర గుడిసె వేసుకొని కుర్చీలో కూర్చొని పూర్తి చేస్తానన్న హామీ మర్చిపోయారని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పై కేసీఆర్ కు సోయి లేదని వివరించారు. వైఎస్ఆర్ చనిపోయి 13 ఏళ్లు అయిన ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని అన్నారు. వైఎస్ఆర్ 5ఏళ్ల పాలన, పథకాలు అద్భుతమని అభివర్ణించారు. బీజేపీ, కాంగ్రెస్ లు రాష్ట్రానికి ఉద్ధరించిందేమి లేదని అన్నారు. కాంగ్రెస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు తెరాసలో చేరడం ఆనవాయితీగా మారిందన్నారు. పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆడించినట్లు ఆడుతారని రేవంత్ రెడ్డి పిలక కేసీఆర్ చేతిలో ఉందని అన్నారు. ఒక దొంగను, ఒక బ్లాక్ మెయిలర్ ను పీసీసీ అధ్యక్షుడు గా కాంగ్రెస్ పార్టీ చేసిందని అన్నారు.బీజేపీ పార్టీ మత పిచ్చి పార్టీ అని మతం పేరుతో మంట పెడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ అవినీతిని అరాచకాన్ని ప్రశ్నించే పార్టీ వైఎస్ఆర్ టీపీ అని తెలిపారు. వైఎస్ఆర్ సంక్షేమ పాలనను తీసుకరవాడానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కి ప్రజలు అండగా ఉండాలని అన్నారు. కేసీఆర్ అవినీతి పాలన పోయి వైఎస్ఆర్ సంక్షేమ పాలన రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి జశ్వంత్ రెడ్డి, వైఎస్ఆర్ టీపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ బూజాల వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల

## బిజెపి నేత ఎర్నేని రామారావుపై దాడి

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు



**ఖమ్మం క్రైం సెప్టెంబరు 9, ప్రభాత వార్త:** ఖమ్మం జిల్లా కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు, బిజెపి నాయకుడు ఎర్నేని రామారావుపై దాడి జరిగింది. కాగా నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే గతంలో టి.ఎన్.జి.ఓస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న రామారావు పదవీ విరమణ అనంతరం ఖమ్మంలోనే స్థిరపడ్డారు. ఈ నేపథ్యంలో ఖమ్మం రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. అయితే ఇటీవల ఎప్పుడు ఏకగ్రీవంగా జరిగే ఖమ్మం కమ్మ మహాజన సంఘం ఎన్నికల్లో పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలోనే రామారావు ఎన్నికల్లో పోటీచేసి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. కాగా శుక్రవారం ఖమ్మం కమ్మ మహాజన సంఘం కార్యాలయంలో రామారావు పనిచేస్తుండగా అక్కడ చిన్న వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు రామారావుపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. దీంతో రామారావు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడ ఉన్న రామారావు అనుచరులు అతనిని చికిత్స నిమిత్తం వెంటనే ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం ఇరు వర్గాలు నగరంలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.

# సుస్థిర మైనింగ్ ధ్యేయంగా సంస్కరణలు

- రాష్ట్రాలకు ఆదాయం, ఉపాధికల్పనే లక్ష్యం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పెంచేందుకు చర్యలు
- 'ది మైనింగ్ ఎరీనా' డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ఏర్పాటు
- జాతీయ గనుల మంత్రుల సదస్సులో

కేంద్ర గనులు, బొగ్గు మంత్రి ప్రహ్లాద్‌జోషి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఖనిజ రంగాన్ని ఆత్మ నిర్భర్‌గా మార్చడం, దేశంలో స్థిరమైన మైనింగ్‌ను ప్రోత్సహించడమే ధ్యేయంగా సంస్కరణలు చేపట్టినట్లు కేంద్ర గనులు, బొగ్గు, ప్లామెంటరీ వ్యవహారాల శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఖనిజ ఉత్పత్తిని పెంచడం, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాన్ని మెరుగు పరచడం, ఉపాధి కల్పన, వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించడం మొదలైన లక్ష్యాలతో గనులు, ఖనిజ చట్టాలకు సవరణలు చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ హోటల్‌లో శుక్రవారం ఆయన జాతీయ గనుల మంత్రుల సదస్సు ను (ఎన్ఎంఎంసి) ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధాన సంస్కరణల యొక్క వ్యూహాలను అభివృద్ధి చేయడం, మరియు వాటి ప్రభావాన్ని పెంచడం ఈ మైనింగ్ సదస్సు లక్ష్యమన్నారు. ఖనిజ రంగంలో పారదర్శకంగా వేలం విధానం అమలు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం పెరిగిందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో ఇప్పటి వరకూ 206 ఖనిజ బ్లాక్‌లు వేలం వేయబడ్డాయన్నారు. మైనింగ్ రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను పెంచేందుకు కేంద్రం పలు చర్యలు చేపట్టిందన్నారు. మినరల్ బ్లాకుల అన్వేషణ పెట్టుబడిదారులకు బ్లాక్‌ల వేలానికి సహాయం చేయడానికి ఈ విధానాన్ని మరింత సులభతరం చేయబడిందని వివరించారు. ఏడు సంవత్సరాల్లో ఖనిజాల ఉత్పత్తిని 200 శాతం పెంచడానికి మైనింగ్ రంగంలో మరింత పోటీ త్వాన్ని కల్పించిందన్నారు. రాబోయే దశాబ్దాలలో ఖనిజాల కోసం ప్రపంచ డిమాండ్‌ను తీర్చడంలో దేశంలో ఖనిజ అన్వేషణ కీలక పాత్రను పరిగణనలోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఇందుకు గాను గనుల మంత్రిత్వ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి, లక్ష్యాలను సాధించ డానికి అవసరమైన వ్యూహాలను రూపొందించనున్నట్లు ఆయన తెలియచేశారు. ఆ దిశగా ఈ మైనింగ్ మంత్రుల సదస్సులో ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. తద్వారా 2047 సంవత్సరం నాటికి మైనింగ్ రంగంలో పెద్ద ఎత్తున విజయాలు సాధించగలమని పేర్కొన్నారు. కాగా మైనింగ్ రంగంలో చేసిన ప్రయత్నాలతో నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ (ఎన్ఎంఈటి) నిధులను సమర్థవంతంగా రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగించుకున్నాయన్నారు. ఇందులో భాగంగా 2,38,513.85 కోట్ల రూపాయల వ్యయంతో దేశ వ్యాప్తంగా 132 ప్రాజెక్టులు పూర్తి చేయబడ్డాయని చెప్పారు. ఈ సదస్సులో 11 రాష్ట్రాలకు చెందిన గనుల శాఖ మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక కార్యదర్శులు, అలాగే 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి డిజిఎం, డిఎంజిలు, కేంద్ర గనులు, బొగ్గు, ఉక్కు మంత్రిత్వ శాఖల అధికారులు, 14 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల సిఎండిలు పాల్గొన్నారు.



# కలలు కనడం.. వాటిని సాకారం చేసుకోవడం తెలంగాణకు తెలుసు

- మంత్రి కెటిఆర్ ట్వీట్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** తెలంగాణ ప్రగతి చక్రానికి కేంద్రం కొన్ని ఆటంకాలు కలిగించవచ్చు కానీ అభివృద్ధి దిశగా రాష్ట్ర పయనాన్ని మాత్రం అడ్డుకోలేరని ఐటీ,పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేంద్ర ప్రభుత్వ తీరుపై కెటిఆర్ మండిపడ్డారు. ఐటిఐఆర్ రద్దు చేసినప్పటికీ తెలంగాణ ఐటీ రంగం గత 8 ఏళ్లలో 3.2 రెట్లు వృద్ధి చెందిందన్నారు. నిరుడు దేశంలో మూడు ఐటీ ఉద్యోగాల్లో ఒకటి హైదరాబాద్‌లోనే వచ్చిందని పేర్కొన్నారు. సకాలంలో నిధులు ఇవ్వకపోయినా,ఎఫ్ఆర్‌బిఎం ఆంక్షలు విధించినప్పటికీ దేశంలో 2.5శాతం జానాబా ఉన్న తెలంగాణ వాటా జీడీపీలో 5శాతంగా ఉందని చెప్పారు. ఎనిమిదేళ్లలో తెలంగాణ తలసరి ఆదాయం దాదాపుగా రెట్టింపు అయిందన్నారు. ీ పారిశ్రామిక కారిడార్లు తిరస్కరించినప్పటికీ రాష్ట్రంలో అద్భుతమైన వృద్ధి నమోదైంది. 20వేల పారిశ్రామిక యూనిట్ల మంజూరుతో పాటు 16 లక్షల మందికి కొత్త ఉద్యోగాలు లభించాయి. తెలంగాణ బల్క్ డ్రగ్ పార్కు ఇవ్వకపోయినా ప్రపంచంలోనే అతి పెద్ద ఫార్మాసిటీ నిర్మించామన్నారు. మిషన్ కాకతీయకు తోడ్పాటు ఇవ్వకపోయినా 20వేల చెరువులు పునరిద్ధరించామన్నారు. కేంద్ర ప్రభుత్వ అమృత్ సరోవర్ పథకానికి మిషన్ కాకతీయ ఆదర్శంగా నిలిచిందని, కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వకపోయినా జిల్లాకు ఒకటి చొప్పున 33 మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నామనా న్నరు. జాతీయ హోదా ఇవ్వకపోయినా ప్రపంచంలోనే పెద్దదైన కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రం సొంతంగా నిర్మించిందని, కేంద్రం మద్దతు ఉన్నా లేకపోయినా పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామన్నారు. మిషన్ భగీరథకు సాయం చేసేందుకు నిరాకరించినా ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇస్తున్న మొదటి రాష్ట్రంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచామన్నారు. ప్రతికూల పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో,ఎలా పోరాడాలో మాకు తెలుసునని, కలలు కనడం, వాటిని సాకారం చేసుకోవడం తెలంగాణకు బాగా తెలుసునని వెల్లడించారు.

## లాయర్ గట్టు వామనరావు హత్య కేసులో తెలంగాణ సర్కార్‌కు సుప్రీం నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** న్యాయవాది గట్టు వామనరావు దంపతుల హత్యపై సిబిఐ విచారణ జరిపించాలన్న పిటీషన్‌పై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. వామనారావు తండ్రి కిషన్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర పోలీసులతో సంబంధం లేని సంస్థతో విచారణ జరపాలన్న తమ విజ్ఞప్తిని తెలంగాణ హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని కిషన్‌రావు తరపు న్యాయవాది తెలిపారు.గట్టు వామనరావు హత్యపై ఇప్పటికే దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో కూడా చాలా తప్పులు ఉన్నాయని, హత్యకు సంబంధించిన అనేక విషయాలు పొందుపరచలేదని న్యాయవాది పేర్కొన్నారు. వాదనల అనంతరం... పిటీషనర్ లేవనెత్తిన అంశాలపై సమాధానం చెప్పాలని తెలంగాణ ప్రభుత్వానికి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్,జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. గతంలో న్యాయవాద దంపతులు గట్టు వామనరావు,పీవీ నాగమణి హత్యలపై పోలీసుల దర్యాప్తు సంతృప్తికరంగానే జరుగుతోందని హైకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ కేసులో దర్యాప్తు తీరును వివరిస్తూ పోలీసులు ఇచ్చిన స్థాయి నివేదికను పరిగణలోకి తీసుకుంది. హత్యలపై సిబిఐ విచారణ కోరుతూ మృతుడి తండ్రి గట్టు కిషన్‌రావు దాఖలు చేసిన పిటీషన్‌లో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. దీంతో కిషన్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



## రైతుల మహాపాదయాత్రకు హైకోర్టు పచ్చజెండా

పాదయాత్ర అనుమతి కోసం పోలీసులకు దరఖాస్తు చేసుకోవాలి

రైతుల దరఖాస్తు పరిశీలించి పోలీసులు అనుమతినివ్వాలి

**విజయవాడ.సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి నుంచి అరసవల్లి వరకు ఆ ప్రాంత రైతులు తలపెట్టిన మహా పాద యాత్రకు ఏపీ హైకోర్టు అనుమతినిచ్చింది.ఏపీకి ఏకైక రాజధానిగా ఉండాలనే డిమాండ్‌పై రైతులు ఈ మహాపాదయాత్రను తలపెట్టారు.వారికి ప్రభుత్వం నుంచి అనుమతి రావడం లేదంటూ హైకోర్టును ఆశ్రయించడంతో శుక్రవారం ఉదయం పాదయాత్రను పరిమిత ఆంక్షలతో కొనసాగించుకోవచ్చునని న్యాయస్థానం స్పష్టం చేసింది.అమరావతి రైతు ఉద్యమం ప్రారంభమై 1000రోజులుకు చేరుకుంటున్న సందర్భంగా రాజధానిగా అమరావతిని కొనసా గిం చాలని కోరుతున్న రైతులు ఈ నెల 12నుంచి మహాపాదయాత్రను తలపెట్టారు. అమరావతి ప్రాంతం నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవల్లి వరకు మహాపాద యాత్రకు అనుమతిని ఇచ్చే విధంగా అనుమతిని కోరుతూ అమరావతి పరి రక్షణసమితి కార్యదర్శి గద్దె తిరుపతిరావు,ఎ.శివారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఈ పాదయాత్ర వలన శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశముం దంటూ పాదయాత్రకు అనుమతిని నిరాకరిస్తూ గురువారం అర్ధరాత్రి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి అనుమతిని నిరాకరిస్తూ ఉత్త ర్వులు జారీ చేసారు.పాదయాత్రకు డీజీపీఅనుమతి నిరాకరించిన నేపథ్యంలో రైతుల పిటిషన్‌ను శుక్రవారం మొదటి కేసుగా ధర్మాసనం విచారించింది. పాద యాత్ర అనుమతికోసం పోలీసులకు ఈ రోజే దరఖాస్తు చేసుకోవాలని రైతు లకు న్యాయస్థానం సూచిం చింది.రైతుల దరఖాస్తును పరిశీలించి వెంటనే అనుమతులివ్వాలని పోలీసుశాఖను హైకోర్టు ఆదేశించింది.పాదయాత్రలో 600మంది పాల్గొనేలా అనుమతినిచ్చింది. పాదయాత్ర ముగింపు సభకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## 14న ఎస్‌బిఐ ఎక్స్‌పోర్ట్ ఉత్సవ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వ ర్యంలో ఈ నెల 14వ తేదీన ఎక్స్‌పోర్ట్ ఉత్సవ్‌ను నిర్వహిస్తోంది. హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ ఈ ఎక్స్‌పోర్ట్ ఉత్సవ్‌ను జరుపనుంది. ఎగుమతి కార్యక్రమాలను మెరుగు పరచేందుకు అవసరమైన ఫైనాన్స్ లభ్యతను సులభతరం చేయడం కోసం ఈ ఎక్స్‌పోర్ట్ ఉత్సవ్ ఉద్దేశించబడిందని శుక్రవారం ఒక ప్రకటనలో ఎస్‌బిఐ తెలిపింది. ఎస్‌బిఐ, ఫిక్కి, ఎఫ్‌టిసిసిఐ ప్రతినిధులు ఎగుమతిదారులతో సంప్రదింపులు జరుపనున్నారు. ఎగుమతులకు మద్దతును అందించడానికి, సీనియర్ అధికారులు అందుబాటులో ఉండేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. అందుబాటులో ఉన్న ప్రత్యేక రేట్లు, ప్రోత్సాహకాలతో ఎగుమతిదారులకు ఫైనాన్స్ సౌకర్యం కల్పించబడుతుందని ఎస్‌బిఐ అధికారులు తెలిపారు.

అక్క భర్తతో వివాహేతర బంధం

# బావతో కలిసి భర్తను కడతేర్చింది

- మృతదేహాన్ని నాగార్జునసాగర్ బ్యాక్‌వాటర్‌లో పడేసిన నిందితులు
- ఐదుగురు అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సొంత అక్క భర్తతో వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ తమ వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్న భర్తను తొలగించుకునేందుకు బావతో కలిసి భర్తను హత్య చేసేందుకు పథకం వన్నింది. మరదలి భర్తను కడతేర్చేందుకు సినిమా తరహాలో పక్కా స్క్రిప్ట్ రచించిన నిందితుడు, హత్య కోసం మరికొందరికి సుపారీ చెల్లించాడు. పథకం ప్రకారం తోడల్లుడిని నిద్రమాత్రలతో అపస్మారక స్థితికి తీసుకువెళ్లి, నాగార్జున సాగర్ నీటిలో వేసి హత్య చేశారు. తమ పథకంలో భాగంగా భర్త కనిపించడం లేదని భార్య వెళ్లి పోలీసులకు పిర్యాదు చేయగా, విచారణలో బంధువులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు తీగ లాగితే హత్య డొంక కదిలింది. భర్త హత్యకు పథకం వేసిన భార్యతో పాటు సూత్రదారి ఆమె బావను, సహకరించిన మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లవుడి తాండకు చెందిన ధనవత్ రాగ్యానాయక్((28), తన భార్య ధనావత్ రోజా(29)తో కలిసి నగరంలోని మణికొండ రోడ్ నెంబరు 9లో గల అనుష నిలయంలో నివాసం ఉంటున్నాడు. కాగా రోజాకు తన బావ(అక్క భర్త) పుప్పాలగూడలో నివాసం ఉండే సభావత్ లఖ్‌పతి(34) అలియాస్ లక్కీతో వివాహేతర సంబంధం ఏర్పడింది. రాగ్యా నాయక్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రాగ్యా నాయక్ ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన సమయంలో లక్కీ వారి ఇంటికి వెళ్లి రోజాను కలుస్తుండే వాడు.



రాగ్యానాయక్ (ఫైల్)

ఈ క్రమంలో వీరి మధ్య ఉన్న సంబంధం రాగ్యానాయక్‌కు తెలువగా, భార్యను అతను వేధించడం ప్రారంభించాడు. ఇదే సమయంలో ఈ సంవత్సరం మే 22వ తేదీన సొంత గ్రామంలో గుడి పండుగ పేరిట నిర్వహించిన వేడుకలకు రాగ్యానాయక్, లక్కీలు తమ కుటుంబాలతో హాజరయ్యారు. అక్కడ లక్కీతో తన భార్య రోజా ఒక గదిలో ఉండడం చూసిన రాగ్యా నాయక్ గొడవ చేయడంతో ఇద్దరి మధ్య వివాదం ఏర్పడింది. కాగా అంతకు ముందే రాగ్యానాయక్ తనకు ఉన్న అవసరాల నిమిత్తం గ్రామంలో ఉన్న 25 గుంటల భూమిని అమ్మకానికి పెట్టగా, లక్కీ 15లక్షలకు కొనుగోలు చేశాడు. ఇద్దరి మధ్య వివాదం ఏర్పడడంతో సదరు భూమిని రిజిస్ట్రేషన్ చేసేందుకు రాగ్యానాయక్ మరో 10 లక్షలు చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేస్తానని లక్కీకి చెప్పాడు. దీంతో తన అక్రమ సంబంధానికి అడ్డువస్తుండడంతో పాటు భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా వేదిస్తున్న రాగ్యానాయక్‌ను అడ్డుతొలగించుకోవాలని లక్కీ పథకం వేశాడు. ఇదే విషయాన్ని రోజాకు చెప్పగా, భర్తను హత్య చేసేందుకు ఆమె అంగీకరించింది. ఈమేరకు రాగ్యానాయక్‌ను హత్య చేసేందుకు నిర్ణయించుకున్న లక్కీ ఇందుకోసం తన వ్యాపార భాగస్వామి, బాచుపల్లి ప్రగతినగర్‌లో నివాసం ఉండే చెన్నుపల్లి వెంకట శివనాగ మల్లీశ్వరరావు(30)ని సంప్రదించాడు. రాగ్యానాయక్‌ను హత్య చేసేందుకు అతను ఒప్పుకోవడంతో లక్కీ, మల్లీశ్వరరావులు కొద్దిరోజుల ముందు నల్గొండ జిల్లా చెన్నంపేట మండల పరిధిలోని బుగ్గతాండకు వెళ్లి పత్లావత్ మాన్‌సింగ్(32)ను కలిశారు. రాగ్యానాయక్‌కు హత్య చేసిన తరువాత మాన్‌సింగ్‌కు చెందిన చేపలబోటులో మ ృతదేహాన్ని తీసుకువెళ్లి నాగార్జునసాగర్ నీటిలో పడవేయాలని పథకం వేసి, అందుకు అనుగుణంగా రెక్కీ నిర్వహించారు. తమకు సహకరిం చినందుకు మాన్‌సింగ్‌కు 10లక్షల రూపాయలు చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్నారు. అనంతరం లక్కీ, మల్లీశ్వరరావులు నగరానికి తిరిగి వచ్చారు.

**సినీ ఫక్కీలో పథకం..**

తమ పథకంలో భాగంగా లక్కీ తన సెల్‌ఫోన్‌ను ఇంట్లో వదిలిపెట్టి ఆగస్టు 19వ తేదీన పుప్పాలగడ వెళ్లి అక్కడ ఉన్న పాదచారి ఫోన్‌తో రాగ్యానాయక్‌కు ఫోన్ చేశాడు. డబ్బులు ఇస్తానని చెపి ్ప రమ్మన్నారు. అప్పటికే బేగంబజార్ నుంచి తెప్పించిన 15నిద్రమాత్రలను పొడిగా చేసి తాము కొనుగోలు చేసిన మిల్క్ షేక్ బాటిల్‌లో ఒక దాంట్లో పొడిని కలిపి పెట్టుకున్నారు. రాగ్యానాయక్ వచ్చిన వెంటనే 10వేల రూపాయలు చెల్లించిన లక్కీ, మిగిలిన డబ్బులు నల్గొండ వైజాగ్ కాలనీలో ఉన్న స్నేహితుడు ఇస్తాడని, అక్కడికి వెళ్లి తీసుకుందామంటూ రాగ్యానాయక్‌ను తీసుకొని లక్కీ, మల్లీశ్వరరావులు టాటా నెక్సా న్ కారులో బయలుదేరారు. కాగా మార్గమధ్యలో ఇబ్రహింపట్నం వద్ద మంచినీళ్లు, ఎగ్‌పప్స్ కొనుగోలు చేసిన మల్లీశ్వరరావు వాటిని కారు డిక్కీలో పెట్టాడు. ఇబ్రహింపట్నం దాటిన తరువాత మల్లీశ్వరరావు కారును రోడ్డు పక్కన నిలిపి కారులో ఉన్న ఎగ్‌పప్స్‌తో పాటు తాము నిద్రమాత్రల పొడిని కలిపిన మిల్క్‌షేక్‌ను రాగ్యానాయక్‌కు అందించాడు. మిగిలిన వాటిని లక్కీ, మల్లీశ్వరరావులు తాగారు. నిద్రమాత్రలు కలిసిన మిల్క్‌షేక్‌ను తాగిన రాగ్యానాయక్ కారు వెనుక సీట్లో అపస్మారక స్థితికి చేరుకోగా, కారు నెంబరు ప్లేటు మీద టిఆర్ స్టిక్కర్ అంటించి ఇక్కడి నుంచి నల్గొండ వైజాగ్ కాలనీలో గల మాన్‌సింగ్ వద్దకు వెళ్లారు. అప్పటికే బోటుతో మాన్‌సింగ్ సిద్ధంగా ఉండగా, అతనికి చెల్లించాల్సి న డబ్బులు చెల్లించి, కారులో అపస్మారక స్థితిలో ఉన్న రాగ్యానాయక్‌ను బోటులోకి తరలించేందుకు ప్రయత్నించారు. ముగ్గురి వల్ల కాకపోవడంతో మాన్‌సింగ్ తన స్నేహితుడు చెన్నంపేట బుగ్గతాండకు చెందిన వంకునావత్ బాలోజీ(25)ని పిలిపించాడు. తనను సహాయం అడుగగా, మొదట అతను నిరాకరించాడు. దీంతో 40వేలు చెల్లింస్తామని చెప్పడంతో బాలోజీ ఒప్పుకోగా, మల్లీశ్వరరావు, మాన్‌సింగ్, బాలోజీలు రాగ్యానాయక్‌ను పడవలోకి తరలించారు. లక్కీ కారులో అటువైపు ఎవరూ రాకుండా చూడసాగాడు. ఈక్రమంలో బోటును నాగార్జునసాగర్ నీటిలో 10 కిలోమీటర్ల లోపలికి తీసుకువెళ్లి మ ృతదేహాన్ని నీళ్లలో పడవేశారు. అనం తరం తిరిగి హైదరాబాద్‌కు వచ్చారు. కాగా వీరి పథకంలో భాగంగా రెండు రోజుల తరువాత రోజా వెళ్లి రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో భర్త కనిపించడం లేదని పిర్యాదు చేసింది. కాగా బంధువుల సమాచారంతో రోజాను విచారించగా, పోలీసులకు అసలు విషయం తెలిసింది. దీంతో హత్యకు పథ కం పన్నిన లక్కీ, రోజాలతోపాటు సహకరించిన మల్లీశ్వరరావు, మాన్‌సింగ్, బాలోజీలను అరెస్టు చేసిన రాయదుర్గం పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## అసోం సిఎం బిశ్వశర్మపై దాడి కెసిఆర్ దిగజారుడుతనమే

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను మాట్లాడనీయకుండా టిఆర్ఎస్ నేతలు మైక్ లాక్కోకవడం హేయమైన చర్య అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,ఎంపీ బండి సంజయ్‌కుమార్ తీవ్రంగా ద్వజమెత్తారు. హిందువల సంఘటిత శక్తిని చాటుతూ భారత దేశంలోనే అత్యద్భుతమైన శోభా యాత్రగా సాగే గణేష్ నిమజ్జన ఉత్సవానికి ముఖ్య అతిధిగా వచ్చిన అసోం సిఎంను గౌరవించాలనే కనీస సోయి కూడా లేకుండా టిఆర్ఎస్ నేతలు నీచంగా వ్యవహరించడం సిగ్గు చేటని ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. మెడలో టిఆర్ఎస్ కండువా వేసుకుని టిఆర్ఎస్ నాయకులను ప్రోటోకాల్ లేకుండా పోలీసులు స్టేజీపైకి ఎలా రానిచ్చారని, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఇచ్చే భద్రత ఇదేనా? అని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల పర్యటనలకు వెళుతున్న సిఎం కెసిఆర్ కేంద్రం భద్రత కల్పించకపోతే స్వేచ్ఛగా వెళ్లగలిగేవారా? బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రశాంతంగా తిరగగలరా? అని ప్రశ్నించారు. గణేష్ నిమిజ్జన శోభాయాత్రలో కెసిఆర్‌గానీ, ఆయన కుటుంబ సభ్యులు గానీ ఎక్కడా పాల్గొనలేదని, లక్షలాది మంది పాల్గొనే శోభాయాత్రలో పాల్గొనేందుకు ఆసోం నుంచి వచ్చిన ముఖ్యఅతిధిని అడ్డుకుంటే పరువు పోతుందనే కనీస ఆలోచన లేకపోవడం సిగ్గు చేటని తప్పుపట్టారు.



## బూర్జ పోలీస్‌స్టేషన్ ఘటనలో ముగ్గురి సస్పెన్షన్

జిల్లా ఎస్పీ నుండి ఆదేశాలు

**పాలకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ పోలీస్‌స్టేషన్‌లో అనుమానస్పద మృతి ఘటనలో ఎస్ఐతో పాటు మరో ఇద్దరిని సస్పెండ్ చేస్తూ శుక్రవారం జిల్లా ఎస్పీ జిఆర్.రాధిక ఆదేశాలు జారీ చేశారు. మెజిస్టీరియల్ విచారణ తరువాత ఈ కేసులో సంబంధం ఉందని బాధ్యులను చేస్తే స్టేషన్ హౌస్ అధికారి మహమ్మద్ యాసిన్, హెచ్‌సి పి.లక్ష్మణరావు(రైటర్), మహిళా కానిస్టేబుల్ రాజేశ్వరమ్మలపై సస్పెన్షన్ వేటు వేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈనెల 6వ తేదీన మురపాక మహేష్ అనే దళిత వ్యక్తి బూర్జ పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తెలిసిందే. అయితే ఈ సంఘటన జిల్లాలో తీవ్ర సంచలనమైంది. గతంలో మహేష్ భార్య బూర్జమండలం సుంకరి పేట గ్రామానికి చెందిన శ్రీదేవి ఆత్మహత్యకు పాల్పడిన కేసులో పోలీసులు మహేష్‌ను విచారణ చేస్తున్న సమయంలో. మహేష్ పోలీస్‌స్టేషన్‌లో, పోలీసుల ముందే ఆత్మహత్యకు పాల్పడడం మరణించడం జరిగింది. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు పోలీస్‌శాఖ నానా అగచాట్లు పడడం, రెండు జిల్లాల్లో వున్న పోలీస్ బలగాలను మొత్తం రప్పించి కావలా కాయించడం, చివరకు మెజిస్టీరియల్ విచారణలో కూడా మహేష్ ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎసీ ్స ఎస్టీ సెల్ డిఎస్‌పి బాలరాజు ధృవీకరించారు. అయితే కేసు విచారణ అనంతరం శుక్రవారం జిల్లా ఎస్పీ ఈ ఘటనను బాద్యులను చేస్తూ ఎస్ఐతో పాటు హెచ్‌సి, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయంతో ఆత్మహత్య ఘటనపై అనుమానాలు,సందేహాలకు నివృతి తీరినట్టు అయింది. ఏది ఏమైనా చట్టం తన పని తాను చేసుకుపోతుంది అనడానికి ఈ ఘటన ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా ఐఏఎస్ అధికారి వినోద్‌కుమార్

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంవో)గా యువ ఐఏఎస్ అధికారి వినోద్‌కుమార్‌ను నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు.పూర్తి స్థాయి అదనపు బాధ్యతలతోఈ పదవిలో వినోద్‌కుమార్ కొనసాగుతారు.ఏపీ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ పరిధిలో ఏపీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఉంది.వినోద్‌కుమార్ ప్రస్తుతం ఏపీ హెల్త్ సర్వీసెస్ స్ట్రెంధనింగ్ ప్రాజెక్ట్(ఏపీహెచ్ఎస్ఎస్‌పీ) ప్రాజెక్టు డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో వినోద్‌కుమార్‌కు సమర్ధమైన అధికారిగా గుర్తింపు ఉంది.

# అక్రమ రుణయాప్‌లపై కఠిన చర్యలు తప్పవు



- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** అక్రమ రుణయాప్‌లపై అన్ని రకాల న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అన్ని మంత్రిత్వశాఖలు, ఏజెన్సీలకు సైతం ఇదే విషయమై స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు ఆర్థికమంత్రి తెలిపారు. అక్రమ రుణయాప్‌లపై భారతీయ రిజర్వ్ బ్యాంకుకు లెక్కకు మించిన ఫిర్యాదులు అందాయని దేశంలో ఇప్పటివరకూ 7813 ఫిర్యాదులు వచ్చినట్లు ఆమె తెలిపారు. అలాగే భారత్‌లో అక్రమ రుణయాప్‌లు 1100కిపైగా ఉన్నట్లు రిజర్వ్‌బ్యాంకు గుర్తించింది. లోన్, ఇన్‌స్టెంట్ లోన్, క్విక్‌లోన్ అన్న పదాలతో ఈ రుణయాప్‌లు సామాన్య మధ్యతరగతి ప్రజలను మోసంచేస్తున్నాయని తెలిపారు. ఈ యాప్‌లు సూక్ష్మరుణాలు వంటి వాటిని ఇస్తూ అల్పాదాయ వర్గాలకుటుంబాలను పీడిస్తున్నట్లు ఫిర్యాదులు ఎక్కువయ్యాయన్నారు. అత్యధిక వడ్డీరేట్లతో ఒకదశలో బ్లాక్‌మెయిల్‌చేయడం, భయాందోళనలకు గురిచేయడం వంటివాటికి పాల్పడుతున్నారని నిర్మలా సీతారామన్ చెప్పారు.

అంతేకాకుండా ఎలక్ట్రానిక్స్ ఐటిశాఖ (మైటీ)ని ఇందుకు సంబంధించి న్యాయబద్ధమైన సహేతుకమైన యాప్‌లను క్రోడీకరించి జాబితాను తయారుచేసి ఇవ్వాలనికూడా కోరినట్లు తెలిపారు. రుణయాప్‌ల వేధింపులపై ఆర్థికశాఖ, ఎలక్ట్రానిక్స్ ఐటిశాఖ, ఆర్‌బిఐలు సంయుక్త కార్యాచరణ అమలుచేస్తాయన్నారు. అంతేకాకుండా వీటివల్ల మనీలాండరింగ్, పన్నుల ఎగవేత వంటివాటికి కూడా ఆస్కారం ఉందన్నారు. అలాగే డొల్లకంపెనీలుపెరుగుతాయని, చెలామణిలోలేని నాన్‌బ్యాంకింగ్ ఆర్థికసంస్థలు మళ్లీ తెరపైకి వచ్చేందుకు అవకాశాలున్నాయని, క్రమబద్ధీకరణలేని ఈయాప్‌లవల్ల కస్టమర్ల డేటాభద్రతకు కూడా ముప్పు కలుగుతున్నదన్నారు. అలాగే కొన్ని ఖాతాలను అద్దెకు తీసుకుని మనీలాండరింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్న వైనంపై దృష్టిపెట్టాలని ఆర్‌బిఐకి సూచించామని, ఇప్పటివరకూ నిరర్ధకంగా ఉన్న ఎన్‌బిఎఫ్‌సిలపై కూడా నిఘా పెంచాలనిఆ దేశించినట్లు తెలిపారు. కస్టమర్లు, బ్యాంకు ఉద్యోగులు, దర్యాప్తుసంస్థలు ఇతరత్రా అన్నివర్గాలను కూడా అప్రమత్తంచేస్తున్నట్లు ఆర్థికమంత్రి వివరించారు. ఏసంస్థపైన అయినా అవకతవకలకు పాల్పడినట్లు ఫిర్యాదులు అందితే విచారణజరిపి కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆర్థిక మంత్రి హెచ్చరించారు.

# భారీ యాక్షన్‌తో పవర్‌ఫుల్‌గా..

బాలీవుడ్ స్టార్ హీరోలు హృతిక్ రోషన్, సైఫ్ ఆలీ ఖాన్ హీరోలుగా పుష్కర్ గాయత్రీ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'విక్రమ్ వేద'.. ఇటీవల తమిళంలో రిలీజ్ అయిన సూపర్‌హిట్ మూవీ విక్రమ్ వేదకు రీమేక్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని ఎస్.శశికాంత్, చక్రవర్తి, రామచంద్ర, వివేక్ అగర్వాల్, భూషణ్ కుమార్ సంయుక్తంగా నిర్మించారు. మొదటి నుంచి అందరిలో ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. ఈ మూవీ ఫస్ట్‌లుక్ టీజర్‌కు ఇప్పటికే విడుదలై మంచి స్పందన రాబట్టాయి.. గురు




వారం అధికారికంగా థియేట్రికల్ ట్రైలర్‌ను యూనిట్ విడుదలచేసింది.. ఇక ఎంతో పవర్‌ఫుల్‌గా ఇంటెన్స్‌గా భారీ యాక్షన్ అంశలతోసాగిన ఈట్రైలర్‌లోహృతిక్ రోషన్, సైఫ్ ఆలీఖాన్ ఇద్దరూ కూడ అద్భుతంగా ఆకట్టుకున్నారు. ముఖ్యంగా సామ్ సిఎస్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌లో ఎంతో బాగుండటంతోపాటుయాక్షన్, ఫైట్స్, ఛేజింగ్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయి.. సిఎస్ వినోద్ ఫొటోగ్రఫీ అందించిన ఈ మూవీ యొక్క ఒరిజినల్ వెర్షన్‌ను తెరకెక్కించిన దర్శక ద్వయం పుష్కర్ గాయత్రీ, దీన్ని బాలీవుడ్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా కొద్దిపాటి మార్పులతో తెరకెక్కించినట్టు తెలిసింది.. ప్రస్తుతం యూట్యూబ్‌లోమంచి వ్యూస్‌తో దూసుకెళుతున్న విక్రమ్ వేద ట్రైలర్, మూవీపై ఒక్కసారిఅంచనాలు పెంచేసింది.. ఈచిత్రం సెప్టెంబర్ 30న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# స్టార్ హీరో సూర్య ..42 విశేషాలు




తమిళస్టార్ హీరో సూర్య తెలుగులోకూడ అపారమైన అభిమానులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.. రీసెంట్‌గా వచ్చిన విక్రమ్ మూవీలో సాలిడ్ క్యామియోతో తెలుగులో కూడ మంచి స్పందన రాబట్టుకున్నారు.. ఆయన హీరోగా పలు క్రేజీ ప్రాజెక్టులు ఒకదాని తర్వాత ఒకటి చేయగా, రీసెంట్‌గా దర్శకుడు శివతో తన 42వ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు.. ఇపుడు ఈక్రేజీ ప్రాజెక్టునుంచి మేకర్స్ ఆసక్తికరమైన ఆప్‌డేట్ అందించారు. శుక్రవారం ఈసినిమాకు సంబంధించి సాలిడ్‌మోషన్ పోస్టర్ టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అభిమానుల్లో ఈ అప్‌డేట్ మరింత ఆసక్తిని రేపుతోంది.. చాలా కాలం తర్వాత దేవిశ్రీ ప్రసాద్ సూర్యకు ఈచిత్రంతో సంగీతం అందించబోతున్నారు.

# ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్....




నాగశౌర్య హీరోగా ఐరా క్రియేషన్స్ బ్యానర్‌పై ఉషా మూల్పూరి నిర్మాతగా అనీష్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్నతాజా చిత్రం 'కృష్ణ వ్రింద విహారి'.. షెర్లి సెటియా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈమూవీకి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. రాహుల్ రామకృష్ణ, సత్య, వెన్నెల కిశోర్, రాధికా శరత్‌కుమార్ తదితరులు నటిస్తున్నారు. రొమాంటిక్ కామెడీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపొందుతున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. మూవీపై ఆసక్తి పెంచింది.. కాగా ఈమూవీ థియేట్రికల్ ట్రైలర్‌ను సెప్టెంబర్ 10న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు..సాయి శ్రీరామ్ సినిమాటోగ్రాఫర్‌గాపనిచేస్తున్నారు. మూవీ హీరోగా నాగశౌర్యకు మరింత పేరు తెచ్చిపెడుతుందని యూనిట్ అంటోంది.. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 23న భారీస్తాయిలోథియేటర్లలోరిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.



# 'అజయ్‌గాడు' ఫస్ట్ లుక్ రిలీజ్



ఇటీవల విశ్వక్‌తోముద్ర వేసిన అజయ్ కతుర్వార్ తన రాబోయే చిత్రంతో ప్రేక్షకులను ఉత్తేజపరి చేందుకు సిద్ధమయ్యారు.. ఆయన ఇటీవల తనరాబోయే చిత్రానికి సంబందించిన సమాచారానిన సోషల్‌మీడియాలో పంచుకున్న సంగతి తెలిసిందే.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఫస్ట్ లుక్‌ను గురువారం రిలీజ్ చేశారు. టాలెంటెడ్ యంగ్ హీరోసత్యదేవ్ ఫస్ట లుక్ , టైటిల్‌ను ఆవిష్కరించారు. అనంతరం టీంకు శుభాకాంక్షలు తెలిపారు. అజయ్‌గాడు అనే టైటిల్ అందరినీ ఆకట్టుకుంటోంది.. అజయ్ కతుర్వార్ ఇపుడు తన ఫస్ట్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. త్వర లోనే ఫైర్ టీజర్‌ను కూడ విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ ఉత్తేజకరమైన ప్రాజెక్టుకు అజయ్ కుతుర్వార్ దర్శకత్వం వహించారు.. చందనా కొప్పిశెట్టి సహకారంతో అజయ్ కుమార్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై స్వయంగానిర్మించారు. అందాల భామలు భానుశ్రీ, శ్వేతా మెహతా హీరోయిన్లుగా నటిస్తున్నారు. అజయ్ నాగ్, హర్ష హరి జాస్తి సినిమాటో గ్రఫీ అందిస్తున్నారు.. రాగాల 24 గంటల్లో, అలాంటి సిత్రాలు..వంటి అనేక ఇతర చిత్రాల్లో ముఖ్యపాత్రల్లో కన్పించిన తర్వాత ఆయన తిరిగి ఈచిత్రంతో ప్రేక్షకుల మందుకు రాబోతున్నారు.



## 'గాడ్‌ఫాదర్' నుంచి నయన్ లుక్

మెగాస్టార్ చిరంజీవి క్రేజీ ప్రాజెక్టు 'గాడ్‌ఫాదర్' కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పవర్‌ఫుల్ రోల్ పోషిస్తు న్నారు. అలాగే చాలా మంది ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

మెగాస్టార్ చిరంజీవి తొలిసారి ఈచిత్రంలో సాల్ట్ అండ పెప్పర్ లుక్‌లో కన్పిస్తున్నారు.. చిరంజీవి పాత్రను పరిచయం చేస్తూ ఇటీవల విడుదలైన గ్లింప్స్, టీజర్‌కు మంచి స ్పందన వచ్చింది.. కాగా గురువారం ఈసినిమాలో నయనతార పాత్ర ఫస్ట్‌లుక్‌ను రివీల్ చేశారు. ఇందులో ఆమె సత్యప్రియ జైదేవ్ పాత్రను పోషిస్తున్నారు.. నయనతార కాటన్ లినెన్ చెకర్డ్ చీరలో సాంప్రదాయకంగా కన్పిస్తోంది.. టైప్‌రైటర్‌లో లెటర్‌ను రెడీచేస్తూ ఇంటెన్స్‌లుక్‌లో కన్పించింది.. త్వరలోనే చిత్ర యూనిట్ మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయనున్నారు. పూరి జగన్నాధ్, సత్యదేవ్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రానికి మోహన్‌రాజా దర్శకత్వం వహిస్తుం డగా, ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ నిర్మిస్తున్నారు. కొణిదెల సురేఖ సమర్పిస్తున్నారు. భారీ స్థాయిలో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది అక్టోబర్ 5న దసరా కానుకగా విడుదల కానుంది.




## ఫ్యాన్స్‌కు గ్లామర్ ట్రీట్



మంచి క్యారెక్టర్లతోమలయాళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఐశ్వర్యలక్ష్మి.. హీరోయిన్‌గానే కాకుం డా చాలా సినిమాల్లో మంచి బలమైన పాత్రల్లో ఆమె మెప్పిం చారు.. భాషతో సం బంధం లేకుండా దక్షిణాదిన బిజీగా మారారామె.. మలయా ళంలో ఏడాదిలో ఏకాఎకిన నాలుగు సినిమాలు చేస్తున్నారు.. ఇపుడు తెలుగు, తమిళంలో కూడ బిజీ అయ్యారామె.. ప్రస్తుతం పొన్నియన్ సెల్వన్ అనే సినిమాలో ప్రత్యేక పాత్రలో ప్రేక్షకులను మెప్పించ నున్నారు.. కాగా సోషల్‌మీడియాలో ఈ బ్యూటీ పోస్ట్‌చేస్తున్న గ్లామరస్ ఫొటోలు నెటిజన్లకు ఆకట్టుకుం టున్నాయి..తాజాగా ఈ భామ చీరలోగ్లామర్ ట్వీట్‌ను అభిమానులకు అందించింది..

# హాలీవుడ్ ప్రముఖ ఫెస్ట్‌లో దర్శకధీరుని సినిమాలు

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ఇండియన్ సినిమా రూపు రేఖలను మార్చివేసిన ఘనత దక్కించుకున్న సంగతి తెలిసిందే.. తన సినిమాలో రానున్న రోజుల్లో భారీ మొత్తంలో సీక్వెన్స్‌ను అలాగే ఎన్నో పాన్‌ఇండియా సిని మాలు ప్రంచ వ్యాప్తంగా గుర్తింపుతెచ్చుకునే దర్శకునిగా నిలిచారాయన.. ఆయన



స్ఫూర్తితో ఎంతోమంది యువ దర్శకులతోపాటు సీనియర్ దర్శకులు కూడ సీక్వెల్స్‌ను చేస్తున్నామని బహిరంగంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా రాజమౌళి తాజాగా తెరకెక్కించిన బ్లాక్ బస్టర్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్ హాలీవుడ్ స్థాయిలో భారీఎత్తున గుర్తింపు తెచ్చుకుంది కూడ .. తాజాగా యుఎస్‌లో జరగబోయే హాలీవుడ్ ప్రముఖ ఫిల్మ్ ఫెస్టివల్ బియాండ్ ఫెస్ట్‌లో మన రాజమౌళి చేసిన సినిమాల్లో కొన్ని ప్రదర్శించబోతు న్నారు.. భారీసంఖ్యలో ఆడియెన్స్ పాల్గొననున్న ఈ ఫెస్ట్‌లో ఈనెల 30న ఆర్‌ఆర్‌ఆర్ థియేటర్ ఐమ్యాక్స్‌లో ప్రదర్శించనున్నారు. తదుపరి మూవీగా అక్టోబర్ 1న ఈగ, బాహుబలి పార్ట్ 1,2 , అక్టోబర్ 21న మగధీర, 23న మర్యాదరామన్న చిత్రాలు అక్కడే ప్రదర్శించనున్నారని తెలిసింది.

# సూపర్‌గుడ్ ఫిల్మ్స్ 'టాప్ గేర్'



పవర్‌హౌస్ ఆఫ్ టాలెంట్ ఫహద్ ఫాసిల్ 'పుష్ప'తో టాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు.. ఫహాద్ తన తదుపరి చిత్రం కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిల్మ్స్‌తో పనిచేయటానికి సిద్ధంగా ఉన్నారు.. ప్రొడక్షన్ హౌస్‌లో వస్తున్న 96వ చిత్రమిది.. సుదీప్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రానికి టాప్ గేర్ అనే టైటిల్ ను క్రటించారు.. టైటిల్ పోస్టర్‌లో లుంగీ కట్టుకున్న ఫహాద్ జీపుపై నిలబడి ప్రజలకు అభివాదంచేస్తూ కన్పించారు. పోస్టర్‌లో సూచించినట్టుగా టాప్ గేర్ మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.. కాగా శుక్రవారం నుంచి కసినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఆర్‌బిచౌదరి సమర్పణలో అత్యంత భారీ బడ్జెట్ నిర్మాణ విలువతో రూపొందనుంది.. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు., సాంకేతిక నిపుణుల వివరాలనుత్వరలో ప్రకటించనున్నారు.

# బ్యూటీకి లక్కీ ఛాన్స్!



రొమాంటిక్ లవ్‌స్టోరీగా ఆషిఖి, ఆషిఖి2 ఎంతటి సంచలన విజయాలు సాధించాయో తెలిసిందే.. ఇపుడు ఆషిఖి3 చిత్రీకరణకు రంగం సిద్ధమవుతోంది.. ఈచిత్రంలోనటించే హీరోయిన్ ఎవరనేదానిపై చాలా రోజులుగా ఆసక్తిగా మారింది.. తాజా సమాచారం ప్రకారం ఈచిత్రంలో బిగ్‌బాస్ ఫేం షెహనాజ్ గిల్ హీరోయిన్‌గా నటించనుందనే ప్రచారం సాగుతోంది.. కాగా దేశంలో ఎక్కువమంది ఫాలోవర్స్ ఉన్న నటిగా ఆమెపేర్కొంది ప్రస్తుతం ఈ భామ సల్మాన్ ఖాన్‌తో 'భాయిజాన్' అనే చిత్రంలో నటించటంతో హాట్ టాపిక్ అయ్యింది.. కాగా ఆషిఖి3 భామగా షెహనాజ్ ఎంపికైందనే టాక్ విన్పిస్తోంది. .పూర్తి వివరాలు తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# 'అలిపిరికి అల్లంత దూరంలో..'

కాస్కేడ్‌పిక్చర్స్ పతాకంపై నూతన నటుడు రావణ్ నిట్టూరు హీరోగా రమేష్ డబ్బుగొట్టు, రెడ్డి రాజేంద్ర.పి నిర్మిస్తున్న చిత్రం 'అలిపిరికి అల్లంత దూరాన'.. స్టార్ డైరెక్టర్ నందిని రెడ్డి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన ఆనంద్.జె ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రాబర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రం టీజర్‌నువిడుదలచేశారు.. నిముషం 50 సెకన్ల నిడివిగల టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. టీజర్‌లో కథా నేపథ్యాన్నిచాలా ఆసక్తికరంగా రివీల్ చేశారు. తిరుపతిలో ఫొటోల షాపు పెట్టుకోవాలని తపించే హీరో, అతనికి ఒక అందమైన ప్రేమకథ, సరదాగా సాగిపోతునన అతని జీవితాన్ని ఒక మనీబాగ్ ఊహించని మలుపు తిప్పుతుంది.. ఈ క్రమంలో వచ్చిన సంఘటనలు కథపైచాలా క్యూరియా సిటీని పెంచాయి.. రావణ్ అద్భుతమైన నటన కనబరిచారు.. టీజర్‌లో కన్పిం చిన మిగతా నటీనటులంతా చక్కని అభినయం కనబరిచారు. టీజర్ ఫణి కళ్యాణ్ అందించిన నేపథ్య సంగీతం బ్రిలియంట్‌గా ఉంది.. డిజికె కెమెరా పనితనం డీసెంట్‌గా ఉంది.. తిరుపతి నేపథ్యంలో వస్తున్న ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి... ఇప్పటికే విడుదలైన మా తిరుపతి ..పాటకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. మా తిరుపతి పాట రిలీజ్ అయిన రోజు నుంచి వరుసగా12 రోజులుటాప్ ట్రెండింగ్‌లో ఉంటూ 30లక్షలు పైగా వ్యూస్‌ను సాధించి చార్ట్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.. నూతన దర్శకుడు ఆనంద్ తన తొలి సినిమాతోనే తనకంటూ ప్రత్యేక మార్క్ చూపించబోతున్నారని ప్రమోషనల్ మెటీరియల్ చూస్తే అర్థమవుతోంది.. నూతన నటీనటులతో నిర్మిస్తున్న చిత్రంలో శ్రీ వికిత, అంతకృతషా, బొమ్మకంటి రవీందర్, అమృత వర్షిణి లహరి గుడివాడ కీలకపాత్రల్లో నటిస్తున్నారు..



మేని మెరుపును సొంతం చేసుకోవడానికి మీరు చేయని ప్రయత్నమంటూ లేదా? జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడానికి రకరకాల సబ్బులు వాడుతున్నారా? మొటిమల్ని నివారించుకోవడానికి పలు రకాల క్రీమ్‌లు రాసుకుంటున్నారా? అయితే మీ వంటగదినే బ్యూటీపార్లర్‌లా మార్చుకుంటే ఈ

# ఓపిక ఉంటే.. వంటగదే బ్యూటీ పార్లర్..



సమస్యలన్నింటినీ ఇట్టే అధిగమించవచ్చు. అవును.. వంటగదిలో లభించే కొన్ని సహజ సిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన ఫేస్‌ప్యాక్స్ వాడితే ఇలాంటి చర్మ సమస్యలు దూరమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటంటే..

**గుమ్మడితో గుబాళించే అందం..** కావల్సినవి: బాగా పండిన గుమ్మడి పండు గుజ్జు-2 చెంచాలు,ర తేనె- అరచెచా, పాలు - అర చెంచా, దాల్చిన చెక్క పొడి- పావు చెంచా. తయారీ : ముందుగా గుమ్మడి పండు గుజ్జును ఒక పాత్రలో తీసుకోవాలి. దీనిలో తేనె, పాలు దాల్చిన చెక్క, పొడి వేసి ముద్దగా కలుపుకోవాలి.



**షేషియల్ ఇలా...** ముందుగా ముఖాన్ని శుభ్రపరచుకొని కొద్దిసేపు ఆరనివ్వాలి. తర్వాత తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని 15 నుంచి 20 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకొని మెత్తటి గుడ్డతో తుడుచుకోవాలి. ఈ విధంగా 15 రోజుల పాటు క్రమం తప్పకుండా చేస్తే మీ ముఖం కాంతివంతమవుతుంది. గుమ్మడి పండులో విటమిన్‘ఎ’ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కంటికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖంపై మొటిమలు పోయి చర్మం మృదువుగా మారుతుంది.

**ఈస్ట్ పౌడర్‌తో ఇలా...**

**కావాల్సినవి :** కోడిగుడ్డు - ఒకటి, ఈస్ట్ పౌడర్- రెండు చెంచాలు, కలబంద గుజ్జు-ఒక చెంచా.

**తయారీ :** ముందుగా కోడిగుడ్డు తెల్లసొనను ఒక పాత్రలో తీసుకోవాలి. దానిలో ఈస్ట్ పౌడర్, కలబంద గుజ్జు వేసి ముద్దగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా ...** ముందుగా తయారు చేసి పెట్టుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఓ అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రంగా



కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది.

**ఓట్స్‌తో...** కావాల్సినవి : ఓట్స్ - ఒక చెంచా, మీగడ లేని పెరుగు-మూడు చెంచాలు, తేనె-ఒక చెంచా.

**తయారీ :** మెత్తగా పొడి చేసిన ఓట్స్‌లో పెరుగు, తేనె వేసి ముద్దగా అయ్యేంత వరకు బాగా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా!...** ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఈ ఫేషియల్ వల్ల చర్మానికి మృదుత్వం, తాజాదనం వస్తాయి.

**కోడిగుడ్డుతో కోమలంగా...** కావాల్సినవి : కోడిగుడ్డు-ఒకటి, నిమ్మరసం-ఒక చెంచా, పెరుగు-ఒక చెంచా,

**తయారీ :** ముందుగా కోడిగుడ్డులోని తెల్ల సొనను వేరు చేసి ఒక పాత్రలోకి తీసుకోవాలి. దీనిలో నిమ్మరసం, పెరుగు వేసి బాగా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా...** ముందుగా తయారు చేసి పెట్టుకున్న మిశ్రమాన్ని ముఖానికి పట్టించి దాదాపు 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత



గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా కనీసం వారం రోజులపాటు క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ చర్మంపై ఉండే జిడ్డు తొలగిపోయి కోమలంగా తయారవుతుంది. ❑

# అత్యధిక కాలం పాలించిన సామ్రాజ్ఞిగా ఎలిజబెత్



బ్రిటన్‌ను అత్యధిక కాలం పరిపాలించిన రాణి ఎలిజబెత్-2 (96) గురువారం స్కాట్‌లాండ్‌లోని బల్మోరల్ క్యాజిల్‌లో కన్నుమూశారు. బ్రిటన్‌కు ఆమె ఏకంగా 70 ఏళ్లపాటు మహారాణిగా వ్యవహరించారు. ‘ఈ గురువారం మధ్యాహ్నం బల్మోరల్‌లో రాణి ప్రశాంతంగా తుదిశ్వాస విడిచారు. ఆ విషయం తెలిసిన ఆ దేశంతో పాటు దానితో అనుబంధమున్న చాలా దేశాలు విషాదంలో మునిగిపోయాయి. రాణి మరణంతో ఆమె పెద్దకుమారుడు. వేల్స్ మాజీ యువరాజు ఛార్లెస్ నూతన రాజుగా, 14 కామన్వెల్త్ దేశాలకు దేశాధినేతగా వ్యవహరించనున్నారు. రాణి మరణం దేశానికి, ప్రపంచానికి తీరనిలోటని ఛార్లెస్, ప్రధాని లిజ్ ట్రస్ అభివర్ణించారు. ఆమె మరణం పట్ల పలువురు దేశాధినేతలు, ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఎలిజబెత్-2 తన నాయకత్వంలో బ్రిటిష్ జాతికి స్ఫూర్తినందించారని భారత ప్రధాని మోదీ తన సంతాప సందేశంలో కొనియాడారు. ఆమె దృఢమైన నేతగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు. బ్రిటన్ రాజుగా ఇకపై ప్రిన్స్ ఛార్లెస్ వ్యవహరించనున్నారు. పట్టాభిషేకానికి మాత్రం కొన్ని నెలల సమయం పడుతుందని భావిస్తున్నారు. దీనికి అనుసరించే ప్రక్రియ సుదీర్ఘంగా ఉండడం ఒక కారణం. రాజు లేదా రాణి కన్నుమూత తర్వాత 24 గంటల్లో వారసుడిని ప్రకటించాల్సి ఉంటుంది. దీని నిమిత్తం సీనియర్ మంత్రులు, న్యాయమూర్తులు, మత పెద్దలు సమావేశమవుతారు. ఆ తర్వాత పార్లమెంటును సమావేశపరుస్తారు. శాసనకర్తలంతా కొత్త రాజుకు తమ విధేయత ప్రకటిస్తారు. ఆ తర్వాత అధికారికంగా ప్రకటన వెలువరిస్తారు. అనువంశిక రాజరిక చట్ట నిబంధనలు ప్రకారం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

**తరతరాలకూ సుపరిచితురాలు ..**

యావత్ ప్రపంచానికి తరతరాలకూ సుపరిచితురాలు.. క్వీన్ ఎలిజబెత్-2. ఆమె పూర్తిపేరు ఎలిజబెత్ అలెగ్జాండ్రా మేరీ. డ్యూక్ ఆఫ్ యార్క్ అయిన ప్రిన్స్ ఆల్బర్ట్ అయిన భార్య లేడీ ఎలిజిబెత్ బోవెస్-లియాన్‌ల పెద్దకుమార్తె. 1926. ఏప్రిల్ 21న లండన్‌లో జన్మించారు. తండ్రి మరణంతో, యునైటెడ్ కింగ్‌డమ్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్, నార్తర్న్ ఐర్లండ్‌లకు 1952, ఫిబ్రవరి 6న మహారాణిగా లాంఛనప్రాయ బాధ్యతలు చేపట్టారు. ఏడు దశాబ్దాలకుపైగా పాలించారు. 21 ఏళ్ల వయసులోనే కామన్వెల్త్ దేశాల సేవకు తన జీవితాన్ని అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు.

**విక్టోరియా రికార్డును బద్దలు కొట్టి...** క్వీన్ విక్టోరియా పాలన (63 సంవత్సరాల 7 నెలల 2 రోజులు) రికార్డును బద్దలు కొడుతూ బ్రిటన్‌ను అత్యధిక కాలం పాలించిన రాణిగా 2015లోనే ఎలిజబెత్-2 రికార్డు సృష్టించారు. గురువారం నాటికి 70 ఏళ్ల 7 నెలల 3 రోజులు పాలించారు. తన హయాంలో 4 వేలకుపైగా చట్టాలకు ఆమె ఆమె ముద్ర వేశారు.

**భారత ఆతిథ్యానికి ముగ్ధురాలై...**

మహారాణి హోదాలో వందకు పైగా దేశాల్లో ఎలిజబెత్-2 పర్యటించారు. అత్యధికంగా 22 సార్లు కెనడాకు వెళ్లారు. భారత్‌లో మూడు పర్యాయాలు (1961, 1983, 1997)



పర్యటించారు. ఇక్కడి ఆతిథ్యానికి ముగ్ధులయ్యారు. ఎలిజబెత్-2 నేతృత్వంలో మొత్తం 15మంది బ్రిటన్ ప్రధానులు సేవలు అందించారు. చైనాను సందర్శించిన, అమెరికాలో ప్రతినిధుల సభను ఉద్దేశించి ప్రసంగించిన తొలి బ్రిటిష్ మహారాణిగానూ చరిత్ర సృష్టించారు. భర్త ప్రిన్స్ ఫిలిప్‌తో 73 ఏళ్లపాటు కలిసి జీవించి మరో రికార్డు సృష్టించారు. గత ఏడాది ఏప్రిల్‌లో 99 ఏళ్ల వయసులో ఆయన మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ దంపతులకు నలుగురు సంతానం. ❑

# అమ్మే తీర్చాలి..



**అమ్మయిలకి నెలసరి మొదలైనప్పటి నుంచీ బోలెడు సందేహాలు. తల్లిని అడగడానికేమో మొహమాటం. దాంతో నెట్‌లో సమాచారం వెదుకుతోంది. ఇలాంటి సందర్భం ప్రతి టీనేజ్ అమ్మాయికి ఎదురవుతుంది. ఆడపిల్లల సందేహాలను అమ్మే తీర్చాలి. ఆ స్వేచ్ఛను వారికి ఇవ్వాలంటున్నారు మానసిక నిపుణులు.**

**ప్రేమగా...**

ఎదిగే క్రమంలో ఆడపిల్లకు శరీరంలో కలిగే మార్పులను తల్లి ఎప్పటికప్పుడు చెప్పాలి. టీనేజ్‌లోకి అడుగుపెట్టడం నుంచి హార్మోన్ల మార్పుల వరకు వివరించాలి. చదువుకునే వయసులో ఇలాంటి విషయాలెందుకని భావించొద్దు. అలా చేస్తే వారి భవిష్యత్తుకు ఆటంకంగా మారే ప్రమాదం ఉంది. ఆడపిల్లగా నాకే శరీరంలో ఇన్ని మార్పులెందుకు అని భావించే ఆడపిల్లలకు ఇది ప్రకృతి సిద్ధమైందని అర్థమయ్యేలా చెప్పే బాధ్యత తల్లిదే. ప్రేమగా, మృదువుగా వివరిస్తే పిల్లలకు తమ శరీరం గురించి తెలుసుకునే అవకాశం ఉంటుంది. నెలసరిలో వచ్చే నొప్పివంటి అసౌకర్యాలను ఎదుర్కోవడానికి వారు సిద్ధపడతారు.

**తప్పించుకోవద్దు... ..**

పిల్లలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి కొందరు తల్లులు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇది చాలా తప్పు. ఏ అంశమైనా వారు అడిగినప్పుడు పూర్తిగా వివరించాలి. అలాకాకుండా ‘అలాంటి సందేహాలు అడగొద్దు తప్పు. ఇంకెప్పుడూ ఇలా మాట్లాడకు’ అని ఆదిలోనే ఆపేస్తే, వారు అయోమయంలోకి జారిపోతారు. మనసునిండా ఎన్నో ప్రశ్నలున్నా.. పైకి అడగలేక లోలోపల సతమతమవుతారు. అది వారి కెరీర్‌పైనా ప్రభావం చూపుతుంది. అందుకే అప్పుడే వారి సందేహాలకు సమాధానా లను చెబితే చిన్నారి మనసు తేలికవుతుంది.

**వాస్తవం ....**

నెలసరి ప్రారంభమవడం, ఆ సమయంలో శరీరంలో జరిగే మార్పులు, వ్యక్తిగత శుభ్రత.. ఇలా అన్నింటి గరించివిడమరచి చెప్పాలి. యుక్తవయసులోకి అడుగుపెడుతున్న అమ్మాయికి లైంగిక విజ్ఞానం గురించి మెల్లిమెల్లిగా చెప్పాలి. శరీరంలో జరిగే జీవక్రియలతో పాటు ఎదుర్కోవాల్సిన సవాళ్లనూ అనుభవాలతో కలిపి వివరించగలిగితే చాలు. నిర్భయంగా ముందుకు అడుగేస్తారు. ❑

# ఒత్తిడిని జయించేందుకు..

మానసిక ఒత్తిడి ఆరోగ్యం మీద, రోజూవారి పనులమీద తీరవ మైన ప్రభావం చూపుతుంది. ఒత్తిడి తాలూకు లక్షణాలను గమనిస్తూ, ఆహారంతో పాటు జీవనశైలి పరంగ కొన్ని మార్పులు చేసుకుంటూ నిపుణుల సలహాలు పాటిస్తూ ఎవరికి వారు సొంతంగా ఈ సమస్యను అధిగమించవచ్చని అంటున్నారు క్లినికల్ సైకాలజిస్ట్. ఒత్తిడిని జయించేందుకు కొన్ని సూచనలు....



- ముందుగా చేయాల్సిందేమంటే మీ భావాలను, మీరు దిగులుగా ఉండడాన్ని ఒప్పుకోవాలి. అప్పుడే ఒత్తిడి నుంచి బయటపడేందుకు చర్యలు మొదలుపెట్టడం సాధ్యమవుతుంది.
- ఎల్లప్పుడూ సానుకూల ఆలోచనలతో ఉండాలి. ప్రస్తుతం మీరు చేయగలిగే పనులు మీద దృష్టి పెట్టాలి.
- ఏది శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అలానే ఒత్తిడికి సరైన చికిత్స స్నేహితులు, కుటుంబసభ్యుల సహకారంతో బయట పడొచ్చనే సంగతి మరచిపోవద్దు.
- మానసిక ఒత్తిడికి గురయిన ప్పుడు బయటకు మాట్లాడటం చాలా ముఖ్యం. ఎలాంటి భయాలు పెట్టుకోకుండా మీ పరిస్థితి గురించి వివరించి, తొందరగా నిపుణులు సాయం తీసుకోవాలి.
- ఆహారం, నిద్ర విషయంలో సమయ పాలన కచ్చితంగా పాటించాలి. దీంతో మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. అలానే గట్టిగా శ్వాసతీసుకోవడం ద్వారా కొంత తేలికగా అనిపిస్తుంది
- మిమ్మల్ని మీరు ప్రోత్సహించు కునేందు కు మీ అభిరుచులను కొనసాగిం చాలి. మీ పెంపుడు జంతువుతో ఆడు కోవడం నచ్చిన సంగీతం వినడం, వంటచేయడం.. ఇలా మీకు ఇష్టమైన పనులు చేయడం ద్వారా ఒత్తిడి ప్రభావం తగ్గిపోతుంది.
- సరైన ఆహార తీసుకోవడంతో పాటు రోజూ వ్యాయామం చేయాలి. ❑

**చెలి చిట్కా**



జిడ్డు చర్మతత్వం ఉన్నవారు వేడి నీళ్లతో ముఖం కడుక్కోవడం మంచిది కాదు. చల్లటి నీటితో శుభ్రపరచుకొంటే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది. ❑

# బాదం బర్ఫీ



**కావలని నవి :** బాదం పలుకులు - ముప్పావు కప్పు, పంచదార- ముప్పావు కప్పు, వేడినీళ్లు - ఒక కప్పు, కుంకుమ పువ్వు కలిపిన పాలు - రెండు టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి - అర టీస్పూన్.

**తయారీ విధానం :** ముందుగా ఒక బౌల్‌లో వేడి నీళ్లు పోసి బాదం పలుకులను అందులో వేసి ఒక గంట పాటు నానబెట్టుకోవాలి. తరువాత వాటి పొట్టు తీసి పక్కన పెట్టుకోవాలి. బాదం పలుకు లు తడి లేకుండా ఆరిన తరువాత మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. స్టవ్‌పై మరొక పాన్ పెట్టి పంచదార తీసుకుని కొద్దిగా నీళ్లు పోసి పంచదార పానకం తయారుచేసు కోవాలి. పానకం చిక్కగా అయిన తరువాత అందులో రెడీ చేసి పెట్టు కున్న బాదం పలుకుల పొడి, యాలకుల పొడి, కుంకుమపువ్వు కలిపిన పాలు పోయాలి. చిన్నమంటపై కాసేపు ఉంచుకుని దింపు కోవాలి. బాదం మిశ్రమం చల్లారిన తరు వాత ముక్కలుగా కట్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❑

# శ్రీలక్ష్మీదేవి కటాక్షం

లక్ష్మీదేవి క్షీర సాగరంలో జనియించిన పుత్రిక కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి అష్ట ఐశ్వర్యములు ప్రసాదించే అపురూప సౌందర్యలహరి శ్రీ లక్ష్మీదేవి లక్ష్మీదేవి కరుణా కటాక్షాలు ఉంటే చాలు. మనిషికి సకల సౌభాగ్యములు సిద్ధించగలవు. శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి, అష్టఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. కోట్లానుకోట్ల భక్తులకు కొంగుబంగారం. శ్రీ లక్ష్మీదేవి, పరమ నిష్టతో ఆదరిస్తే శ్రీలక్ష్మి ప్రసన్నం కాగలదు. సుఖ సంతోషాలతో తులతూగే వారింట నిత్యం లక్ష్మీదేవి నివసిస్తుంది. తొలి సంధ్య, మలిసంధ్య నిదురపోకుండా, వుంటూ శాంత స్వభావంతో మాట్లాడేవారింట శ్రీలక్ష్మీదేవి నివసిస్తుంది. ఉదయం లేవగానే సూర్యోదయం కాక మునుపే వాకిట్లో ముగ్గు వేసి గడపకు పసుపు, కుంకుమ పెట్టి పరిశుభ్రత పాటించాలి. నెమ్మదిగా మాట్లాడే వారి ఇంట, సత్య ధర్మ పాటించే వారి ఇంట, ధనమును గౌరవించే వారికీ శ్రీ లక్ష్మీదేవి కరుణిస్తుంది కనుక అష్ట లక్ష్మి ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలిస్తే లక్ష్మి దేవి కరుణాకటాక్షంబు లభించగలవు. గోమాతను పూజించే వారింట, బంగారంలోను, లక్ష్మీదేవి నివసిస్తుంది. శుక్రవారం, మంగళవారం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరం దసరా పండుగ దేవి నవరాత్రి సమయాలతో దుర్గా, లక్ష్మి, సరస్వతి దేవతలను ముగ్గురినీ రోజూ ఆరాధిస్తారు.



ఈ పండుగలలో లక్ష్మీదేవి ఆరాధన ప్రధాన ఆచారం అష్టలక్ష్మి దేవి ప్రతిరూపంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మిలు కలవు. కొత్తగా శుభకార్యములలో శ్రీలక్ష్మీదేవిని పూజిస్తారు. ఆరాధిస్తారు. అదేవిధంగా అక్షయ తృతీయ పండుగనాడు సైతం శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. సత్య వంతుల యందు, తామర పువ్వులు, ఏనుగు దీపములు మంగళకరమైన వస్తువుల యందు, తెల్లని వస్తువులు, సువర్ణ ఆభరణములు యందు ప్రతి నిత్యం సంతోషం వెల్లి విరిసే ఇంట లక్ష్మీదేవి నివసిస్తుంది.

ఆధ్యాత్మికం

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**

# కెరియర్‌లో అభివృద్ధి..

**బృందంతో కలిసి పని చేసే ఉత్తమ పద్ధతుల్ని తెలుసుకుని ఆచరణలో పెట్టాలి. వాటిని పై వారికి సమర్థంగా వివరించాలి. ఇలాంటి పరిస్థితుల్లో చెప్పే సమాధానాల కెరియర్‌లో అభివృద్ధిని నిర్దేసిస్తాయి అని నిపుణులు తెలుపుతున్నారు....**

**సత్ఫలితాలకు...** ఉద్యోగంలో నెలకు 160 గంటలు సహోద్యోగులు, బృందంతో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. అంటే ఏడాదికి దాదాపు 2000 గంటలకన్నా ఎక్కువసేపు కాలం అన్నమాట. ఈ సమయాన్ని సక్సెస్‌ఫుల్‌గా మార్చుకోవాలంటే ముందుగా చేసే ఉద్యోగాన్ని ప్రేమించాలి. అక్కడి వాతావరణానికి తగినట్లుగా మనల్ని మనం మార్చుకోవాలి. ఒత్తిడి లేకుండా సునాయసంగా విధులు నిర్వర్తించేలా బృందాన్ని తయారు చేసుకోగలిగితే చాలు. ఎప్పటిపని అప్పుడు పూర్తవుతుంది.



**గౌరవించి..** బృందాన్ని గౌరవించాలి. సమాన సామర్థ్యాలు, నైపుణ్యాలు లేకపోయినా అందరినీ ఒకేలా గుర్తిస్తూనే, వెనుకబడిన వారిని ముందుకు నడిపించడానికి కృషి చేస్తుండాలి. ఎవరి నైపుణ్యానికి తగినట్లుగా వారికి పనులు కేటాయిస్తే వేగంగా పూర్తి అవుతాయి. అయితే ప్రతి విభాగం గురించి బృందంలో ప్రతి ఉద్యోగికి కాస్తో కూస్తో అవగాహన ఉండాలి. అత్యవసరానికి ఏ బాధ్యతనిచ్చినా చక్కగా పూర్తి చేయగలిగేలా బృంద సభ్యులను సిద్ధం చేసుకోవాలి. అప్పుడే ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ప్రాజెక్టు వర్క్ వెనుక బడదు. ఇటువంటి ఆలోచనలను చెప్పడమే కాదు, వాటిని కార్యాచరణలో ఎలా పెడుతున్నారో, ఫలితాలేంటో కూడా వివరించగలగాలి.

**అనుసంధానంగా...** ఉద్యోగులకు మేనేజ్‌మెంట్‌కు అనుసంధానంగా టీమ్ లీడర్ ఉండాలి. చేపట్టాల్సిన బాధ్యతలకు సంబంధించి ప్రతి అంశాన్నీ ఉద్యోగికి తెలియజేయాలి. పని తీరుపై అభిప్రాయం నుంచి ప్రశంసల వరకు వారికి అందజేస్తుండాలి. అప్పుడే తామే స్థాయిలో ఉన్నారో ప్రతి ఒక్కరూ తెలుసుకుంటారు. వెనుకబడిన వారిలో ప్రోత్సాహాన్ని నింపి అందరితోపాటు వారినీ నడిపించే సామర్థ్యం టీమ్‌లీడర్‌కు ఉండాలి. చిన్న విభాగం కూడా సంస్థ ఎదుగుదలలో భాగస్వామ్యం వహిస్తుందనే అవగాహన ఉద్యోగుల్లో కల్పించగలగాలి. ఈ తరహా ఆలోచనలు పై అధికారికి చెప్పినప్పుడు మీపై భరోసా కలిగే అవకాశం ఉంది. ❑

# పాకిస్థాన్‌పై శ్రీలంక విజయం



దుబాయి: ఆసియాకప్ టోర్నీలో మంచి జోష్‌మీదున్న పాకిస్థాన్‌కు శ్రీలంక జట్టు ఝలక్ ఇచ్చింది. శుక్రవారం 12వ మ్యాచ్‌గా సూపర్‌ఫోర్ మ్యాచ్‌జరిగిన దుబాయిలో పాకిస్థాన్‌పై శ్రీలంక 18 బంతులు మిగిలి ఉండగానే ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన చూపించిన శ్రీలంక టీమ్ పాకిస్థాన్ జట్టుపై సులువుగా విజయంసాధించింది. అటు బౌలింగ్‌లోప్రతిభనుచూపించి 121 పరుగులకే పాక్‌జట్టును కుప్పకూల్చింది. అలాగే బ్యాటింగ్‌లోకూడా పాక్‌బౌలర్లు ఎంత ప్రయత్నించినా దూకుడుగా ముందుకుసాగి ఐదు వికెట్ల నష్టానికి 124 పరుగులుచేసి జట్టు విజయం నమోదుచేసింది. ముందు

## ఆదివారం ఈరెండు జట్ల మధ్యనే ఫైనల్స్

బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్‌జట్టును 20 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌట్‌చేసి శ్రీలంక బౌలర్లు పాక్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన శ్రీలంక 17 ఓవర్లలోనే నైదు వికెట్ల నష్టానికి 124 పరుగులుసాధించి విజేతగా నిలిచింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా వనిందు హసరంగ డిసిల్వా ఎంపికయ్యాడు. 21పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసాడు. మరో రెండు క్యాచ్‌లుకూడా అద్భుతంగా పట్టాడు. శ్రీలంక జట్టులో వనిందు హసరంగ పదిపరుగులుచేసాడు. బౌలింగ్‌లో తన ప్రతిభనుచూపించాడు. పాథుమ్ నిస్సంక 48 బంతుల్లో 55పరుగులుచేసి రాణించాడు. జట్టుస్కోరుబోర్డునుపెంచాడు. నిస్సంక అర్ధసెంచరీతో అద్భుతంగా ఆటతీరు చూపించాడు. రాజపక్ష 24, కెప్టెన్ దసున్ శనక 21పరుగులుచేసి లంక విజయంలో కీలకపాత్రపోషించారు. అయితే మరో ఓపెనర్‌గా వచ్చిన కుశాల్‌మెండిస్, నెంబర్3గా వచ్చిన గుణతిలకలు డకౌట్‌గా వెనుదిరిగారు. తర్వాత వచ్చిన ధనంజయ డిసిల్వా 12 బంతుల్లో తొమ్మిదిపరుగులుచేసాడు. ఒకే ఒక్క బౌండరీసాధించి తక్కువస్కోరువద్దనే ఔట్ అయ్యాడు. దీనితో శ్రీలంక శిబిరంలో కంగారు పెరిగింది. కానీ ఓపెనర్ నిసాంక మద్దతుతో భానుక రాజపక్స 24 పరుగులుచేసి జట్టుకు ధైర్యం నింపాడు. ఇక పాక్‌బౌలర్లు హారీస్ రవూఫ్‌రెండు, మహ్మద్ హోస్నేన్ ఒక వికెట్‌తీసారు. అంతకుముందు పాకిస్థాన్ జట్టు 121పరుగులకే కుప్పకూలింది. మూడు ఓవర్లు మిగిలి ఉండగానే శ్రీలంకకు విజయం అందించింది. పాకిస్థాన్ కెప్టెన్ బాబర ఆజమ్ 30, మహ్మద్‌నవాజ్ 26, రిజ్వాన్ 14పరుగులతో రాణించారు. మిగిలిన ఆటగాళ్లలో ఏ ఒక్కరూ మంచిగా రాణించలేకపోవడంతోపాటు జట్టుకు స్కోరును కూడా కనీసస్థాయిలో పెంచలేకపోయారు. దీనితోపాక్‌జట్టు 20 ఓవర్లు పూర్తిచేసి 121 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. శ్రీలంకతో ఇపుడు పాకిస్థాన్ ఆదివారంజరిగే ఫైనల్‌మ్యాచ్ ఆ్యంత ఉత్కంఠగా మారనున్నది.

## డైమండ్‌లీగ్ ట్రోఫీ సాధించిన నీరజ్‌చోప్రా



**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ జావెలిన్‌త్రో అథ్లెట్ నీరజ్‌చోప్రా మరో అరుదైన ఘనత సాధించాడు. గత ఏడాది జరిగిన టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం చేజిక్కించుకున్న నీరజ్ తాజాగా జ్యూరిచ్‌లో జరిగిన డైమండ్ లీగ్‌లోనూ చోప్రా విజేతగా నిలిచాడు. డైమండ్‌లీగ్‌లో భారత అథ్లెట్ విజేతగా నిలవడం ఇదే తొలిసారి. మోచేతి గాయం కారణంగా కామన్వెల్త్‌గేమ్స్‌కి దూరంగా ఉండిపోయిన 24 ఏళ్ల నీరజ్‌చోప్రా డైమండ్‌లీగ్‌లో తొలి దశలోనే 84.15 మీటర్లు జావెలిన్ విసిరాడు. కానీ చివరికి అది ఫౌల్‌గా తేలింది. కానీ తర్వాత రెండోసారి 88.44 మీటర్లు జావలిన్ విసిరిన నీరజ్‌చోప్రా టైటిల్‌ని సొంతంచేసుకున్నాడు. చోప్రా మిగిలిన మూడు సార్లు కూడా జావెలిన్‌ని 88 మీటర్లు, 86.11 మీటర్లు, 87 మీటర్లు, 83.60 మీటర్లు చొప్పున విసిరాడు. రెండోస్థానంలో నిలిచిన వ్లాదచ్ విసిరిన దూరం 86.94 మీటర్లు. జర్మనీ అథ్లెట్ వెబర్ 83.73 మీటర్లతో మూడోస్థానంలోనిలిచాడు. 2017, 2018 డైమండ్‌లీగ్ ఫైనల్స్ మీట్‌కు నీరజ్ అర్హత సాధించినా పతకం సాధించలేకపోయాడు. గత ఏడాది టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణంతో సంచలనం సృష్టించిన నీరజ్ ఈ ఏడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతంతో మెరిసాడు.

## నా బాధ్యతపై నాకు స్పష్టత ఉంది



### భారత్‌జట్టు హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్

**దుబాయి:** ఆసియాకప్‌లో భారత్ తన చివరిమ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడిన తర్వాత మ్యాచ్‌ఫలితం టీమిండియాకు అటు ఆఫ్ఘనిస్తాన్‌కు కూడా ప్రయోజనం లేదు. ఈ మ్యాచ్‌కు రోహిత్ విశ్రాంతి తీసుకోగా కెఎల్‌రాహుల్ కెప్టెన్సీ బాధ్యతలుచేపట్టాడు. ప్రధాన కోచ్‌గా బాధ్యతలుచేపట్టాక రాహుల్ ద్రావడ్ మార్గదర్శకత్వంలో టీమిండియా పాల్గొన్న తొలి మెగా టోర్నీ ఇదే. కోచ్‌గా తన పాత్రపై తనకు స్పష్టత ఉందని భారత్‌కోచ్‌ద్రావిడ్ వెల్లడించాడు. టీమిండియా క్రికెట్‌పరంగా నాపాత్రగురించి నాకు స్పష్టంగా తెలుసునని, జట్టుసభ్యులకు కెప్టెన్‌కు మద్దతివ్వడమే నా కీలకమైన విధి అని వారిలోని ఉత్తమప్రతిభను వెలికితీసేందుకు సాయంచేస్తానని అన్నాడు. అయితే మైదానంలోకి దిగిన తర్వాతమాత్రం కెప్టెన్, ఆటగాళ్లు మాత్రమే ప్రణాళికలు అమలుచేస్తారని ఆసియా కప్ సూపర్‌ఫోర్‌లో తొలిరెండుమ్యాచ్‌లను ఓడిపోయాం. ఇలాంటిపిచ్‌లపై ఛేదనలో ప్రత్యర్థులను కట్టడిచేయడం అంత సులువుకాదని ఏదో రెండుమ్యాచ్‌లు ఓడిపోయాం కాబటి టీమిండియాను భయంకరమైన జట్టుగా చూడాల్సిన అవసరం లేదన్నాడు. ఓటమిలపైనే తీవ్రంగా ఆలోచిస్తూ ఉండమని, మేం గెలిచినా, ఓడినా ఒకేలా ఉండేందుకు ప్రయత్నిస్తామన్నాడు. మామార్గంలోమేం ఇలాగే ముందుకుసాగుతామని ద్రావిడ్ చెప్పాడు. కాగా ఈనెల 20నుంచి25వరకూ ఆసీస్‌తో మూడు టి20ల సిరీస్‌ను భారత్ ఆడనున్నది.

ఆట




## నా సెంచరీ నన్నే ఆశ్చర్యపరిచింది

### విరాట్ కోహ్లీతో రోహిత్‌శర్మ ఇంటర్వ్యూ

**న్యూఢిల్లీ:** టి20ల్లో తొలిశతకం సాధించడం నాకే ఆశ్చర్యంగా ఉంది. ఆఫ్ఘన్‌మీద భారీ ఇన్నింగ్స్ తర్వాత టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ చేసిన వ్యాఖ్యలు. సెంచరీకోసం సుమారు 1080 రోజులపాటు నిరీక్షించి చివరకు ఆఫ్ఘన్‌తోజరిగిన మ్యాచ్‌లోసాధించి ఫాన్స్‌కు జోష్‌తెచ్చాడు. వచ్చే ప్రపంచకప్‌లో విరాట్‌కోహ్లీ భారీగా పరుగులుచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అంచనావేసారు. మ్యాచ్ అనంతరం కెప్టెన్ రోహిత్‌శర్మ చేసిన ఇంటర్వ్యూలోకూడా కోహ్లీ కొన్ని వ్యాఖ్యలుచేసాడు. ఆసియా కప్ వ్యక్తిగతంగా తనకెంత ముఖ్యమో జట్టుకూడా కీలకమేనన్నాడు. ఆసియాకప్ నాకౌట్ దశలో బయటకు వచ్చేసాం. ఒత్తిడి ఇఎక్కువగా ఉన్నా మనలక్ష్యం ఆసీస్ వేదిగా జరిగే టి20 ప్రపంచకప్. అందుకోసం జట్టును మరింతగా తీర్చిదిద్దాలని, ఓడిన మ్యాచ్‌లనుంచి పాఠాలు నేర్చుకున్నామని, విరామం తీసుకునేందుకు జట్టుసభ్యులంతా మద్దతుగా నిలిచారన్నాడు. ఎంతో రిలాక్స్‌డ్‌గా భావించానని, దీనితో ఆసియాకప్‌లో ఎంతోస్వేచ్ఛగా బ్యాటింగ్‌చేసానని అన్నాడు. బాగా ఆడితే జట్టువిజయంలో నాపాత్ర ఎక్కువ ఉంటుందని కోహ్లీ అన్నాడు. సెంచరీచేసి సుమారు మూడేళ్లు కావస్తోంది. ఆతడి మొహంలో నవ్వు వికసించికూడా చాలాకాలమే అయింది. ఆఫ్ఘన్‌పై శతకంతో నవ్వులు విరిసాయి. ఈసారి నవ్వుతూ బ్యాట్‌తో అభివాదంచేసాడు. ఇక రాబోయే రెండుమూడునెలలు చాలాముఖ్యమని ఉత్తమ జట్లతో మ్యాచ్‌లు ఆడుతున్నామని, ఆస్ట్రేలియాకువెళ్లేందకు తగినంత వ్యవధి ఉందని, ప్రపంచకప్ తొలిమ్యాచ్‌నాటికి సన్నద్ధంగా ఉంటామనేదాంట్లో ఎలాంటి సందేహంలేదని విరాట్ పేర్కొన్నాడు. ఆఫ్ఘనిస్థాన్‌తోమ మ్యాచ్‌సందర్భంగా భారీ ఇన్నింగ్స్ ఆడటంపై కోహ్లీతోచర్చించినట్లు రోహిత్ వెల్లడించాడు. రోహిత్‌కోహ్లీ ఇంటర్వ్యూను బిసిసిఐ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.

## క్రికెటర్‌కు ఆటోగ్రాఫ్ నిరాకరించిన ఎలిజబెత్ రాణి



**లండన్:** బ్రిటన్‌ను ఏడుదశాబ్దాలపాటు పాలించిన ఎలిజబెత్ రాణికి క్రికెట్‌అంటే అమితమైన ఇష్టం. ఇంగ్లండ్ పర్యటనకువెళ్లిన క్రికెట్ జట్లకు తన నివాసం బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో విందు ఇచ్చేవారు. అలాగే టీమ్‌తో కలిసి ఫోటోలు కూడా దిగేవారు. కానీ 1977లో ఆస్ట్రేలియాకు చెందిన ఫాస్ట్‌బౌలర్ డెన్నిస్ లిల్లీకి మాత్రం ఆటోగ్రాఫ్ ఇచ్చేందుకు నిరాకరించారు. తాజాగా లిల్లీ ఈ విషయం గుర్తుచేసుకున్నారు. 1977లో మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో సెంటెనరీ టెస్టు మ్యాచ్ నిర్వహించారు. ఆ మ్యాచ్‌కి క్వీన్ ఎలిజబెత్ ముఖ్య అతిథిగా వచ్చారు. దాంతో ఇరుజట్ల కెప్టెన్లుతమ ఆటగాళ్లని ఎలిజబెత్‌రాణికి పరిచయం చేసారు. కానీ డెన్నిస్ లిల్లీని ఆస్ట్రేలియా కెప్టెన్ పరిచయం చేయగా ఆతడు తన జేబులోనుంచి ఒకపెన్ పేపర్‌తీసి క్వీన్ ఎలిజబెత్2 ఆటోగ్రాఫ్ అడిగాడు. కానీ రాయల్ ప్రోటోకాల్ కారణంగా ఎలిజబెత్‌రాణి స్టేడియంలో ఆతనికి ఆటోగ్రాఫ్ ఇచ్చేందుకు నిరాకరించారు. డెన్నిస్ లిల్లీ ఆ సంఘటనను నేడు గుర్తుచేసుకున్నారు. స్టేడియంలో వేలాదిమంది ప్రేక్షకులు, టివిల్లో లక్షలాదిమంది వీక్షిస్తుండగా ఎలిజబెత్‌రాణి ఆటోగ్రాఫ్ ఇవ్వడానికి నిరాకిరంచారు. ఆమెను ఆటోగ్రాఫ్ అడగడానికి కారణం ఆమె మాకు రాణి అని లిల్లీ చెప్పాడు. ఆ తర్వాత వారంరోజుల వ్యవధిలోనే ఆతనికి క్వీన్ ఎలిజెబత్ సంతకంచేసి మరీ ఒక ఫోటోను పంపించారని లిల్లీ గుర్తుచేసుకున్నాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.